ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698



తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శుక్రవారం 25.04.2025 | సంపుటి : 11 సంచిక : 276 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370






తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్




## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

**దుదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య కాల్పులు**

**ఘటనలో జవాను మృతి**

**శ్రీనగర్(జనంసాక్షి):** జమ్మూకశ్మీర్‌లోని ఉదమ్‌పుర్‌లో ఎన్‌కౌంటర్ జరుగుతోంది. ఉగ్రవాదులు నక్కి ఉన్నారనే సమాచారంతో భద్రతా సిబ్బంది గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలోనే దుదు-బసంత్‌గఢ్ ప్రాంతంలో ఇరువర్గాల మధ్య ఫైరింగ్ మొదలైంది. ఈ ఘటనలో ఓ సైనికుడు అమరుడయ్యాడని ఆర్మీకి చెందిన వైట్ నైట్ కార్ప్స్ వెల్లడించింది నిఘా సమాచారం

మిగతా 9లో..

## ఉగ్రవాదంతో దేశస్ఫూర్తిని

# విచ్ఛిన్నం చేయలేరు

## టెర్రరిజాన్ని శిక్షించకుండా వదలబోం



### బాధితులకు న్యాయం చేస్తాం

### ఇంగ్లీష్‌లో ప్రధాని మోదీ హెచ్చరిక

**పట్నా(జనంసాక్షి):** ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం లో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

మిగతా 2లో..

పహల్గాం ఉగ్రదాడి..

## రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

కీలక దేశాల దౌత్యవేత్తలతోనూ సమావేశం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తార స్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి

మిగతా 2లో..





ఉగ్రదాడి

## అత్యంత హేయమైన చర్య

జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పలువురు మంత్రివర్గ సహచరులతో నిర్వహించిన సమావేశం ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండించింది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు ఉన్నారు. ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## 'సీతమ్మసాగర్'కు కేంద్రం పచ్చజెండా



- నిర్మాణానికి సాంకేతిక అనుమతులు
- ప్రాజెక్టుకు 67 టీఎంసీల కేటాయింపు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్(జనంసాక్షి):** ఖమ్మం జిల్లాలోని సీతమ్మ సాగర్ ప్రాజెక్టుకు 67 టీఎంసీలు కేటాయిస్తూ కేంద్రం అధికారికంగా నిర్ణయం తీసుకుందని, దాంతోపాటు సీతమ్మ సాగర్ బ్యారేజ్ నిర్మాణానికి సాంకేతిక అనుమతులు మంజూరు చేసిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం ఈమేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నం ద్వారా ఖమ్మం జిల్లాలోని వేల ఎకరాల బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ఈ కార్యక్రమాన్ని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కేంద్రానికి స్పష్టమైన సమాచారం

మిగతా 2లో..



## అత్యంత ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్

నేటి నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం 2లో


ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానించాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## పాక్ జాతీయులకు వీసా సేవలు నిలిపివేత

భారత్ ప్రకటన

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తోంది. దాయాది పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాలపై కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా పాక్ జాతీయులకు వీసా సేవలు నిలిపివేసింది. వైద్యపరమైన వాటితో సహా ఆ దేశ ప్రజలకు

మిగతా 2లో..



## పాక్ ప్రతీకార చర్యలు

**తమ దేశంలో పర్యటిస్తున్న భారతీయులకు అనుమతులతోపాటు వీసాల రద్దు చేసిన దాయాది దేశం**

**వాఘా బోర్డర్ కూడా మూసివేస్తున్నట్లు ప్రకటన**

**ఇస్లామాబాద్(జనంసాక్షి):** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న ద్వైపాక్షిక చర్యలపై పాక్ స్పందించింది. ఈ అంశంపై భద్రతా వ్యవహారాలపై ఏర్పాటైన ఆ దేశ అత్యున్నత కమిటీ కొన్ని గంటలపాటు సమావేశమైంది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు మంత్రులు, త్రివిధ దళాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. దాదాపు భారత్ తీసుకున్న చర్యలనే దాదాపు ఆ దేశం కాపీ కొట్టింది. సార్క్ వీసా మినహాయింపు

మిగతా 2లో..

నాగారం భూదాన్

## భూముల్లో అక్రమాలు

**ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు**

**హైదరాబాద్(జనంసాక్షి):** మహేశ్వరం మండలం నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు జరిగాయని మహేశ్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పలువురు ఐఏఎస్,

మిగతా 2లో..





## పహల్గాం ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించిన అఖిలపక్షం

**కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అన్ని పార్టీల నేతలతో కీలక భేటీ**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పహల్గాంఉగ్రదాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం ప్రారంభమైంది. కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన ఈ కీలక భేటీ మొదలైంది. ఈ భేటీకి ముందు జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నేతలందరూ నిలబడి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఉగ్రదాడి ఘటన, తదనంతరం తీసుకున్న చర్యల్ని కేంద్రం వివరించనుంది. ఉగ్రదాడుల్ని ఎదుర్కోవడంలో ఆయా పార్టీల సలహాలను కోరనుంది. పార్లమెంటులో సముదాయంలోని భవనంలో కొనసాగుతోన్న ఈ కీలక సమావేశానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు

మిగతా 2లో..

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్

**1000 మంది మావోయిస్టులను చుట్టుముట్టిన 20వేల బలగాలు..!**

**ధర్మతాళ్లగూడెం వద్ద ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి**

కొనసాగుతున్న ఆపరేషన్


**చర్ల(జనంసాక్షి):** ఛత్తీస్‌గఢ్‌లో అతిపెద్ద యాంటీ-నక్సల్ ఆపరేషన్ కొనసాగుతోంది. బీజాపూర్ అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు దాగిఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. దాదాపు 1000 మంది మావోయిస్టులను సుమారు 20వేల మంది భద్రతా సిబ్బంది చుట్టుముట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గురువారం ఉదయం ధర్మతాళ్లగూడెం అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఘటనా స్థ



లంలో భారీగా ఆయుధాలు, మందుగుండు సామగ్రి స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వచ్చే కర్రెగుట్టల కేంద్రంగా అగ్రనేతలు, మావోయిస్టులు పెద్ద సంఖ్యలో ఉన్నారనే సమాచారంతో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఈ ఆపరేషన్ చేపట్టారు.

మిగతా 2లో..

**వరంగల్‌లో 14 మంది మావోయిస్టుల లొంగుబాటు** 2లో



## ఎండలు మరింత తీవ్రం

**సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే అవకాశం**

**నేడు రేపు ఉత్తర తెలంగాణలోని పలు జిల్లాల్లో వడగాల్పులు**

వార్త 2లో



**డీపీఆర్ ఆమోదం పొందకముందే**

## కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణం

**తేల్చిన ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ**

**రాష్ట్రప్రభుత్వానికి నివేదిక అందజేత**

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ ఆమోదం పొందకముందే బ్యారేజీల నిర్మాణం చేపట్టారని నిపుణుల కమిటీ తేల్చింది. కాళేశ్వరం అంశాలపై ఎన్‌డీఎస్‌ఏ నివేదికను రూపొందించి.. రాష్ట్ర ప్రభుత్వానికి అందజేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలపై అధ్యయనం చేసిన నిపుణుల కమిటీ.. తుది నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారికి ఎన్‌డీఎస్‌ఏ ఛైర్మన్ అనిల్ జైన్

మిగతా 2లో..




జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25.04.2025

# పాక్ ప్రతీకార చర్యలు


పథకం ద్వారా తమ దేశంలో పర్యటిస్తున్న భారత జాతీయులకు అనుమతులతో పాటు, ఇతర వీసాలను సైతం పాక్ రద్దు చేసింది. ప్రధాని మోదీ నేతృత్వంలో నిన్న జరిగిన అత్యున్నత సమావేశంలో భారత్ సైతం ఇదే నిర్ణయం తీసుకుంది. పాక్‌లోని హైకమిషన్ కార్యాలయంలోని భారత దౌత్య సిబ్బందిని 30కి తగ్గించింది. అంతకుముందు భారత్ కూడా ఇదే చర్యలను ప్రకటించింది. నిన్నటి సమావేశంలో అటారీ బోర్డర్‌ను మూసివేయాలని భారత్ నిర్ణయించగా.. పాకిస్థాన్ సైతం వాఘా బోర్డర్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో పాటు పాక్ గగనతలంంలోకి భారత్‌కు చెందిన విమానాలు గానీ, భారతీయ సంస్థలు నడుపుతున్న విమానాలు గానీ ప్రయాణించకుండా ఎయిర్‌స్పేస్‌ను మూసివేసింది. సౌదీ పర్యటన ముగించుకున్న అనంతరం ప్రధాని మోదీ ప్రయాణిస్తున్న విమానం పాక్ గగనతలంలోకి వెళ్లకుండా మరో మార్గంలో ప్రయాణించింది. ఈ నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టింది. భారత్‌తో వాణిజ్యాన్ని తెగదెంపులు చేసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.సింధూ జలాల ఒప్పందాన్ని అమలును భారత్ తక్షణమే నిలిపివేయడాన్ని పాక్ ఖండించింది. 24 కోట్ల పాకిస్థాన్ పౌరులకు సంబంధించిన అంశంగా పేర్కొంది. సింధు జల ఒప్పందం ప్రకారం పాకిస్థాన్‌కు ఉద్దేశించిన నీటిని మళ్లించడానికి లేదా ఆపడానికి జరిగే ప్రయత్నాన్ని యుద్ధ చర్యగా పరిగణిస్తామని పాకిస్థాన్ పేర్కొంది. అటువంటి చర్యలను తిప్పికొడతామంటూ సమావేశం అనంతరం పాక్ వెల్లడించింది.

## పాక్ జాతీయులకు వీసా సేవలు నిలిపివేత

ఇచ్చిన అన్ని వీసాలను రద్దు చేసింది. ఈ మేరకు మన విదేశాంగ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పాక్ జాతీయులకు భారత్ జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దుకానున్నాయి. ఆ దేశీయులకు జారీ చేసిన అన్ని మెడికల్ వీసాలు ఏప్రిల్ 29 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. ఈ గడువు ముగిసేలోగా వారంతా భారత్‌ను వీడివెళ్లిపోవాలి. ఈ దేశ పౌరులు పాక్‌లో పర్యటించవద్దని సూచిస్తున్నాం” అని విదేశాంగ శాఖ గురువారం ప్రకటన విడుదల చేసింది. ఇదిలా ఉంటే.. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. భారత్‌లోని పాకిస్థాన్ దౌత్య కార్యాలయాల్లో పనిచేస్తోన్న ఆ దేశ సైనిక సిబ్బంది, అధికారులను అవాంఛిత వ్యక్తులుగా ప్రకటిస్తూ నిర్ణయం తీసుకోవడంతో పాటు వారు దేశం వీడి వెళ్లేందుకు వారం గడువు విధించారు. సార్క్ వీసా మినహాయింపు పథకం ద్వారా మన దేశంలో పర్యటిస్తున్న పాకిస్థాన్ జాతీయులకు అనుమతుల రద్దు చేస్తున్నట్లు చెప్పారు. మే ఒకటో తేదీలోగా దేశం వీడి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో తాజాగా విదేశాంగ శాఖ ఆ దేశ ప్రజలనుద్దేశించి సవివర ప్రకటన విడుదల చేసింది. ఇక ఇప్పటికే పాక్ జాతీయులు అమృత్‌సర్‌లోని అటారీ- వాఘా రోడ్డు మార్గం ద్వారా భారత్‌ను వీడుతున్నారు. దీనిలో భాగంగా పలు పాకిస్థానీ కుటుంబాలు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్దకు చేరుకున్నాయి. “దిల్లీలో ఉన్న మా బంధువులను కలిసేందుకు ఏప్రిల్ 15న మేం భారత్ వచ్చాం. మా వీసా గడువు 45 రోజులు ఉంది” అని ఓ పాక్ కుటుంబం వెల్లడించింది. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇది సీమాంతర కుట్రే అని, సూత్రధారులను దోషులుగా నిలబెడతామని మన ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## అమెరికాపై భారత్ సుంకాలు తగ్గిస్తుంది

### కొన్ని రకాల వస్తువులపై టారీఫ్‌లు తగ్గించనుందనే విషయం నా దృష్టికి వచ్చింది: ట్రంప్



**వాషింగ్టన్(జనంసాక్షి):** భారత్ సుంకాలు తగ్గిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్ని రకాల వస్తువులపై భారత్ సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.ఓవల్ ఆఫీస్‌లో పాత్రికేయులతో ఈమేరకు మాట్లాడారు. అయితే ఏ ఉత్పత్తులపై తగ్గింపు ఉంటుందనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు %ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ)పై భారత్, అమెరికా అధికారులు ఈనెల 23న వాషింగ్టన్‌లో చర్చలు ప్రారంభించారు. భారత్‌తో ఒప్పందం వల్ల అమెరికా వస్తువులకు కొత్త మార్కెట్లు తెరచుకుంటాయని, ఇరు దేశాల్లోని ఉద్యోగులు, రైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు వస్తాయని ఇప్పటికే అమెరికా పేర్కొంది. టారిఫ్, టారిఫేతర అడ్డంకులను అమెరికా తగ్గించుకోవాలని అనుకుంటున్నట్లు యూఎస్ ట్రేడ్ రిప్రెజెంటేటివ్ పేర్కొన్నారు.ఈ ఒప్పందానికి సంబంధించిన షరతుల(టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సెస్)కు ఇరు దేశాలు తుదిరూపునిచ్చాయి కూడా. 90 రోజుల పాటు టారిఫ్ అమలుకు అమెరికా విరామం ప్రకటించిన నేపథ్యంలో ఈ మూడు రోజుల చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. భారత్ తరఫు బృందానికి వాణిజ్య విభాగ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తున్నారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్నవేళ భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై దృష్టిసారించింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.

# ఉగ్రవాదంతో దేశస్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు



తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. “ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం” అని మోదీ అన్నారు. “పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు” అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు.ఈసందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. “మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు” అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

**ఇంగ్లీష్‌లో హెచ్చరికతో ప్రపంచ దేశాలకు సూటి సందేశం!**

ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు తెలుస్తోంద్ని. ‘ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్’ (ప్రతి ఒక్క ఉగ్రవాదిని, వారికి మద్దతుగా నిలిచేవారిని భారత్ గుర్తించి, వెంటాడి, శిక్షిస్తుంది) అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. “ఈ రోజు బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది” అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు.పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. “మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు” అని పేర్కొన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ఉగ్రవాదులు నరమేధానికి పాల్పడ్డారు. సైనిక దుస్తుల్లో వచ్చి.. పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

### పహల్గాం ఉగ్రదాడి..

## రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన ‘ఎక్స్’ ఖాతాలో షేర్ చేశారు.పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా పలు దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## పహల్గాం ఉగ్రదాడిని ముక్తకంఠంతో ఖండించిన అఖిలపక్షం

జైశంకర్, నిర్మలా సీతారామన్, కిరణ్ రిజుజు, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ సహా ఇతర పార్టీలకు చెందిన పలువురు ముఖ్య నేతలు హాజరయ్యారు.ఈ సమావేవంలో పహల్గాం ఉగ్రదాడిని అన్ని పార్టీల నేతలు తీవ్రంగా ఖండిచారు.



## డీపీఆర్ ఆమోదం పొందకముందే కాళేశ్వరం బ్యారేజీ నిర్మాణం

లేఖ రాశారు. “బ్యారేజీల నిర్మాణంలో నీటిపారుదలశాఖ ఉల్లంఘనలకు పాల్పడింది. సాంకేతిక పరీక్షలు లేకుండానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల డిజైన్‌లు మార్చారు. బ్యారేజీలో నిర్వహణ లోపాలే సమస్యలు తెచ్చిపెట్టాయి. తొలి ఏడాదిలో సమస్య తలెత్తినా.. మరమ్మతులలో జాప్యం జరిగింది. డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని పాటించకపోవడంతో సమస్యలు పెరిగాయి. మేడిగడ్డ 7వ బ్లాక్ కింద పెద్ద గొయ్యి ఏర్పడటంతో పియర్ దెబ్బతింది. సికెంట్ ఫైల్ కటాఫ్స్‌లో నాణ్యత లేకపోవడం పియర్ కుంగడానికి కారణమైంది. నాణ్యతాలోపం కారణంగా ఎగువ, దిగువన కటాఫ్ సిస్టమ్ విఫలమైంది. మేడిగడ్డలోని బ్లాక్‌లను పూర్తిస్థాయిలో పరీక్షించాలి. డిజైన్, నిర్మాణం సరిగా లేకపోవడం వల్లే సమస్యలు తలెత్తాయి. 3 బ్యారేజీలకు సంబంధించి పూర్తిగా పరీక్షలు జరగాలి. జియో టెక్నికల్, జియో ఫిజికల్ అధ్యయనాలు చేయాలి. హైడ్రాలిక్ మోడల్ స్టడీస్ చేపట్టాలి. అధ్యయనానికి ముందే గ్రౌంటింగ్‌తో అంచనా ఇబ్బందిగా మారింది. ఎనర్జీ డిసిపేషన్, నిర్మాణ అంశాలను సరిపడా డిజైన్ చేయలేదు. అన్ని బ్యారేజీలకు కటాఫ్ వాల్ అంశాలు ఆందోళనకరంగా ఉన్నాయి. దీర్ఘకాలిక భద్రత కోసం సమష్టిగా అన్ని విభాగాలు చర్యలు చేపట్టాలి” అని ఎన్‌డీఎస్‌ఏ తన నివేదికలో పేర్కొంది

## నాగారం భూదాన్ భూముల్లో అక్రమాలు..

ఐపీఎస్ అధికారులు బినామీ పేర్లతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రతివాదులుగా ప్రభుత్వంతోపాటు పలువురు ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, వారి భార్యలు, పిల్లలను ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. భూదాన్ భూముల్లో అక్రమాలపై ప్రభుత్వం, భూదాన్ బోర్డుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై సీబీఐ లేదా ఈడీతో దర్యాప్తు చేయించాలని కోరారు. పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ భాస్కర్‌రెడ్డి.. వివాదాస్పద భూమిపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దని ఆదేశించారు. దర్యాప్తు నిర్వహిస్తే వాస్తవాలు బయటికొస్తాయన్నారు. ఈ మేరకు ప్రభుత్వం, సీబీఐ, ఈడీతోపాటు ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. విచారణను జూన్ 26కు వాయిదా వేశారు.

## రష్యాపై ఆంక్షలు తొలగించడం లేదు: అమెరికా

**జనంసాక్షి:**రష్యా- ఉక్రెయిన్ ల మధ్య యుద్ధం ముగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలో మాస్కోతో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని భావిస్తూ.. ఆ దేశంపై గతంలో విధించిన ఆంక్షలను తొలగించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను తాజాగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఖండించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు.

## ఎండలు మరింత తీవ్రం

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది.ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది.ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## పాక్ గగనతలం మూసివేత.. ఎయిరిండియా కీలక ప్రకటన

భారత్- పాక్ మధ్య నెలకొన్న ద్వైపాక్షిక ఉద్రిక్తతల నేపథ్యంలో టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థ ఎయిరిండియా కీలక ప్రకటన చేసింది.భారత్‌కు చెందిన విమానాలకు తమ గగనతలాన్ని మూసి వేస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ఇకపై ప్రత్యామ్నాయ మార్గంలో విమానాలు నడపనున్నట్లు వెల్లడించింది. దీంతో ఆ మేర ప్రయాణ సమయం పెరగనుంది.“భారత్‌కు చెందిన విమానాలకు పాకిస్థాన్ తన గగనతలం నుంచి ప్రయాణాలపై ఆంక్షలు విధించింది. దీంతో ఉత్తర అమెరికా, యూకే, యూరప్, పశ్చిమాసియా దేశాల నుంచి వచ్చే/ వెళ్లే విమానాలు ప్రత్యామ్నాయ సుదూరపు మార్గంలో ప్రయాణిస్తాయి. ప్రయాణికులకు కలిగిన ఈ అసౌకర్యానికి మేం చింతిస్తున్నాం. గగనతలం మూసివేత మా చేతిలో లేని వ్యవహారం. ఏదేమైనా ఎయిరిండియా ప్రయాణికులు, సిబ్బంది భద్రత మాకు ముఖ్యం” అని పేర్కొంది.



# ప్రతిష్టాత్మకంగా భారత్ సమ్మిట్

- ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా కార్యక్రమం
- నేటి నుంచి హైదరాబాద్‌లో ప్రారంభం
- ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానించాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ భారత్ సమ్మిట్ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.రేపటి నుంచి జరిగే ఈ సమ్మిట్‌కు ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నిపుణులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచశాంతి, అహింస, న్యాయం, పెట్టుబడులే లక్ష్యంగా ఈ సమ్మిట్ నిర్వహించనున్నట్లు చెప్పారు.‘ఈ సమ్మిట్‌లో ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నాయకులు, నిపుణులకు తెలంగాణ ప్రభుత్వ విజన్ గురించి వివరిస్తాం. ఇందిరా మహిళా శక్తి బజార్లు, గ్రామాల్లో ఉపాధి కల్పన తదితర అంశాల గురించి చెబుతాం. ఎకనమిక్ జస్టిస్, పొలిటికల్ జస్టిస్, సోషల్ జస్టిస్, జెండర్ జస్టిస్, యూత్ జస్టిస్, ఎకలాజికల్ జస్టిస్, పీస్ జస్టిస్ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తాం” అని మంత్రి తెలిపారు.ఈ మేరకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్చార్జి నటరాజన్ మీనాక్షి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రతినిధుల సమావేశం హాల్, కాన్ఫరెన్స్ హాల్, జస్టిస్ హాల్, లిబర్టీ హాల్, ఎక్స్పో పాత్ ఆఫ్ జస్టిస్ హాల్, ఫోటో ఎగ్జిబిషన్, రిసెప్షన్ ఎదురుగా చరకా పై నూలు వడుకుతున్న మహాత్మా గాంధీ విగ్రహాన్ని పరిశీలించారు.

## ‘సీతమ్మసాగర్’కు కేంద్రం పచ్చజెండా

ఇప్పించి, వారిని ఒప్పించి అధికారిక అనుమతులు సాధించారని ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి ఉత్తం ను అభినందించారు. మంత్రి ఉత్తం ప్రయత్నం ద్వారా భవిష్యత్తులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బీడు భూములు సాగు చేసుకునేందుకు అవకాశం ఏర్పడింది అని డిప్యూటీ సీఎం తెలిపారు. దశాబ్దాల తరువాత రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం మూలంగా అధికారిక అనుమతులు సాధించడం అభినందనీయం అన్నారు.అంతకుముందు ఈ పథకానికి అనుమతులివ్వాలని కేంద్ర జల సంఘం ప్రభుత్వానికి సిఫారసు చేసింది. సీతమ్మసాగర్ ఆన కట్టకు కూడా అనుమతులివ్వాలని పేర్కొంది.

# వీసాల రద్దు ఆపండి




**వాషింగ్టన్(జనంసాక్షి):**అమెరికాలో ట్రంప్ కార్యవర్గం 133 మంది విద్యార్థులకు నిలిపేసిన ఎస్ఈవీఐఎస్ (స్టూడెంట్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)ను న్యాయస్థానం పునరుద్ధరించింది. దీనిలో అధిక మంది భారత్‌కు చెందినవారున్నారు. అమెరికా విదేశాంగశాఖ వీరి వీసాలను రద్దు చేయడంతోపాటు ఎస్ఈవీఐఎస్‌ను టెర్మినేట్ చేయడంపై వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.మరోవైపు అక్కడి ప్రభుత్వ ఏజెన్సీల వాదన భిన్నంగా ఉంది. ఈ విద్యార్థులు పలు సందర్భాల్లో లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల దృష్టిలోపడ్డారని చెబుతున్నాయి. ఈనేపథ్యంలో తాము తాత్కాలికంగా అడ్డుకొనేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నట్లు చెబుతున్నాయి. కానీ, ఈ విద్యార్థులకు ఎటువంటి నేర చరిత్ర లేదు.ఇక ఇమిగ్రేషన్ లాయర్లు మాత్రం ప్రభుత్వ నిర్ణయం సరికాదని పేర్కొంటున్నారు. విద్యార్థులు ఏ తీవ్ర నేరాలు చేయకపోయినా.. వారి లీగల్ స్టేటస్‌లను తొలగించారన్నారు. ‘క్యాచ్ అండ్ రివోక్’ పేరిట అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. దీంతో విద్యార్థి వీసా ఉన్నవారి పరిస్థితిని ఏఐ టూల్స్‌తో సమీక్షిస్తారు. చివరికి వారి సోషల్ మీడియాను కూడా పరిశీలిస్తారు. ఈ ప్రోగ్రామ్ కింద దాదాపు 300 మంది విద్యార్థుల వీసాలు రద్దయ్యాయి. వీరిలో సగం మంది భారతీయులు, చైనీయులు, నేపాలీలు, దక్షిణ కొరియా, బంగ్లాదేశ్ వాసులున్నారు.అమెరికాలో చాలామంది భారతీయులు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ కింద ఉన్నారు. దీంతో వారికి తాత్కాలికంగా పనిచేసే అవకాశం లభిస్తుంది. ముఖ్యంగా స్టెమ్ సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్ చేసిన వారికి ఈ అవకాశం లభిస్తుంది. దాదాపు 36 నెలల పాటు అక్కడ పని చేయవచ్చు. ఈ సమయాన్ని వారు హెచ్-1బీ వర్క్ వీసా వంటివి సాధించేందుకు వారధిగా వాడుకొంటారు. ఓపీటీ స్టేటస్ పోతే అమెరికాలో వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుంది.తాజాగా ట్రాఫిక్ ఉల్లంఘనలు వంటి చాలా చిన్న కారణాలతోనే విద్యార్థి వీసాలను రద్దు చేస్తున్నారని అమెరికన్ ఇమిగ్రేషన్ లాయర్స్ అసోసియేషన్ పేర్కొంది. ఒక విద్యార్థిపై గృహహింస కేసు నమోదైందని వీసా రద్దు చేశారు. తాజాగా రద్దైన 327 మందిలో కేవలం ఇద్దరు మాత్రమే స్వల్ప రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అసలు అమెరికా విదేశాంగ శాఖ వీసాలను రద్దు చేయడానికి సరైన నిబంధనలు కూడా లేవని లాయర్లు పేర్కొంటున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఆపరేషన్..

కర్రెగుట్టలలో దాదాపు 1000 మంది మావోయిస్టులు దాగి ఉన్నట్లు సమాచారం. అగ్రనేత హిడ్మా నేతృత్వంలో వీరంతా అక్కడకు చేరినట్లు తెలుస్తోంది. వీరిలో కమాండర్ స్థాయి నేతలు, మావోయిస్టు అగ్ర నాయకులు ఉన్నట్లు నిఘా వర్గాల నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఈ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. భీమవరంపాడు, పూజారీ కాంకేర్, పామేడు అటవీ ప్రాంతాల్లో కాల్పుల మోత మోగుతోంది. కూంబింగ్ నేపథ్యంలో కర్రెగుట్ట దండకారణ్యంలోని పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేశారు.గాలింపు చర్యల్లో డీఆర్‌జీ బస్తర్ ఫైటర్ కోబ్రా, సీఆర్పీఎఫ్, ఎస్టీఎఫ్ సైనికులతో పాటు ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర పోలీసులు పాల్గొన్నారు. 48 గంటలుగా ఈ కూంబింగ్ కొనసాగుతోంది. మందుపాతరలు అమర్చామని ఇప్పటికే మావోయిస్టులు లేఖల ద్వారా ప్రకటించారు. ప్రజలెవరూ అటవీ ప్రాంతంలోకి రావొద్దని హెచ్చరించారు. దీంతో గాలింపు అత్యంత అప్రమత్తంగా కొనసాగుతోంది. బుధవారం నాటికి 3 వేల మందితో కూంబింగ్ చేపట్టగా.. గురువారం ఉదయం అదనంగా మరో 2 వేల మందిని రప్పించారు. దీంతో ఈ 5 వేల మంది భద్రతా సిబ్బంది కర్రెగుట్టల అటవీప్రాంతాన్ని చుట్టుముట్టినట్లు సమాచారం. అయితే, భద్రతా బలగాల సంఖ్య 20వేల వరకు ఉంటుందని పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. బస్తర్, అబూజ్‌బడ్ దండకారణ్యంపై హిడ్మాకు పూర్తి అవగాహన ఉంది. అతడి టార్గెట్‌గానే ఈ ఆపరేషన్ చేపట్టినట్లు సమాచారం. హిడ్మాతో పాటు మావోయిస్టు బెటాలియన్ చీఫ్ దేవాను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది.



## వరంగల్‌లో 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

**వరంగల్(జనంసాక్షి):**

వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడారు.“రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలివేసేలా చేయడమే మా ఉద్దేశం. ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయినా సహకారం అందిస్తాం. జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తాం” అని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.



# స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు పూర్తి





- రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి
- కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించిన ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్

**హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 24 (జనంసాక్షి):** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని రిటర్నింగ్ అధికారి అనురాగ్ జయంతి తెలిపారు. ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 25 న శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, ఓట్ల లెక్కింపునకు సంబంధించి అవసరమైన భద్రతా ఏర్పాట్లు, సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. బ్యాలెట్ బాక్స్ ల భద్రత, వీడియో రికార్డింగ్, సెక్యూరిటీ వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. ఓట్ల లెక్కింపుకు ప్రత్యేక కౌంటింగ్ టేబుల్స్, సీసీ కెమెరాలు, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఓట్ల లెక్కింపు పారదర్శకంగా ఎన్నికల నిబంధనల మేరకు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిల్డింగ్‌పై నుండి దూకి డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

- హాస్టల్ సిబ్బంది అవహేళన చేయడంతో మనస్తాపం
- సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల లో ఘటన



**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** తమ పిల్లల పై ఎన్నో ఆశలు పెట్టుకొని ఉన్నత చదువులు చదివించి ప్రయోజకులను చేయాలనే తల్లిదండ్రుల తపన హాస్టల్ సిబ్బంది వ్యవహార శైలి మూలంగా తల్లిదండ్రుల ఆశలు ఆడియశాలు అవుతున్నాయి. తమలాగా తమ పిల్లలు కష్టపడవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హాస్టల్ లో ఉంచి ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడలనే బలమైన కోరికతో తల్లిదండ్రుల పిల్లలను ప్రభుత్వ హాస్టళ్లలో ఉంచితే అవి నరక కూపలుగా మారి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను ఆవిరి చేస్తున్నాయి. ప్రభుత్వ సాంఘీక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బిల్డింగ్ పై ఆత్మహత్య చేసుకున్న ఘటన మంచిర్యాల జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్ లోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల హాస్టల్ లో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న లక్ష్మీ ప్రసన్న విద్యార్థిని గురువారం నాడు ఉదయం ఎనిమిది గంటలకు హాస్టల్ బిల్డింగ్ పై నుండి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది . అది చూసిన కళాశాల సిబ్బంది వెంటనే హుటాహుటిన మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు . ఆస్పత్రిలో చికిత్స పొందుతూ లక్ష్మీ ప్రసన్న మృతి చెందారు .మృతురాలు లక్ష్మీ ప్రసన్న మంచిర్యాల జిల్లా భీమిని మండలంలోని జగ్గయ్య పేటకు చెందిన గోపాల్ కుమార్తె . హాస్టల్ సిబ్బంది లక్ష్మీ ప్రసన్న తల్లిదండ్రులకు మాత్రం బాత్ రూమ్ లో పడి చనిపోయిందని తెలియజేసినట్లు సమాచారం . లక్ష్మీ ప్రసన్న హాస్టల్ సిబ్బంది ఫోన్ తీసుకొని మాట్లాడితే అది తెలిసిన కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మందలించడంతోనే లక్ష్మీ ప్రసన్న బిల్డింగ్ పై దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మరో సమాచారం తెలుస్తుంది . కళాశాల సిబ్బంది గుట్టుచప్పుడు కాకుండా ఆస్పత్రికి తరలించడం తల్లిదండ్రులకు బాతురూమ్ లో పడి పోయి చనిపోయినట్లు సమాచారం ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది . మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ ,సిఐ ప్రమోదు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని విచారణ చేపట్టారు.

# వాస్తవ చరిత్రతో కూడిన 'ఫూలే' సినిమాను ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలి

- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు



**హైదరాబాద్ (జనంసాక్షి) :** భారతదేశ తొలి సామాజిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు ఫూలే జీవిత చరిత్ర మరియు పోరాటం గురించిన "ఫూలే" సినిమాను అనంత్ మహదేవన్ గారు తెరకెక్కించటం గొప్ప విషయం, వాస్తవ చరిత్ర ఆధారంగా ఉన్నది ఉన్నట్లుగా ఎలాంటి సెన్సార్ లేకుండా విడుదల చేయాలని దీనికి కేంద్ర మరియు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోల్ల రవిబాబు మహారాజ్ డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్వయాన కుల నిర్మూలన అనే తన పుస్తక సంకలనంలో 'మహాత్మ జ్యోతిరావు ఫూలే' చెప్పిన విధంగా ప్రపంచంలోనే అత్యంత అసమానతలతో కూడిన దుర్మార్గమైన ఈ దేశ సామాజిక మనువాద వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించాలని ఎక్కువ తక్కువ అను అసమానతలు లేని గొప్ప సమాజాన్ని కోరుకుంటున్నానని దాని కొరకే నా పోరాటమని చెప్పిన మాటే నాకు ఆదర్శం అని అందుకే మహాత్మ జ్యోతిరావు ఫూలే ను గురువులలో ఒక గురువుగా భావిస్తున్నానని చెప్పడం అద్వితీయం. అదేవిధంగా ఈ దేశానికి స్వాతంత్రం సిద్ధించిన నాటి నుండి నేటి వరకు ఏలుతున్న అగ్రకుల, బ్రాహ్మణవాద మరియు మనువాద శక్తులు చాలా కుట్రపూరితంగా బహుజనుల మహనీయులైన గౌతమ బుద్ధుడు, సామ్రాట్ అశోక చక్రవర్తి, సంతు రవిదాస్, సంత్ కబీర్ దాస్, ఛత్రపతి శివాజీ, మహాత్మ జ్యోతిరావు ఫూలే, సాహుజి మహారాజ్, బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యవర్ కాన్షీరాం లాంటి మహనీయుల గురించిన పోరాటం వీధి బడి నుండి విశ్వవిద్యాలయం వరకు ఎక్కడ కూడా చెప్పకుండా, విన బడకుండా కనబడకుండా కుట్ర పన్నుతున్నారు. కానీ కల్పితాలకు కట్టుకతలకు పుట్టినిల్లైన అగ్రకుల, బ్రాహ్మణవాద మరియు మనువాద వ్యవస్థ అదే కట్టు, కల్పిత కథలకు ప్రచారం కల్పిస్తూ బహుజనుల్లో ఆధునిక మూఢాచారాలను పెంపొందిస్తుంది. వంద సంవత్సరాల బ్రిటిష్ పాలన బానిసత్వం కంటే మూడు వేల సంవత్సరాలుగా బహుజన కులాలపై అగ్రకుల, బ్రాహ్మణ వాద అణిచివేత బానిసత్వం అత్యంత హేయమైనదని అన్న ఫూలే వాదన ఈ దేశ బ్రాహ్మణ వాదులకు వణుకు పుట్టిస్తుందనీ ఎన్నో వివాదాస్పదమైన, అసభ్యకరమైన, బ్రాహ్మణవాద అనుకూల కల్పిత సినిమాలకు అభ్యంతరాలు తెలుపనప్పుడు ప్రపంచ మేధావి అయిన సామాజిక విప్లవకారుడు ప్రముఖ సంఘసంస్కరణవాది అయిన "ఫూలే" సినిమా నుండి ఎలాంటి కటింగులు చేయకుండా విడుదల చేయాలి. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలి అని డిమాండ్ చేశారు. ఒకవేళ విడుదలకు ఏదైనా ఆటంకాలు కల్పిస్తే బీసీ ఎస్సీ ఎస్టీ సమాజం ఒక్కటై భారీ పోరాటానికి పిలుపునిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.

# తీవ్రవాదుల దాడి హేయం

- ఖండించిన బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఉపేంద్ర




**హైదరాబాద్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ఈనెల 22 కాశ్మీర్ పెహల్గాం లో తీవ్రవాదులు తుపాకులతో పర్యటకులపై దుర్మార్గంగా దాడి చేసి 28 మంది భారతీయుల ప్రాణాలను బలిగొన్న చర్యలను ఖండించిన తెలంగాణ న్యాయవాదులు రంగారెడ్డి జిల్లా కోర్టులో ఈ తీవ్రవాద కార్యకలాపాలకు వ్యతిరేకంగా న్యాయవాదులు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తూ పాకిస్తాన్ ముర్దాబాద్ సేవ్ కాశ్మీర్ పాకిస్తాన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు ఇస్తూ వ్యతిరేకంగా స్లోగాన్ లు ఇస్తూ కోర్టు ముందు తెలియజేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ ను వెంటనే వెనుకకు తీసుకోవాలని ప్రజలందరూ కూడా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు ఇలాంటి సమయంలో దేశ ప్రజలందరూ కూడా ఐకమత్యంగా ఉండాలని పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలను సర్జికల్ స్ట్రైక్ ద్వారా లేదంటే కాశ్మీర్ ను భారత సైన్యం జల్లెడ బట్టి ఏరివేయాలని తీవ్రవాదాన్ని పిలుపునిచ్చారు ఈ పరిస్థితుల్లో పాకిస్తాన్ కి సరైన సమాధానం చెప్పకపోతే భారత దేశ ప్రజల ముందు భారత ప్రభుత్వం దోషిగా నిలబడవలసిన సందర్భం ఏర్పడుతుందని పిలుపునిచ్చారు పాకిస్తాన్ ఖబర్దార్ అంటూ కోర్టు ప్రాంగణమంతా కలియ తిరుగుతూ నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పులిహోరి గోవర్ధన్ రెడ్డి ఉపేంద్ర రామచంద్రరావు సత్యనారాయణ రెడ్డి విప్లవ రెడ్డి ప్రదీప్ నరేష్ రాజేశ్వరరావు చంద్రశేఖర్ బాల్రెడ్డి మరియు జూనియర్ సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు

# 27న ఏం జరగబోతోంది?

- ఉపాధి కల్పించేందుకు ఒకరు..
- పార్టీ ఉనికి కోసం మరొకరు..
- రసవత్తరంగా సాగుతున్న రాజకీయం..
- యువతను జాబ్ మేళాకు ఆహ్వానిస్తున్న కాంగ్రెస్..
- అదే రోజు రజతోత్సవ సభకు పిలుస్తున్న బీఆర్ఎస్..







**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. ఈనెల 27న జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జాబ్ మేళా కార్యక్రమాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుని ముందుకు సాగుతుంది. మరోవైపు అదే రోజు హనుమకొండ జిల్లాలో జరిగే రజతోత్సవ సభకు తరలిరావాలని బీఆర్ఎస్ పిలుపునిస్తుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలోని యువత ఎటువైపు అడుగులేస్తారనే ఉత్కంఠ రేపుతుంది. రెండు పార్టీలు పోటాపోటీగా గ్రామాల్లో ప్రచారం చేస్తున్నాయి. తమ కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ముందుకు సాగుతున్నాయి. అయితే పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తున్న ఇరు పార్టీల్లో ఏ పార్టీ నెగ్గుతుందోననే ఉత్కంఠ స్థానికంగా నెలకొంది.**

భూపాలపల్లి నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నేతృత్వంలో స్థానికంగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఈనెల 27న నిర్వహిస్తున్నారు. ఉపాధి లేక అనేకమంది చదువుకున్న నిరుద్యోగులు తప్పుదారి పడుతున్నారనే ఆలోచనతో వివిధ కంపెనీలతో మాట్లాడి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లిలో పెద్ద ఎత్తున జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందుకు అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటూ, గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతను ఖచ్చితంగా జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా పావులు కదుపుతున్నారు. చదువుకున్న ఎలాంటి ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఆయా కంపెనీలలో ఉద్యోగం కల్పించేలా సన్నాహాలు చేస్తున్నారు. సుమారు 80కి పైబడి కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు తరలివచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా ఆయా గ్రామీణ ప్రాంతాల నుండి భూపాలపల్లికి నిరుద్యోగులు తరలివచ్చేందుకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేయడంతో పాటు, వారికి కావాల్సిన అల్పాహారం, త్రాగునీరు సౌకర్యాలను కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. భూపాలపల్లిలోని జాబ్ మేళా ప్రాంగణంలో కూడా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో పాటు అందరికీ భోజన సౌకర్యం ఉండేలా చర్యలు చేపడుతున్నారు. ఈ ప్రాంతంలో అనేకమంది నిరుద్యోగులు ఉన్నారని వారికి అదృష్టం కలిసి వచ్చి ఏదైనా కంపెనీలో ఉద్యోగం వస్తే వారి కుటుంబాలకు ఎంతో ఆసరా అవుతుందనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రతిష్టాత్మకంగా తీసుకొని జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు బీఆర్ఎస్ పాట్లు..**

బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు జనాన్ని తరలించేందుకు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అనేక పాట్లు పడుతున్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో పార్టీ కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తూ, సభకు యువతను, జనాలను తరలించేలా కృషి చేయాలని చెప్పుకొస్తున్నారు. హనుమకొండ జిల్లాలో నిర్వహించే రజతోత్సవ సభను ఆ పార్టీ ముఖ్య నేతలు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగుతున్నారు. ఎలాగైనా మారుమూల ప్రాంతాల నుండి యువతను, ప్రజలను భారీగా తరలించాలనే ఉద్దేశంతో ఆయా గ్రామాలకు తిరుగుతూ కార్యకర్తలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఈ నియోజక వర్గం నుండి జనాల రాక తగ్గితే తమ పరువు కాస్త పోతుందనే ఉద్దేశంతో పడరాని పాట్లు పడుతున్నారు. ఓవైపు ఎండ వేడిమి కారణంగా ప్రజలు బయటికి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మరోవైపు యువతకు ఉపాధి కల్పించేందుకు ఓ మంచి జాబ్ మేళా కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుంది. ఈ పరిస్థితుల్లో మాజీ ఎమ్మెల్యేకు ఈ ప్రాంతం నుండి జన సమీకరణ చేసి సభకు తరలించడం కష్టంగానే ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఇరు పార్టీలకు ఇది ఒక బల పరీక్షగా మారింది. ఈ పరిస్థితుల్లో ఇరు పార్టీలు చేస్తున్న ప్రయత్నాల్లో ఈ నెల 27న యువత ఎటు వైపు మొగ్గు చూపుతుంది. ఎవరు పై చేయి సాధిస్తారు అనేది నియోజకవర్గంలో ఉత్కంఠగా మారింది.



## ఉగ్ర దాడిని ఖండిస్తూ న్యాయవాదులు విధుల బహిష్కరణ

**కోదాడ టౌన్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ గురువారం కోదాడ కోర్టులో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఉగ్రదాడుల్లో మరణించి వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్.రామకృష్ణ మాట్లాడుతూ.. అకారణంగా అమాయక టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి జరపడం అంతా ఖండించాలని కోరారు. ప్రశాంత జమ్మూకశ్మీర్‌లో పెరిగిన టూరిజంను దెబ్బతీయడానికి ఉగ్ర మూకలు వికృతంగా వ్యహరించారన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉయ్యాల నర్సయ్య, జాయింట్ సెక్రటరీ నయీమ్, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరరావు, లైబ్రరీ సెక్రటరీ బండారు రమేశ్, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకటరావు, పాలేటి నాగేశ్వరరావు, వేజల్ల రంగారావు, రంజాన్ పాషా, శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, రామిరెడ్డి, గట్ల నర్సింహారావు, బార్ అసోసియేషన్ కమిటీ సభ్యులు యడ్లపల్లి వెంకటేశ్వరరావు, వి.ధనలక్ష్మి, హుస్సేన్, సామ నవీన్, ఎస్‌వీ చలం, కె.మురళి, కరీం, ఎం.రాజారాం, ఎం.రామకృష్ణ, ముల్క వెంకట్‌రెడ్డి, దావీదు, నాగుల్ మీరా, హేమలత, బెల్లంకొండ గోవర్ధన్, పెద్దబ్బాయ్, రాజు, కె.శరత్ కుమార్ పాల్గొన్నారు.

## బంజారాహిల్స్‌లో అక్రమ నిర్మాణం కూల్చివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో అక్రమంగా నిర్మించిన భవనాన్ని జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. 200 గజాల స్థలంలో మూడు అంతస్తుల భవన నిర్మాణానికి అనుమతులు తీసుకుని, ఏకంగా ఆరంతస్తులు నిర్మించినట్లు గుర్తించిన అధికారులు ఈ మేరకు చర్యలకు ఉపక్రమించారు. వివరాల్లోకి వెళ్తే.. జీహెచ్ఎంసీ సర్కిల్ 18 పరిధిలోని బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 11లో సర్వీ హోటల్‌కు సమీపంలో దీపక్ కుమార్ గుప్తా అనే వ్యాపారి 200 గజాల స్థలంలో ఏడాది క్రితం ఓ భవన నిర్మాణాన్ని చేపట్టాడు. జీహెచ్ఎంసీ నుంచి సిల్ట్ ప్లస్ 2 ఫ్లోర్లకు అనుమతి తీసుకున్న దీపక్ కుమార్ ఏకంగా ఆరంతస్తులు నిర్మించాడు. ఇది గమనించిన స్థానికులు అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు.

# ప్రాణాలను కాపాడే డ్రగ్స్ "మాఫియా"

## ఆరోగ్య వ్యవస్థపై పెనుముప్పు



ప్రపంచంలోనే అతిపెద్ద ఔషధ ఉత్పత్తిదారులలో భారతదేశం ఒకటి. సుమారు 50 బిలియన్ డాలర్ల విలువగల భారత ఔషధ పరిశ్రమ అనేక దేశాలకు జనరిక్ మందులు, టీకాలు సరఫరా చేస్తోంది. కానీ ఈ ఘనత వెనుక ఒక భయానక వాస్తవం కూడా దాగి ఉంది. నకిలీ మందుల అమ్మకాలు పెరి గాయి, డ్రగ్స్ కంట్రోల్ సంస్థల అవినీతికి అంతం లేదు. ఈ డ్రగ్స్ మాఫియాను నియంత్రణలలో ప్రభుత్వ వైఫల్యం లాంటి అంశాలు దేశ ప్రజల ప్రాణాలను ప్రమాదం లోకి నెట్టుతున్నాయి. ఇది ఒక రకంగా భారత ఆరోగ్య వ్యవస్థకే శాపంగా మారుతోంది.

2025 మార్చి నాటికి నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ (ఎన్‌పీపీపీ)మొత్తం 307 మందుల ధరల ఉల్లంఘనల కేసులను నమోదు చేసింది. ఔషధ ధరల నియంత్రణ చట్టం - 2013 ప్రకారం, నియంత్రణలో లేని మందులకు సంవత్సరానికి 10 శాతం కంటే ఎక్కువ ధర పెంచ కూడదు. కానీ అనేక సంస్థలు దీన్ని ఉల్లంఘిస్తున్నాయి. ఈ విధమైన ధర పెరుగుదల వల్ల మధ్య తరగతి, పేద కుటుంబాలు ప్రాణాలను కాపాడే మందులను కొనలేని పరిస్థితిలో పడుతున్నారు.

ఇంతటితో ఆగకుండా నకిలీ మందుల వ్యాపారం మరింత భయంకరంగా మారింది. 2022 నవంబరులో ఢిల్లీలో పోలీస్ అధికారులు ఒక అంతర్జాతీయ నకిలీ మందుల ముఠాను పట్టుకున్నారు. వీరు ప్రధానంగా క్యాన్సర్ వంటి ప్రాణాపాయకర వ్యాధులకు అవసరమైన మందులను కల్తీచేసి మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ మందుల్లో ప్రధానంగా స్టార్చ్ (పిండి పదార్థం) మాత్రమే ఉండేది. అయితే, వేల రూపాయల ధరలకు వీటిని విక్రయించేవారు. వీరిపై దాడి చేస్తే ఒక వైద్యుడు, మూడు ఫార్మా కంపెనీల యజమానులతో సహా ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు.

2024లో కూడా మరో నకిలీ మందుల ముఠాను ఢిల్లీ పోలీసులు గుర్తించారు. 10 మందిని అరెస్ట్ చేశారు. వీరంతా అంతర్జాతీయ బ్రాండ్లను కాపీ చేసి నకిలీ మందులను తయారు చేసి విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. ఈ సంఘటనలు దేశంలోని ఆరోగ్య వ్యవస్థపై ఎన్నెన్ని ప్రమాదకరమైన విషాన్ని చిమ్ముతున్నాయో స్పష్టంగా చూపిస్తున్నాయి.

ఈ సమస్యలన్నిటికీ మూల కారణం అవినీతి. "సతీ" అనే సంస్థ 2019లో చేసిన అధ్యయనంలో, భారత దేశ ఔషధ సంస్థలు డాక్టర్లకు లంచాలుగా నగదు, ఖరీదైన బహుమతులు, విదేశీ టూర్లు ఎర్పాటు చేయడాన్ని గుర్తించింది. ఫలితంగా డాక్టర్లు కొన్ని కంపెనీల మందులనే కావాలనే రికమెండ్ చేస్తున్నారు. ఇది కేవలం రోగుల ఖర్చును పెంచడమే కాకుండా అవసరం లేని మందుల వినియోగాన్ని ప్రోత్సహిస్తోంది. ఒకే జబ్బుకు అనేక ఔషధాలు రాయటం వల్ల అవి కడుపులో రసాయనిక చర్య జరిగి అవి వికటించి అనేకులు మరణించిన వార్తలు కూడా చూస్తున్నాము. వీటితో ఉన్న జబ్బులు పోకపోగా... కొత్త రోగాలు తగులు కుంటున్నాయి.

దీనిని నియంత్రించేందుకు ప్రభుత్వం 1950లో ఔషధ నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చింది. అనేక రాష్ట్రాల్లో నూతనంగా ఈ చట్టాన్ని మంజూరు చేసి మందుల ధరల నియంత్రణకు మార్గం వేశారు. అలాగే 'ఎసెన్షియల్ కమోడిటీస్ ప్రైస్ కంట్రోల్ చట్టం' కూడా జీవిత రక్షక మందుల ధరల నియంత్రణకు వర్తిస్తోంది. కానీ ఇవన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి.

వాస్తవంగా ఈ నకిలీ ఔషధాల తయారీ కంపెనీలపై చర్యలు తీసుకునే పరిస్థితి కనిపించడం లేదు.


ఈ సమస్యకు పరిష్కారం కనుగొనాలంటే, కొన్ని ముఖ్యమైన చర్యలు తప్పనిసరి.

నియంత్రణ అధికారాలకు శక్తివంతమైన అధికారాలు ఇవ్వాలి.(ఎన్‌పీపీఏ), (సీడీఎస్‌సీఓ) లాంటి సంస్థల చేత నియంత్రణ మరింత బలంగా నిర్వహిం చాలి. ఔషధ మార్కెటింగ్ ప్రాక్టీసులకు చట్టబద్ధ నియమాలు ఉండాలి. (యూనిఫామ్ కోడ్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ మార్కెటింగ్ ప్రాక్టీసెస్) ను బలంగా అమలు చేయాలి.నేషనల్ లిస్టు ఆఫ్ ఎసెన్షియల్ మెడిసిన్స్ (ఎన్‌ఎల్‌ఈఎమ్) ను విస్తరించాలి. మరిన్ని మందులను ధరల నియంత్రణ చట్ట పరిధిలోకి తీసుకురావాలి. సామాన్య ప్రజలకు డ్రగ్స్ నియంత్రణా చట్టాలపై అవగాహ న కల్పించాలి. నకిలీ మందుల వల్ల ప్రమాదాలపై ప్రజలకు విద్యా కార్యక్ర మాలు సోషల్ మీడియా ద్వారా విద్యా కార్యక్రమాలు చేపట్టాలి. చట్టపరమైన మార్పులు చేయాలి. నకిలీ మందుల తయారీ, డాక్టర్లకు లంచాలిచ్చే కంపెనీలపై కఠినమైన శిక్షలు విధించేలా చట్టాలను సవరించాలి. భారత ఔషధ పరిశ్రమ అంతర్జాతీయంగా తన ప్రతిష్టను నిలబెట్టుకోవాలంటే, ఇలాంటి నైతిక పతనాలను అరికట్టాలి. ప్రజల ఆరోగ్యాన్ని లాభాల కోసమే కాకుండా తక్కువ ఖర్చుతో జెనరిక్ ఔషధాలు ప్రతి మెడికల్ షాపుల్లో అందుబాటులో ఉంచితే, తక్కువ ధరకు, నాణ్యమైన ఔషధాలు లభిస్తాయి. ప్రజారోగ్య వ్యవస్థలపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుంది. మన ఆరోగ్య భద్రతకు ప్రజలు, ప్రజా సంఘాలు చైతన్య వంతగా ఉంటే ఈ డ్రగ్ మాఫియా మోసాలు కొంతమేరకైనా అందుపులో పెట్టవచ్చు.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# సమాచార కమిషనర్లను నియమించాలి



అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా వర్ధిలుతున్న భారతదేశంలో సమాచార హక్కు చట్టం-2005 అమలులోకి రావడం వెనుక మేదావుల సైద్ధాంతిక దార్శనికతలు, దార్శనికతలు, స్వచ్ఛంధ సంస్థల జనజాగృతులు మరియు ప్రజల వీరోచిత పోరాటోద్యమాల నిర్విరామ కృషి ఎంతగానో ఉంది. ప్రజలకు సుపరిపాలన అందించడం లక్ష్యంగా 2005 అక్టోబర్ 12 నాడు దేశంలో సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చింది. 'అవినీతిని నిరోధించడంలో పౌరులకు ఉన్న ఏకైక బ్రహ్మాస్త్రం'గా ఈ సమాచార హక్కు చట్టం ఎంతగానో దోహదపడుతూనే ఉంది. కాని ఈ సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చి 20 ఏళ్లు కావస్తున్ననూ కూడా నేటికిని కూడా ఈ చట్టం సజావుగా అమలుకు నోచుకోకపోవడం లేదు. ఫలితంగా సమాచార హక్కు లక్ష్యాలు నీరుగారిపోతున్నాయి.

ముఖ్యంగా సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం రాష్ట్ర సమాచార కమిషన్లో ఒక ప్రధాన సమాచార కమిషనర్‌తో పాటు గరిష్టంగా పది మంది సమాచార కమిషనర్లు ఉంటారు. కాని నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రధాన సమాచార కమిషనర్‌గాను బాధ్యతలు నిర్వహించిన బుద్దా మురళి, మిగతా కొందరు సమాచా ర కమిషనర్లు పదవీ విరమణ చేసి రెండేళ్లకు పైగానే గడిచిపోయి ంది. 2023 ఫిబ్రవరి 24 నాడు చివరి సమాచార కమిషనర్ కూడా పదవి విరమణ చేశారు. అయిననూ కూడా నేటికిని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ల నియామకాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఎండమావిగ మిగిలిపోవడం కడు విచారకరం.


తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో ఈ రకంగా ప్రధాన సమాచార కమీషనర్ సహా సమాచార కమిషనర్ పదవులు ఏకంగా సంవత్సరాలకు తరబడి ఖాళీగా ఉన్నందున పౌరులు సమాచారం కోసం అప్పీలు చేసుకుంటున్నా కూడా వాటిని స్వీకరించి పక్కన పెట్టుకుంటున్నారు. తత్ఫలితంగా సమాచార కమీషన్ కార్యాలయంలో దరఖాస్తుదారుల సమాచార హక్కు అప్పీళ్లు పేరుకుపోతూనే ఉన్నాయి. 2024 డిసెంబర్ 28 నాటికి 10,688 అప్పీళ్లు సమాచార కమిషన్ కార్యాలయంలో పెండింగ్లో ఉన్నాయి. రోజురోజుకు ఈ అప్పీళ్లు పెరిగిపోతూనే ఉన్నాయి. ఇలా అధిక మొత్తంలో అప్పీళ్లు పెండింగ్లో ఉంటున్నాయి. తత్ఫలితంగా నాటి నుండి నేటి వర కు కూడా ఏ ఒక్క కేసు పరిష్కా రానికి నోచుకోక పోవడం గమనార్హం. అయిననూ నేటికిని ఆయా సమాచార కమిషనర్ల స్థానంలో కొత్త కమిషనర్లను నియమించకపోవడంతో దరఖాస్తుదారులు ఎదుర్కొంటున్న అవస్థలు వర్ణనాతీతం. అందువలన రాష్ట్ర ప్రభు త్వం తక్షణమే సమాచార కమీషనర్లను నియమిందాలి అని ప్రజలు, సమాచార కార్యకర్తలు అడపాదడపా డిమాండ్స్ చేస్తూనే ఉన్నారు.

సమాచార కమిషనర్లు ఉన్నప్పుడు అరకొర సమాచారం అయిననూ పౌరులకు అందుబాటులోకి వచ్చేది. ఇప్పుడు ఏకంగా కమీషనర్లు లేకపోవడం మూలంగా ఏ చిన్న సమాచారాన్ని కూడా ప్రజలు పొందలేకపోతున్నారు. సమాచార కమిషన్ కార్యాలయంలో ఆయా సమాచార కమీషనర్ పోస్టులు రెండేళ్లకు పైగానే భర్తీకి నోచుకోక పోవడం అంతిమంగా 'సమాచార హక్కు చట్టం లక్ష్యాలు అసలుకే ఎసరులా ఆవిరి అవుతున్నాయి' అని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. 'త్వరలో సమాచార కమిషన్ల నియామకం కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేస్తాం. దీనికోసం నాలుగు వారాల గడువు కావాలి' అని ప్రభుత్వం గతంలో హైకోర్టుకు నివేదించిననూ ఆ దిశగా ఏమాత్రం పురోగతి కనిపించడం లేదు. అందువలన ఇకనైనను ప్రభుత్వం సాధ్యమైన ంత త్వరగా సమాచార కమిష నర్లను నియమించేందుకు సమర్ధవంతంగా కసరత్తుని చేపట్టాల్సిన అవసరం నేడు తప్పకుండా ఉంది. తద్వారా ప్రజలు సమాచార వారధిలో మరింతగా ముందడుగు వేయడానికి ఎంతగానో దోహదపడుతుంది అని చెప్పవచ్చు.



జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690.

# ప్రాచీన భారతీయ తత్వశాస్త్రంలో కౌటిల్య రాజనీతి



ప్రాచీన భారతీయ రాజనీతి ఆలోచనల సమాహారంలో కౌటిల్యుడు, లేదా చాణక్యుడు, విష్ణుగుప్తుడు అనే పేర్లతో పిలవబడే మహనీయుడు ఒక ప్రముఖ వ్యక్తిగా కీర్తి గడించారు. ఆయన రచించిన "అర్థశాస్త్రం" ప్రాచీన భారతీయ రాజనీతి తత్వశాస్త్రంలో ఒక మైలురాయి. క్రీ.పూ. 4వ శతాబ్దంలో విలసిల్లిన కౌటిల్యుడు కేవలం తత్వవేత్త మాత్రమే కాదు, ఒక వ్యూహకర్త, ఆర్థికవేత్త, మరియు చంద్రగుప్త మౌర్యుడి ఆస్థానంలో సలహాదారుడిగా మౌర్య సామ్రాజ్య స్థాపనకు కారకుడయ్యాడు. "అర్థం" (భౌతిక సంపద మరియు శక్తి) సాధనపై ఆధారపడిన ఆయన వాస్తవిక, కొన్నిసార్లు కఠినమైన రాజనీతి దృక్పథం, "భగవద్గీత" లేదా బౌద్ధ సిద్ధాంతాల వంటి ఇతర భారతీయ సంప్రదాయాల నైతిక ఆదర్శవాదానికి భిన్నంగా ఉంటుంది. అయినప్పటికీ, ఈ వాస్తవికతే కౌటిల్య తత్వశాస్త్రాన్ని శాశ్వ తంగా చేస్తుంది, రాజ్యాంగం లో "నీతి" (ఎథిక్స్) మరియు "శక్తి" (పవర్) మధ్య సమతుల్యత గురించి ఆలోచించడానికి మనల ను ఆహ్వానిస్తుంది.

"అర్థశాస్త్రం" అనే గ్రంథంలో "ఆర్థిక విషయాల తో పాటు"రాజనీతి", నీతి శాస్త్రం," సైనిక వ్యూహం" (మిలిటరీ స్ట్రాటజీ), మరియు "దౌత్యం"(డిప్లమసీ) వంటి విస్తృత అంశాలను కలిగిన ఒక సమగ్ర గ్రంథం. మాకియవెల్లీతో పోల్చబడినప్పటికీ, కౌటిల్యుడు శక్తిని లక్ష్యంగా కాకుండా, రాజ్య స్థిరత్వం (స్టేట్ స్టెబిలిటీ), "సంపదకు" (వెల్త్ ) ఒక సాధనంగా భావిం చాడు. ఆయన తత్వశాస్త్రం "సప్తాంగ"(7 అంగాలు) సిద్ధాం తంపై ఆధారపడింది.అవి-రాజు, మంత్రులు, భూభాగం, కోట, ఖజానా, సైన్యం, మరియు మిత్రులు. రాజు ఈ వ్యవస్థకు కేంద్ర బిందువు. జ్ఞానం, నిశ్చయాత్మకత, మరియు జాగ్రత్తలతో "ధర్మం"తో "అర్థం"ను కాపా డాలి. అయితే, రాజ్య శ్రేయస్సు కోసం గూఢచర్యం (స్పై), మోసం(సైనిక కుట్ర) (కూ), లేదా హత్య (అసాసినేషన్) వంటి వివాదాస్పద పద్ధతులను కూడా ఆయన సమర్థించాడు. "నీతి" మరియు "ఆచరణీయత" మధ్య ఈ సూక్ష్మ సమతుల్యత కౌటిల్యుడిని ప్రత్యేకంగా నిలబెడుతుంది.

కౌటిల్య ఆలోచనల చారిత్రక సందర్భంలో ఆయన సిద్ధాంతాల ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి కీలకం. ఆ కాలంలో భారతదేశం యుద్ధ రాజ్యాలతో నిండిన ఒక విభజిత భూభాగంగా ఉండేది. ఏకీకృత సామ్రాజ్యం గురించిన కౌటిల్య దృష్టి విప్లవాత్మకమైంది, మరియు "అర్థశాస్త్రం"లో వివరించిన వ్యూహాలు దానిని సాధించే మార్గాన్ని చూపాయి. "మండల" సిద్ధాంతం ద్వారా ఆయన సూచించిన దౌత్యం, పొరుగు రాజ్యాలను శత్రువులుగా లేదా మిత్రులుగా గుర్తించే ఆలోచన, ఆధునిక అంతర్జాతీయ సంబంధాలకు (ఇంటర్నేషనల్ రిలేషన్స్) "సమకాలీన దౌత్య" (కాంటీన్ టెంపరరీ డిప్లమసీ) సందర్భంలో ఉపయోగపడుతుంది. అలాగే, రాజ్య నియంత్రిత వాణిజ్యం, పన్నులు, అవినీతి నిరోధక చర్యలతో కూడిన ఆయన ఆర్థిక విధానాలు, రాజ్య ఆర్థిక ఆరోగ్యాన్ని పౌరులపై భారం లేకుండా నిర్వహించే సమర్థవంతమైన పాలనను ప్రతిబింబి స్తాయి. ఈ ఆలోచనలు ఆధునిక రాజ్య నిర్మాణం మరియు ఆర్థిక నిర్వహణ చర్చలకు ఇంకా సంబంధితంగా అంశాలుగా ఉన్నాయి.


కౌటిల్య తత్వశాస్త్రం "ధార్మిక" ఆధిపత్యం నుండి వేరుగా నిలిచింది. "మనుస్మృతి" లేదా "మహాభారతం" వంటి గ్రంథాలు పాలనను "ధర్మం" చట్రంలో చూడగా, "అర్ధ శాస్త్రం" మరింత "లౌకిక" (సెక్యులర్ )మరియు హేతుబద్ధ (లాజికల్ /రేషనల్) దృక్పథాన్ని అవలంబించింది.అనేక శాస్త్రాల ప్రాముఖ్యతను గుర్తిస్తూనే, కౌటిల్యుడు తార్కికత మరియు రాజ ఆదేశాలను నిర్ణయాధికారం (డెసిషన్ మేకింగ్) లో సమానంగా ముఖ్యమైనవిగా భావించాడు. "దండనీతి" (పాలన మరియు శిక్షల శాస్త్రం) (అడ్మినిస్ట్రేటివ్ అండ్ పనిష్మెంట్) పై ఆయన దృష్టి ఆ కాలంలో వినూతనమైంది అలాగే అశోకుడి న్యాయం (జస్టిస్) మరియు సంక్షేమ విధానాలపై (వెల్ ఫేర్) ప్రభావాన్ని చూపింది. అయితే, కౌటిల్యుడి భావాలు నైతికంగా సందిగ్ధమైన విధానాలు గా కొందరు పండితులు విమర్శించారు. ఈ చర్చ ఆధునిక రాజనీతిలో కూడా ఇప్పటికీ కొనసాగుతోంది.

కౌటిల్య ఆలోచనలు ఆధునిక పాలకులకు కూడా దిశానిర్దేశం చేస్తాయి. బలమైన నాయకత్వం, వ్యూహాత్మక మైత్రులు, మరియు ఆర్థిక స్థిరత్వంపై ఆయన దృష్టి, సంక్లిష్ట ప్రాపంచిక సవాళ్లను (గ్లోబల్ ఛాలెంజెస్) ఎదుర్కొంటున్న నాయకులకు పాఠాలను అందిస్తుంది. "మండల" సిద్ధాంతం భౌగోళిక రాజకీయాలను (జియో పాలిటిక్స్) అర్థం చేసుకోవడానికి ఒక ఆధారాన్ని అందిస్తుంది, అలాగే అవినీతి నిరోధక (యాంటీ కరప్షన్ బ్యూరో) చర్యలు పాలనలో విఫలం కాకుండా చూస్తాయి. "అర్థం" (ఫైనాన్స్ )మరియు "ధర్మం" (జస్టిస్) సమతుల్యత ఆధునిక నాయకులకు నీతితో కూడిన నిర్ణయాలు తీసుకోవడంలో మార్గనిర్దేశం చేస్తుంది. కౌటిల్యుడి "అర్థశాస్త్రంలి" భారతీయ రాజనీతి ఆలోచనల లోతును ప్రదర్శిస్తూ, ఈ రోజు కూడా రాజ్య నిర్వహణలో "శక్తి" (పవర్) ని బాధ్యతాయుతంగా ఉపయోగించడం యొక్క అవసరాన్ని గుర్తుచేస్తుంది.



డాక్టర్ బైశెట్టి కవిత
అసిస్టెంట్ ప్రొఫెసర్
(పొలిటికల్ సైన్స్)
హన్మకొండ.

# విద్యావ్యవస్థపై రాజకీయం తగదు



పంచంలో ఎన్నో దేశాల్లో అక్షర జ్ఞానం అడుగులు పడకముందే మనం నలంద, తక్షశిల విశ్వవిద్యా లయాల్లో ఉన్నత విద్యను అభ్యసించాం. మన ఆచార వ్యవహారాలన్నింటిలో శాస్త్ర విజ్ఞానం నిగూడంగా నిక్షిప్తమై ఉంది. ఇంతటి గొప్ప వారసత్వాన్ని సొంతం చేసుకున్న భారతీయ విద్య విదేశీ దండయాత్రలతో తన ప్రాభవం కోల్పోయింది. ముఖ్యంగా దాదాపు రెండు శతాబ్దాల ఆంగ్లేయుల పాలనలో మన విద్యా వ్యవస్థ తీవ్రంగా విధ్వంసమైంది.స్వాతంత్ర్యం వచ్చాక కూడా దురదృష్టవశాత్తూ ఆంగ్లేయులు అందించిన విద్యావిధానాలనే కొనసాగిస్తూ వచ్చాం భారతీయతకు పెద్దపేట వేసి మనదైన సొంత విద్యావిధానాన్ని రూపొందించుకోవడంలో విఫలమయ్యాం. 1948లో స్వేచ్ఛాయుత భారతదేశ అవసరాలను తీర్చ విద్యా వ్యవస్థను నిర్మించే నిమిత్తం రాధాకృష్ణన్ కమిషన్ ఏర్పాటైంది. బ్రిటిష్, మెకాలే విద్యా విధానాలను రూపు మాపి, భారతీయ విలువలతో కూడిన విద్యావిధానం ప్రవేశపెట్టేందుకు మంచి అవకాశం ఈ కమిషన్కు లభించింది. కానీ, నాటి సామాజిక పరిస్థితులు, రాజకీయ సమీకరణాలు తదితర కారణాలతో అది సాధ్యపడలేదు.


అవును సీఎం గారన్నట్లు విద్యారంగాన్ని రాజకీయ కోణంలో ఆలోచించినంతకాలం ప్రక్షాళన జరగదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన నుండి విప్లవాత్మక నమూనా మొగ్గ తొడగాలి. దేశంలోనే తెలంగాణ అధమ స్థానంలో ఉండడం సిగ్గుచేటు. పూర్తిగా ప్రక్షాళన చేసి విద్యను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తే ప్రజలు అభినందిస్తారు. రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయాలలో గత 25- 30 సంవత్సరాలుగా ఒప్పంద, రోజువారి వేతన అధ్యాపకులుగా కొనసాగుతున్నారు. వీరిని శాశ్వత ప్రాతిపదికన నియామకం చేపట్టుటకు గత ప్రభుత్వం దాటవేత ధోరణి అనుసరించింది. తెలంగాణ ఉద్యమంలో విశ్వవిద్యాలయాల ఒప్పంద అధ్యాపకులు, ఉద్యోగస్తులు వీరోచితంగా పోరాడి తెలంగాణ సాధించుకుంటే తమ బతుకులు బాగుపడతాయి అన్న ఆలోచన ఉండేది. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకుల ఉద్యోగాలు కాంట్రాక్టు పద్ధతి నుండి పర్మినెంట్ చేస్తారన్న ఆలోచన ఉండేది.2014 నుండి 2023 వరకు ఈ 10 సంవత్సరాలు తెలంగాణ విశ్వవిద్యాలయాల ఒప్పంద , పార్ట్ టైం అధ్యాపకులు కలువని నాయకుడు లేడు, వేడుకోని ఎమ్మెల్యే మంత్రులు లేరు. విశ్వవిద్యాలయాల పట్ల టిఆర్ఎస్ ముఖ్యమంత్రి వ్యతిరేకత భావంతో పూర్తిగా విశ్వవిద్యాలయాలను నిర్లక్ష్యం చేయడం వల్ల తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలను కాపాడుకోవడానికి పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వానికి సమాధి కట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోనికి తీసుకురావడంలో ముందుండి పోరాడినారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత తమ బతుకులు బాగుపడతాయని ఆశతో ఎదురు చూస్తున్న తరుణంలో ఏప్రిల్ 4, 2025న రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విడుదల చేసిన జీవో 21 నియమావళి నిబంధనలు రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1270 మంది పొట్ట కొట్టే విధంగా ఉండడంతో గత ఈ వ్యాసం రాసే రోజు నాటికి 14 రోజులు వివిధ రకాలుగా ఉద్యమం చేయడం ఐదు రోజులుగా నిరవధిక సమ్మె చేయడం జరుగుతుంది. ఒప్పంద అధ్యాపకులు సమ్మె, ఆందో ళన మొదలుపెట్టిన సమయంలో రాష్ట్రం ముఖ్యమంత్రి జపాన్ పర్యటనలో ఉండడం అధ్యాపకుల ఉద్యమం ముఖ్యమంత్రి దృష్టికి పోలేకపోయిందని చెప్పాలి. ఒప్పంద అధ్యాయకుప్పకుల సర్వీసులు పరిగణ లోనికి తీసుకొని శాశ్వత ప్రాతిపదికన నియ మాకం చేపట్టాలని ముఖ్యమంత్రి ఆలోచన ఉన్నప్పటికీ కొంత మంది విశ్వవిద్యాలయ ఉపకులపతులు, ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరి స్తున్న పెద్దమనిషి ఒప్పంద అధ్యాప కుల శాశ్వత ప్రాతిపదికన నియ మాకం పట్ల ముఖ్యమంత్రికి తప్పుడు నివేదిక ఇవ్వడం ఒప్పంద అధ్యాపకుల ఉద్యమానికి ప్రధాన కారకులని చెప్పాలి. విద్యా వ్యవస్థను ముఖ్యమంత్రి చూడడం వల్ల తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకుల పట్ల సానుకూలంగా ఉండి సమస్యను పరిష్కరిస్తారని 1000 కళ్ళతో ఎదురుచూస్తున్నాము.ఇప్పటికైనా గత ప్రభుత్వం మోసం చేసిన, దగా పడిన ఒప్పంద పార్టీ అధ్యాపకుల జీవితాలను బాగుపరిస్తారని ఆశిస్తున్నాము. ఎందుకంటే విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆలోచన మీకు ఉంది కాబట్టి ఒప్పంద అధ్యాపకుల పట్ల జాలి దయతో చేస్తారని ఆశిస్తున్నారు.

2.అవును సీఎం గారన్నట్లు విద్యారంగాన్ని రాజకీయ కోణంలో ఆలోచించినంతకాలం ప్రక్షాళన జరగదు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన నుండి విప్లవాత్మక నమూనా మొగ్గ తొడగాలి. దేశంలోనే తెలంగాణ అధమ స్థానంలో ఉండడం సిగ్గుచేటు. పూర్తిగా ప్రక్షాళన చేసి విద్యను ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తే ప్రజలు అభినందిస్తారు. కానీ శాసనమండలిలో విద్యాపద్దుల పైన చర్చలో 26 మార్చి 2025 రోజున రేవంత్ రెడ్డి విద్యా రంగాన్ని రాజకీయ కోణంలో చూసినంత కాలం అభివృద్ధిని సాధించలేమని చేసిన వ్యాఖ్య సమున్నతమై నది. విద్యారంగ పరిపుష్టి కోసం ఐఏఎస్ అధికారి ఆకునూరు మురళి సారథ్యంలో విద్యా కమిషన్ ఏర్పాటు చేసి తగిన నివేదికను అందుకుంటున్నట్లు ఆ మేరకు విప్లవాత్మకమైన చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని హామీ ఇవ్వడం చాలా గర్వకారణం. ఇదే సందర్భంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ వెనుకబడి ఉన్నదని చేసిన ప్రకటన ఆందోళనక రమైనది. అయినప్పటికీ అది వాస్తవం కూడా. ఐదు సంవత్సరాల క్రితం మొత్తం 60 లక్షల మంది పాఠశాల స్థాయి విద్యార్థులకు గాను 30 లక్షల మంది ప్రభుత్వ 30 లక్షల మంది ప్రైవేటు రంగంలో విద్యను అభ్యసిస్తూ ఉంటే ప్రస్తుతం ఆ సంఖ్య ప్రభుత్వ రంగంలో 24 లక్షలకు దిగజారినట్లు తెలుస్తూ ఉంటే నిజంగా రాష్ట్రంలో విద్య అధమ స్థానంలో ఉన్నదనడంలో ఆశ్చర్యం ఏముందది?

విద్యా కమిషన్ విప్లవాత్మక చర్యలకు సిఫారసు చేయాలి తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం ఏర్పాటు చేసినటువంటి విద్యా కమిషన్ విప్లవాత్మక చర్యలకు పూనుకున్నప్పుడు మాత్రమే విద్యారంగం ప్రభుత్వ స్థాయిలో కొంతవరకైనా నిలదొక్కుకుంటుంది. 1995- 2000 ప్రాంతంలో ఉమ్మడి రాష్ట్రంలో 17% ఉన్నటువంటి విద్యారంగ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 11% గా ఉంటే టిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో 6 శాతం మాత్రమే నిధులను కేటాయిస్తే 25- 26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో కేవలం 7.57% మాత్రమే కేటాయిస్తే ఏ రకంగా విద్యా పరిపుష్టి అవుతుందో పాలకులకు తెలియాలి. ప్రస్తుతం ఆకునూరు మురళి తమ నివేదికను సమర్పించే సందర్భంలో ఈ అంశాలను పొందుపరచడంతో పాటు మొదటి దశలో పాఠశాల స్థాయి వరకు కేవలం ప్రభుత్వ రంగంలోనే విద్యను కొనసాగించే విధంగా రాజకీయపరమైన టువంటి ఎలాంటి ఒత్తిడికి ఆస్కారం లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి వర్గం ఆమోదించే విధంగా సిఫారసులు చేయాలి. కౌన్సిల్ తో సహా రెండు సభల్లోనూ ప్రభుత్వం పైన ఒత్తి చేయడం చాలా అవసరం ఇది కేవలం తెలంగాణ రాష్ట్రానికి పరిమితం కావలసిన అవసరం లేదు. ఆంధ్రప్రదేశ్ తో సహా భారతదేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే పద్ధతి కొనసాగవలసి నటువంటి అవసరం ఉంది. అందుకు కేంద్ర ప్రభుత్వం కూడా కొఠారి కమిషన్ సూచన మేరకు తన బడ్జెట్లో 10 శాతాన్ని కేటాయించినప్పుడు దేశవ్యాప్తంగా మెరుగైనటువంటి పరిస్థితు లు కల్పించడానికి అవకాశం ఉంటుంది.

విద్యారంగం పైన పద్దుల చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు రాష్ట్రంలో విద్య పట్ల పూర్తి విశ్వాసంతో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు మనం అర్థం చేసుకోవచ్చు. కానీ అదే సందర్భంలో మొదటి దశలో పాఠశాల స్థాయి వరకైనా పూర్తిగా ప్రభుత్వ రంగంలోనే విద్య కొనసా కొనసాగించడానికి సిద్ధపడి ప్రైవేటు యాజమాన్యాలను ప్రభుత్వ రంగంలో విలీనం చేసుకోవడానికి సిద్ధపడినప్పుడు మాత్రమే విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్రంలో బీజాలు పడతాయి అనడంలో ఎలాంటి సందేహం ఉండదు. అది అతిశయోక్తి కూడా కాదు. ఆ వైపుగా ముఖ్యమంత్రి మంత్రివర్గానికి ప్రభుత్వానికి పట్టుదల ఉండాల్సిన అవసరం ఉంది. రెండు యాజమాన్యాల వలన ప్రైవేట్ రంగంలో విద్యను అభ్యసించలేక పిల్లలను పంపించలేక అప్పుల పాలై అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నటువంటి గ్రామీణ పట్టణ పేద వర్గాల బాధలను నివృత్తి చేయాలంటే విద్యా రంగాల్లో ప్రభుత్వం రాజ్యాంగపరమైన బాధ్యతను పూర్తి గా నిర్వహించాలంటే ప్రైవేటు రంగాన్ని మొత్తానికి మూసివేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించడం అది కూడా కొఠారి సూచించినట్లుగా కామన్ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టాలి. కానీ కులాల వారిగా పాఠశాలలను నడిపించడం అంటే అది రాజ్యాంగ విరుద్ధమే అవుతుంది.

విద్య కమిషనర్ ప్రజలు చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే విద్యారంగానికి బడ్జెట్‌ను కనీసం 25%గా నిర్ధారించడం, కామన్ స్కూల్ విధానానికి ఒత్తిడి చేయడం, ప్రైవేటు రంగాన్ని మొత్తానికి నిర్మూలించే విధంగా సూచన చేయడం, ఫీజుల జులుము నుండి పేద వర్గాలను విముక్తి చేయడం, స్వేచ్ఛగా స్వతంత్రంగా నాణ్యమైన ఉచిత విద్యను అందించడానికి ప్రభుత్వాలు బహిరంగ ప్రకటన చేయడం ద్వారా ఈ రాష్ట్రంలో ప్రారంభమయ్యే విప్లవాత్మక చర్య భారతదేశంలో ఆదర్శం కావాలి. ముఖ్యమంత్రి రాజకీయ కోణంలో ఆలోచిస్తే విద్యను పరిపుష్టి చేయలేమని అన్నారు కనుక విద్యారంగాన్ని ఈ రాష్ట్రంలో బలోపేతం చేయడానికి ప్రభుత్వం కంకణం కట్టుకుంటే నిబద్ధతగా పనిచేయడానికి సిద్ధపడితే తప్పకుండా ప్రైవేట్ రంగాన్ని తొలి దశలో పాఠశాల స్థాయి వరకు ప్రభుత్వ రంగంలో విలీనం చేసుకొని రాబోయే కాలంలో విశ్వవిద్యాలయ స్థాయి ఉన్నత విద్య వరకు కూడా నాణ్యమైన ఉచిత విద్యను అందించడానికి కంకణ ముకట్టుకుంటే అంతకుమించి ప్రజలకు జరిగే మేలు ఏమీ ఉండదు. ప్రజలు ఉచితాలు తాయిలాలను ఇకముందు కోరుకోరు ఉచితాలు ప్రలోభాలు వాగ్దానాలను మేనిఫెస్టోలో పెట్టడం కానీ ప్రభుత్వం ఆకర్షణ పథకాలను ప్రకటించడం కానీ ఉండదు. అదే సందర్భంలో ప్రతిపక్షాలు ఇలాంటి చౌకబారు డిమాండ్ల ద్వారా ప్రజల దృష్టిని మళ్ళించడానికి ఆస్కారం ఉండదు. ఉచిత విద్య వైద్యం ప్రజల జీవిత హక్కు ఆ హక్కును కాలరాసే అధికారం ఏ ప్రభుత్వాలకు లేదు. రాజ్యాంగబద్ధమైన ఈ హక్కులను కాపాడుకోవడానికి భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్రతరమవుతాయని తెలుసుకుంటే మంచిది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడా విద్యా వైద్యాన్ని ఉచితంగా నాణ్యమైన స్థాయిలో ప్రజలకు అందించాలని చేసిన హెచ్చరిక పాలకులకు గుణపాఠం కావాలని మనసారా కోరుకుందాం. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒప్పంద, రోజువారి వేతనంతో పనిచేస్తున్న అధ్యాపకులందరినీ వెంటనే పర్మినెంట్ చేస్తారని ఆశిస్తున్నారు.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

## పుస్తకం !

పుస్తకం హస్త భూషణం
మస్తకం తో పనిలేదు!
గూగుల్ ఉంది కదా!
అడిగితే గ్లోబల్ నాలెడ్జ్!

పుస్తకాలు, గురువులు
పనిలేని రోజులొచ్చాయి
గ్రంధాలయం అంటే
వెళ్ళేవాళ్ళున్నారా?

సెల్ ఫోన్ ఉంటేచాలు
ప్రపంచం అరచేతిలో!.
ప్రపంచ పుస్తకం
ఏమైపోతుందో కదా!

మార్క్స్, అంబేద్కర్ లు
రోజుకు ఇరవై గంటలు
పుస్తకాలే ప్రపంచం!
అలాంటివాళ్ళు ఎక్కడ?

పుస్తకం ఒక వ్యసనం
ఇప్పుడు వ్యస్తమైంది!
ఇంటికొక లైబ్రరీ!
ఆపుస్తకాలనేంచెయ్యాలి?

పఠనం రుచి తెలీని
సతీమణులుంటే
ఆ పుస్తకాలన్నీ
అటకెక్కి పోతాయి!

అంతకీ కాకపోతే
పాత పేపర్ల వాడికే!
ఇంకెవరున్నారు!
పుస్తకమా!ఎంత దుర్గతి!

కందుకూరి అంటాడు
పుస్తకం కొనుక్కోమని!
'కొని' చదివేవాళ్ళు!
రోజులు మారాయి!

పుస్తకాలతో పనిలేని
రోజులొచ్చేసాయి!
దానిపేరు టెక్నాలజీ!
ముందు ముందు ఇంకా!

రోజులు ఎలామారినా!
పుస్తకమా!నమస్తే!
నువ్వే లేకపోతే
గూగుల్ మాత్రం ఎక్కడ?



తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్

# భూ భారతి అందరికీ సులభతరం

- **తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** భూమి అంటే ఆదాయాన్ని ఇచ్చే వనరే కాదు అది సమాజంలో ఆత్మ గౌరవాన్ని ఇచ్చేదని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భూభారతి నూత ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. భూ భారతి చట్టంతో రైతులతో పాటుగా భూములను కొనుగోలు చేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా వారసత్వ, ప్రభుత్వ, అటవీ, సాగునీటి శాఖ, అసైన్డ్ భూమి, దేవాదాయశాఖ భూముల అనేది స్పష్టంగా తెలుస్తుందని స్పీకర్ తెలిపారు. భూములు కొనుగోలు చేసే వారు మోసపోకుండా జాగ్రత్తగా ఉంటారని అన్నారు. రైతులకు మేలు చేసే విదంగా క్షేత్రస్థాయిలో అందరి అభిప్రాయాలను తీసుకుని పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని రూపొందించాలని స్పీకర్ సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్యంమని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి ప్రయత్నం లేదు. వ్యాపారస్తులు, దళారులకు కొమ్ముకాసే విదంగా నలుగురు పెద్దలు ఏసీ రూమ్ లో కూర్చోని ధరణి అనే భూతాన్ని రూపొందించాలని ఆయన అన్నారు. వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని, ధరణితో సమస్యలు పెరిగాయని, ఎక్కడ చూసినా చిక్కుముడులతో కూడుకుందని ఆయన అన్నారు. ధరణి కారణంగా ఎంతోమంది రైతులు, కొనుగోలు చేసిన మద్య తరగతి ప్రజలు ఆత్మహత్యలు చేసుకొని దుస్థితికి తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు. ధరణి లో ఉన్న లోపాలను గుర్తించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్న మాటకు కట్టుబడి మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు రైతు బిడ్డకు మాత్రమే తెలుస్తుందని ఆయన అన్నారు. భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పీకర్ తెలిపారు. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయని తెలిపారుఅమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుందని, భూ భారతితో మీ భూములకు వంద శాతం భద్రత ఉంటుందని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు. భూ భారతి పోర్టల్‌లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయని, సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేయడం జరిగిందని, రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారన్నారు. రెవెన్యూ అధికారులను కోరేది ఒక్కటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అసలైన పట్టాదారులకే పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని సూచించారు. అన్నదాతల మేలు కోసం తెచ్చిన భూ భారతి చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, దేశ చరిత్రలో మొదటిసారిగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. సన్నరకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా 2 వేల 858 కోట్లు భారం పడినా పేదలు కడుపునిండా అన్నం తింటారనే మానవత్వంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి భూ సమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా సమస్యలు పరిష్కరించే వెసులుబాటును భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనమా, సీలింగ్, అసైన్మెంట్ , వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూ భారతి లో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో రైతులకు మేలు

- **అదనపు కలెక్టర్ అమరేందర్**



**చారకొండ, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం ద్వారా రైతులకు మేలు జరుగుతుందని అదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసీల్దార్ అద్దంకి సునీత అధ్యక్షతన భూ భారతి 2025 చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈఅవగాహన సదస్సుకు అదనపు కలెక్టర్ అమరేందర్, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను ముఖ్య అతిథులుగా హజరయ్యారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ అమరేందర్ మాట్లాడారు. రైతుల దీర్ఘకాల సమస్యలు తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుక రావడం జరిగిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా రైతులు తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని తహసీల్దార్ స్థాయి అధికారులు గ్రామాలకు వచ్చి రైతుల సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తారని పేర్కన్నారు. గత ధరణి పోర్టల్ ద్వారా అధికారులకు అధికారం లేకుండా వుండేదని అన్నారు. భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా భూభారతి చట్టాన్ని ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గ్రామాల్లో జూన్ 2 నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సదస్సులో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్ , ఏవో తనూజరాజ్, మాజీ జెడ్పిటిసి వెంకట్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్ రాం గౌడ్, డీటీ విద్యాదరిరెడ్డి, ఎంపీఓ వెంకటేష్ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మహేందర్, యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్, నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత కొరకు ప్రతి పౌరుడు ఒక సైనికుడు అవ్వాలి

- **తపస్ జిల్లా అధ్యక్షులు సునీల్ కుమార్**




**జడ్చర్ల, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** భారతదేశ సమగ్రత కొరకు ప్రతి పౌరుడు ఒక సైనికుడు అవ్వాలని తపస్ జిల్లా అధ్యక్షులు బొల్లం సునీల్ కుమార్ అన్నారు. జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో ఉగ్రదాడిలో అమరులైన వారికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదులపై ఉక్కు పాదం మోపి అణిచివేయాలని, ఉగ్ర దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బాబు నాయుడు, నాయకులు రాజ్ మోహన్, శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్, నాగరాజు, మోహన్, వెంకటరెడ్డి, వెంకట రాములు, సుధీర్, వెంకటేశ్వర్లు, శివ తదితరులు ఉన్నారు.

# కర్రెగుట్ట ప్రాంతంలో కుంబింగ్ నిలిపివేయాలి

- **తెలంగాణ ప్రజా ఫ్రంట్ -ప్రజా సంఘాల డిమాండ్**

**మోమిన్‌పేట, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** చత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఊసూర్ బ్లాక్ కర్రెగుట్టలో నిన్న 22 ఏప్రిల్ 2025, పదివేల మంది సాయుధ పోలీస్ సైనిక బలగాలు చుట్టుముట్టి జరుపుతున్న కాల్పులను వెంటనే నిలిపివేయాలని, శాంతి చర్చలకు సిద్ధము అని ప్రకటించిన మావోయిస్టు పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలని, కాల్పుల విరమణ, ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని ఈరోజు 24 ఏప్రిల్ 2025 తెలంగాణ ప్రజా ఫ్రంట్ మరియు ప్రజా సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. 1 జనవరి 2024 నుండి కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్గడ్ రాష్ట్రం మహారాష్ట్ర గడ్చిరోలి తెలంగాణ ఒడిస్సా రాష్ట్ర అటవీ ప్రాంతాల్లో చేపట్టిన ఆపరేషన్ కగారు నిలిపివేయాలని మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలని గత కొన్ని రోజులుగా దేశంలోని మేధావులు, హక్కుల సంఘాలు ప్రజాస్వామికవాదులు, జర్నలిస్టులు రచయితలు, ఎడిటర్లు, రాజ్యాంగాన్ని ఐదవ షెడ్యూల్, ఆరవ షెడ్యూల్ పెసా చట్టాలను కాపాడుకోవాలని ఆదివాసి హననాన్ని ఆపి వేయాలని, మావోయిస్టు ఉద్యమకారులను హతమార్చడాన్ని నిలిపివేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ శాంతి చర్చలకు సిద్ధమని కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ పాటించాలని కగార్ ఆపరేషన్ ఆపివేసి కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలకు విధి ఖరారు చేయాలని గతంలో లేఖ ద్వారా మరియు బస్తర్ టాకీస్ అనే యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో నిన్న మావోయిస్టు పార్టీ ఉత్తర, పశ్చిమ సబ్ జోనల్ బ్యూరో ఇంచార్జ్ రూపేష్ వెల్లడించినప్పటికి, నిన్నటి నుండి చత్తీస్గడ్ తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్ట చుట్టూ పదివేల మంది సాయుధ పోలీసు బలగాలను హెలికాప్టర్లు, డ్రోణులను మోహరించి ఆదివాసులను మావోయిస్టులను హతమార్చే లక్ష్యంతో జరుగుతున్న ఈ దాడిని నిలిపివేయాలని శాంతి చర్చలు వెంటనే కొనసాగించాలని బలగాలను



ఉపసంహరించుకోవాలని, కేంద్ర ప్రభుత్వాన్ని, చత్తీస్‌ఘడ్ తెలంగాణ, మహారాష్ట్ర, ఝార్ఖండ్, ఒడిషా రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీలతో పాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించాలని ఈ శాంతి చర్చలను మొదలు పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అట్లాగే ప్రజాస్వామికవాదులు అభ్యుదయవాదుల మేధావులు కేంద్ర ప్రభుత్వాన్ని శాంతి చర్చలకు ఒప్పించడానికి తమ వంతు బాధ్యతగా స్పందించాల్సిందిగా తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు నాగభూషణం ప్రధాన కార్యదర్శి విశ్వనాథం ఉపాధ్యక్షులు మల్లయ్య జంగయ్య గీత మహిపాల్ రవికుమార్ పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకంలో గందరగోళం

- **అవకతవకాలు జరగాయని గ్రామసభలో లొల్లి లొల్లి**

**శివ్వంపేట, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** 2024 ఏప్రిల్ ఒకటి నుంచి ఈ సంవత్సరం మార్చి 31 వరకు మండల పరిధిలోని చండీ గ్రామం లో ఉపాధి పథకంలో కూలీలకు 30 లక్షల రూపాయల చెల్లింపు, అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 19 లక్షలతో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని ఉపాది హామీ డీఆర్పీ సత్యనారాయణ గురువారం ఉపాధి హామీ పనులపై గ్రామసభ నిర్వహించి, సంవత్సరం కాలంలో జరిగిన పనులపై గ్రామసభ లో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని, డిఆర్పి సత్యనారాయణ దృష్టికి గ్రామస్తులు తీసుకొచ్చారు. కొలతలలో తేడాలు, ఉపాధి హామీ పనులు చేయని వాళ్ళు రామకృష్ణారెడ్డి, రాజేందర్ రెడ్డి, మైసమ్మ, నాగిరెడ్డి, భాగ్యమ్మ, రాములు, మైసమ్మ, నవీన్, పవిత్ర లక్ష్మిలకు డబ్బులు వచ్చాయన్నారు. గ్రామంలో 400 జాబ్ కార్డులు ఉండగా, 226 జాబ్ కార్డులపై కూలీలుగా పని చేస్తున్నారని అందులో పని చేయని వారిపై పనిచేసినట్లు బిల్లులు చేసి డబ్బులు దండుకుంటున్నారని గ్రామస్తులు ఆరోపించారు. తాను ఫీల్డ్ అసిస్టెంట్ లేని సమయంలో, తాము



సమ్మెలో ఉన్న సమయంలో జాబ్ కార్డులు జారీ చేశారని, డబల్ డబల్ జాబు కార్డులో జారీకి తనకు ఎటువంటి సంబంధం లేదని ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవ చారి గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం డిఆర్పి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధిహామీ పనులు జరగాయని, పనుల అవకతవకలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవచారి, టిఏ రాజేష్ లతో పాటు ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు ఉన్నారు.

## మదనపల్లి రోడ్డు కోసం 4.45 కోట్లు మంజూరు

- **తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** జిల్లాలో అధిక నిధులు మంజూరు చేసి రహదారుల పనులను చేపడుద్దామని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. గురువారం వికారాబాద్ మండలం మదన్ పల్లి దగ్గర 4.45 కోట్ల కొత్త గడి నుండి బంటు వారం వరకు చేపట్టేపునర్నిర్మాణ పనులకు స్పీకర్ శంకుస్థాపన చేశారు. తదనంతరం కోటి 81 లక్షల వ్యయంతో అనంతగిరి గుట్ట నంది విగ్రహం వరకు నిర్మించిన సీసీ రోడ్డును స్పీకర్ ప్రారంభించారు. అనంతరం అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపడుతున్న 4 కాటేజ్ లను స్పీకర్ పరిశీలించారు. ఇందులో భాగంగా అనంతగిరిగుట్ట రహదారిలో స్పీకర్ చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.

## చెక్కుబౌన్స్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోక్ అదాలత్

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవాని చంద్ర**



**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** జూన్ నుండి 14 వరకు నెగోషియబుల్ ఇన్స్టుమెంట్ (చెక్కు బౌన్స్ )కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక లోకదాలత్ నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. భవాని చంద్ర గురువారం బ్యాంకు అధికారులు, చిట్ ఫండ్స్ సంస్థల వారితో సమన్వయ సమావేశం నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మట్లాడుతు రాజీ చేయదగ్గ బ్యాంక్ కేసులు ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అన్నారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలని అన్నారు. ఈ ప్రత్యేక లోక్ అదాలత్‌లో చెక్కు బౌన్స్ కేసులు పరిష్కరించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అందాల పోటీ మహిళా సాధికారిత కాదు

- **మహిళ వ్యక్తిత్వాన్ని కించపరిచే మిస్ వరల్డ్ పోటీలు రద్దు చేయాలి**
- **ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట్ర కార్యదర్శి గీత**

**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ, రద్దు చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి గీత మాట్లాడుతూఅందాల పోటీలు మహిళా సాధికారతకు సంకేతం కాదు! ప్రభుత్వం నిర్వహించ కూడదని అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి వై గీత, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్, చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి అలివేలు, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ రవీందర్ లు మాట్లాడుతూ 'మిస్ వరల్డ్' ప్రపంచ సుందరి పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల భారంతో కుటుంబాలకు కుటుంబాలే ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు, పసిపిల్లలపై అమానుష అత్యాచారాలు, అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థ, ఆచార్యులు లేని విశ్వ విద్యాలయాలు, ఎండుతున్న పంట పొలాలు, రైతుల ఆత్మహత్యలు, మహిళా రైతుల కడగండ్లు వంటి అనేక సమస్యల పరిష్కారానికి కనీస చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వాలు. రోజు, రోజుకీ పెరుగుతున్న కుల దురహంకార హత్యలు నిరోధించలేని పాలకులు అందాల పోటీలు మాత్రం నిర్వహించడం విచారకరమని అన్నారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్ అయినవాళ్ళకు పెన్షన్లు సకాలంలో చెల్లించడంలేదు. వృద్ధాప్య పెన్షన్లు, డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఆరు గ్యారంటీలు లాంటి పథకాలను అమలుచేయకుండా ప్రజల దృష్టిని మళ్లించడానికి కార్పొరేట్ కంపెనీల లాభాల కొరకు మాత్రమే ఉపయోగపడే యీ ప్రపంచ సుందరి పోటీలకు కోట్లాది రూపాయల కేటాయించటం ప్రజా విద్రోహమే అవుతుందన్నారు. స్త్రీల శరీరాలకు కొలతలు విధించి, అశ్లీల ప్రదర్శనలతో తమ సౌందర్య ఉత్పత్తులను అమ్ముకోవడానికి సాధనాలుగా ఈ అందాల పోటీలను నిర్వహించడం దేశ ప్రతిష్టను ఏ విధంగా పెంచుతుందో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మహిళల ఆకాంక్షలకు వ్యతిరేకంగా జరిగే ఈ 72వ ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ మహిళా, ప్రజా సంఘాలుగా ఏక కంఠంతో వ్యతిరేకిస్తున్నాం. శ్రమ సామర్థ్యాలు గుర్తిస్తూ, క్రీడా ప్రతిభలు, సాంకేతిక, మేధో నైపుణ్యాలు, వృత్తి సామర్థ్యాలు పెంపొందే శిక్షణలు చేపట్టాలి. పని స్థలాల్లో భద్రత, విద్య, వైద్య సౌకర్యాలు, ఉపాధి కల్పన, గ్రామీణ, కుటీర పరిశ్రమలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి కేంద్రీకరించి మహిళా సాధికారతకు తోడ్పడాలి. వ్యాయామం, గ్రంథ పఠనం వంటి అలవాట్లవైపు స్త్రీలను, పిల్లలను యువతను ప్రోత్సహించి తగిన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అని గుర్తించాలి. ఆరోగ్యం, పరిశుభ్రత, పోషకాహారం, శారీరక శ్రమ వల్లనే నిజమైన, శ్రమైక సౌందర్యం కలుగుతుంది తప్ప



కృత్రిమమైన, అసహజమైన హంగులద్దడం వల్ల కాదనే విషయాన్ని పిల్లలకు నేర్పించాలి. నిరర్థక, అనుత్పాదక కార్యకలాపాల కొరకు ప్రజాధనాన్ని ఖర్చు పెట్టడం దేశాభివృద్ధికి ఆటంకమని పాలకులు గ్రహించాలి. సామ్రాజ్యవాద మార్కెట్ల విస్తరణలో భాగంగా జరిగే యీ ప్రపంచ సుందరి పోటీలు వ్యాపార ఉత్పత్తులను అమ్ముకోవడానికి రూపొందించబడినవిగా గ్రహించాలి. మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎరగా చూపి, మొత్తం భారతీయ స్త్రీలను సౌందర్య సాధనాలకు వినియోగదారులుగా మార్చడమే ఈ పోటీల వెనక వున్న అసలు కుట్రగా గ్రహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు మల్లేష్, నాగభూషణం, వరమ్మ, భాగ్య, అంజమ్మ, నవీన్, సతీష్, మల్లికార్జున్, మహేందర్, వెంకటేష్, మల్లికార్జున్, సత్తయ్య, నర్సింలు, బాలు పాల్గొన్నారు

జనంసాక్షి
www.janamsakshi.org
శుక్రవారం
25 ఏప్రిల్ 2025

# భూ భారతితో నిర్ణీత గడువులోపు భూ సమస్యలు పరిష్కారం

- రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు
- కలెక్టర్ క్రాంతి వల్లూరు

నాగిల్‌గిద్ద, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : నిర్ణీత గడువు లోపు భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం దోహదపడుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. భూమి హక్కుల రికార్డులలో ఏవైనా లోటుపాట్లు, తప్పులు ఉంటే వాటిని సవరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ నూతన ఆర్.ఓ.ఆర్ -2025 చట్టం వెసులుబాటు కల్పిస్తుందని కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. గురువారం నారాయణఖేడ్ నియోజకవర్గం లోని నాగలిగిద్ద,మనూర్,సిర్గాపూర్ , మండల కేంద్రాలలో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, నారాయణఖేడ్ శాసన సభ్యులు సంజీవరెడ్డి, ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ధరణి రికార్డులను భూభారతిలో నమోదు



చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ భూ భారతి చట్టంతో అసైన్మెంట్ కమిటీలు పునరుద్ధరణ చేశారని,గత ప్రభుత్వం భూ చట్టాల్లో ఎన్నో అక్రమాలు చేసిందని,భూ భారతి చట్టం కోసం దేశంలో ఎన్నో భూ చట్టాలు అధ్యయనం చేసి ఈ చట్టాన్ని రూపొందించారని, నారాయణఖేడ్ నియోజక వర్గంలో 32 కోట్ల రూపాయలు రుణ మాఫీ జరిగిందని, ఈ ప్రాంతానికి త్రాగునీటి అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ అని, సబ్సిడీపై చాలా వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేసిందన్నారు. నారాయణఖేడ్ ప్రాంతానికి వైద్య,విద్య వ్యవస్త చాలా బలోపేతం అయిందన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి,జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, ఆర్డీవో అశోక చక్రవర్తి, తహసీల్దార్ విష్ణు సాగర్, రెవెన్యూ అధికారులు, రైతులు, రైతు సంఘాలు, ప్రజలు ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో రేజింతల్‌లో రూ:5 లక్షలతో సీసీ రోడ్డు



న్యాల్‌కల్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు చొరవతో మండలంలోని రేజింతల్ గ్రామంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే నియోజకవర్గపు నిధులు రూ. 5 లక్షలతో గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆరుణ జ్యోతి స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి గాను విడుద లైన నిధులతో గ్రామంలోని 4వ వార్డులో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామానికి చెందిన అధికార, విపక్ష పార్టీల శ్రేణులు పూజలు చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో అధికార, విపక్ష పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, షేక్ హుస్సేన్, శ్రీనివాస్ రెడ్డి, షఫీయోదీన్, సిరాజుద్దీన్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టు కొమ్మలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తున్న పథకాలు, పగ్గడ్బందీగా ప్రతి సామాన్యునికి అందేలా కృషి చేయాలంటే కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలో పేతం చేసేందుకు వార్డు కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.గురువారం కాంగ్రెస్ నగర అధ్యక్షుడు ఎండి. సలీం ఆధ్వర్యంలో రెండవ వార్డులో ఏర్పాటు చేసిన కార్యకర్త ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీని పటిష్టం చేయాలని ప్రభుత్వ పతకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలాని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు సరాఫ్ నాగరాజు, కురువ సుధాకర్, మనోహర్గడ్ ప్రసాద్, వకీల్ సంతోష్ పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యం లో నశా ముక్తభారత్ అభియాన్, డ్రగ్స్ వాడకాన్ని నిషేధిస్తూ డ్రగ్స్ నిర్మూలనలో బాగంగా ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్ ను జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల సమాజంలో యువ శక్తి విచ్ఛిన్నం అవుతుంది అని డ్రగ్స్ మత్తులో దాడులు, నేరాలు పెరుగుతున్నాయి అని అన్నారు.ప్రజలు డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలి అని అన్నారు.యువత, విద్యార్థులు దేశ సంపద, దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్నది కావున విద్యార్థుల్లో, యువతలో మార్పు రావాలి అన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలో శక్తి తగ్గుతుంది అని మంచి భవిష్యత్తును కోల్పోతారు అదో వ్యసనంగా మారుతుందని తెలిపారు. వీటిని వినియోగించే వారికి సమాజంలో చెడ్డపేరు వస్తుంది అని అన్నారు.గంజాయి, కొకైన్, హెరాయిన్ లాంటి మాదకద్రవ్యాల వల్ల అన్ని కోల్పోతారు అన్నారు. ఇది మన దేశ యువ శక్తిని



నిర్వీర్యం చేస్తుంది అన్నారు. డ్రగ్స్ వినియోగం, రవాణా, సరఫరా చేయడం తీవ్రమైన నేరం అన్నారు. డ్రగ్స్ కు అలవాటు పడిన వారి గురించి సమాచారం ఇవ్వండి వీరికి కౌన్సిలింగ్ ఇస్తాము వీరిలో మార్పునకు కృషి చేస్తాము అని అన్నారు. నారాయణపేట జిల్లాలో డ్రగ్స్ లేకుండా నిర్మూలించడం మన అందరి బాధ్యత అన్నారు. అలాగే మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి నిర్మూలన కోసం సంయుక్తంగా ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ జయ, ఎఫ్ఆర్ఓ సాయి, వాలంటీర్స్ సంధ్య, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక

- జిల్లాలోనే రెండవ స్థానంలో బుద్దారం ప్రాథమిక పాఠశాల
- ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థుల తల్లిదండ్రులు



రేవల్లి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : గోపాల్‌పేట్ మండలంలోని బుద్ధారం ప్రభుత్వ పాఠశాల నుండి 17 మంది విద్యార్థులు గురుకుల పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయమని ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బుద్ధారం ప్రాథమిక పాఠశాలలో 2024-25 సంవత్సరంలో కొత్తగా బదిలీలో భాగంగా అందరూ మహిళ ఉపాధ్యాయులు వచ్చారు. ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలను తన సొంత ఇంటిలా, విద్యార్థులను తన బిడ్డలా చూసుకుంటూ విద్యార్థులకు చక్కటి బోధనను కల్పించారన్నారు. గురుకుల పాఠశాలకు విద్యార్థులకు ఎంపిక కావడానికి ఎన్నో రాత పరీక్షలు నిర్వహించారన్నారు. వారికి సరైన విద్యను అందించి ప్రభుత్వం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్షలో పాల్గొనేలా చేసి 17 మంది విద్యార్థులను ఎంపికయ్యేలా పాఠశాల ఉపాధ్యాయులు తోడ్పాటయ్యారని ఆయన అన్నారు. ఈ సంతోషంలో తమ పిల్లలకు చదువు చెప్పి గురుకులాలకు ఎంపిక చేసినందుకు గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల బృందానికి శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ విద్యా సంవత్సరంలో ఎక్కువ మంది విద్యార్థులు గురుకులాలకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. వనపర్తి జిల్లాలోనే గురుకులాల ఎంపికలో బుద్దారం ప్రాథమిక పాఠశాల రెండవస్థానం దక్కించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాజశ్రీ, అనిత, నాగలక్ష్మి, సునిత, యాదమ్మ, కృష్ణ, అంగన్వాడీ టీచర్లు ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి




గద్వాల్ రూరల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గం ప్రాంతంలో పర్యాటకులపై దాడి చేసి 27 మందిని చంపిన ఉగ్రవాదుల చర్యలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని దేశ ప్రజానీకం ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు ఉగ్రవాదుల చర్యలకు నిరసనగా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్ లోని ఈ దాడిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని మరి కొంతమందికి తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.పర్యాటకులపై జరిగిన ఉన్మాద చర్యలకు వ్యతిరేకంగా బాధిత కుటుంబాలకు అండగా దేశ ప్రజానీకం నిలబడాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని రకాలుగా సహాయం అందించాలని డిమాండ్ చేశారు.దేశంలో ఆర్మీలో రెండు లక్షల పైగా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి దేశ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని దేశ ప్రజలు ఐక్యతతో దుశ్చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రదాడి నిరసనగా న్యాయవాదుల విధుల బహిష్కరణ

నారాయణపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : కాశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పైశాచికంగా ఒక్కొక్క హిందువులపై దాడులు చేసి హత్య చేయదాన్ని నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా,సివిల్,మున్సిఫ్ కోర్టు ల న్యాయవాదులు విధులను బహిష్కరించారు.మృతులకు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.ఉగ్రదాడినీ పిరికి పంద చర్య గా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ పేర్కొన్నారు.హత్యా కాండను తీవ్రంగా ఖండించారు. మరీ మతం కనుక్కొని చంపడం భారతదేశంలోని ప్రతి పౌరుని హృదయం కలచివేసిందని అన్నారు.ఈ దుశ్చర్యను ప్రతి ఒక్కరూ ఖండించాలన్నారు. కొత్తగా పెళ్లి చేసు కుని కాశ్మీర్ అందచం దాలను తిలకించడానికి వెళ్లిన నూతన జంట లో భర్తను చంపి భార్యకు తీవ్ర క్షోభ ను మిగిల్చిన ఘటన దారుణమని



అన్నారు. ఇలా దాదాపు 30 మంది దాకా పర్యాటకులను మతం అడిగి మరి చంపిన ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం ప్రతీకార చర్య తప్పక తీసుకుంటుం దని పాకిస్తాన్‌కు తగిన బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. బాధితుల కుటుం బాలకు ప్రతి ఒక్కరూ అండగా నిల వాలనీ కోరారు.ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,కార్యదర్శి భీంరెడ్డి, కోశాధికారి ఆడెం శ్రీనివాసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## హజ్ యాత్ర వెళ్లే వారికి వ్యాక్సినేషన్

- ఎమ్మెల్యే డా.చిట్టెం. పర్ణికా రెడ్డి



నారాయణపేట జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : నారాయణపేట జిల్లా నుండి 33 మంది యత్రికులు పవిత్రమైన హజ్ మక్కా కు వెళ్తున్న వారి హజ్ యాత్ర విజయవంతం కావాలని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం పర్ణిక రెడ్డి ఆకాంక్షించారు.గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని శీల గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హజ్ యాత్రకు వెళ్తున్న వారికి ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఏర్పాటుచేసిన వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్.చిట్టెం. పర్ణిక రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి చెందడంతో పాటు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ పవిత్ర మక్కాలో ప్రత్యేక ప్రార్థనలు చేయాలని హజ్ యాత్రికులను కోరారు.తెలంగాణ నుండి వెళ్తున్న హజ్ యాత్రికులకు మక్కాలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే హజ్ యత్రికులకు శాలువా పూల మాలతో సన్మానించడం తో పాటు, ప్రభుత్వం తరఫున వ్యాక్సిన్ టీకా ను వేసి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి సలీం, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, తకి బాబా దర్గా పీఠాధిపతి గయాసుద్దీన్, జిల్లా హజ్ కమిటీ చైర్మన్ అమీరుద్దీన్, సభ్యులు ఏజాజ్, అబ్దుల్ రహమాన్,అజీమ్ రహమాన్ చాంద్ యూసఫ్ తాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్,వెంకటయ్య డి.ఎం.హెచ్.వో జయ చంద్ర మోహన్, డిప్యూటీ డి. ఎం. హెచ్. వో శైలజ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

- ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు

వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : వనపర్తి పట్టణంలోని నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారు. కట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడూతూ నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని యువకులతో చిన్నారులతో మాట్లాడారు.కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు. కిరణం దుకాణ్ దారులతో ముచటించారు. చిరువ్యాపారులతో



మాట్లాడుతూ నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో స్నేహపూర్వకంగా మెలగాలి

- నేటి నుండి కేసీఆర్ క్రికెట్ టోర్నమెంట్
- ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : స్నేహపూర్వకంగా క్రీడలు నిర్వహించాలని ఆందోళన ఎమ్మెల్యే చంటి కాంతి కిరణ్ పేర్కొన్నారు. గురువారం మునిపల్లి మండలంలోని పెద్ద గోపులారం గ్రామంలో కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి క్రాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. క్రీడా పోటీలలో పాల్గొనే క్రీడాకారులు స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ స్పాన్సర్ సీనియర్ హైకోర్టు అడ్వకేట్, బిఆర్ఎస్ పార్టీ మునిపల్లి మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్ సమక్షంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పేరుతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు వచ్చే క్రీడాకారులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేసి క్రికెట్ టోర్నమెంట్ ను



విజయవంతం చెయ్యాలని నిర్వాహకులకు చూచించారు.

**విన్నర్‌కు రూ. 50 వేలు, రన్నర్‌కు రూ.30 వేలు**

కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ లో విన్నర్ కు రూ. 50 వెలు ట్రోఫీ, రన్నర్ కు రూ. 30 వెలు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.15 వందలు, ట్రోపి బెస్ట్ బ్యాట్స్మెన్, బెస్ట్ బౌలర్, బెస్ట్ కీపర్ అవార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మ్యాచ్ 10 ఓవర్లు 3 ఓవర్లు పవర్ ప్లే ఉంటుందన్నారు. గ్రామస్థాయి క్రీడాకారులకే అవకాశం ఉంటుందని బయటవారిని అనుమతించబడదని తెలిపారు. ఎంపైర్ నిర్ణయమే తుది నిర్ణయం అని తెలిపారు. క్రీడాకారులు సమయనం పాటించి నిర్వాహకలకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్,మాజీ ఎంపీపీ చంద్రయ్య,యువత అధ్యక్షులు ఆనంద్ రావు, నాయకులు భాగయ్య, చిన్న అంజయ్య, నన్నూపటేల్, విట్టల్, మహేందర్, ప్రభు,రాజు,నర్సింహాలు, బేగరి రాజు, ఆంజనేయులు నిర్వాహకులు బేగరి రాజు అంజి రవీందర్ శివరాజ్ శేఖర్ రాజు మల్లేష్ ప్రదీప్ పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్

సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) : గురువారం మనూరు మండలం బోరంచ గ్రామంలోని నల్ల పోచమ్మ దేవాలయాన్ని కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎమ్మెల్యే సంజీవ రెడ్డి కలిసి దర్శించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు కలెక్టర్, ఎమ్మెల్యేను పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక



పూజలు నిర్వహించిన అనంతరం అమ్మవారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు కోసమే భూ భారతి చట్టం

**భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి):**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నూతన భూ భారతి – ఆర్ఓఆర్ చట్టం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లాలోని నిజాంపేట మండల కేంద్రం రైతు వేదికలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి – ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ రమ్యశ్రీ, ఎంపీడీవో రాజిరెడ్డి , ఎంపీఓ ప్రవీణ్, మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంలోని సెక్షన్లు, వాటి వివరాలను రైతులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ మేరకు ప్రజలు అడిగిన పలు సమస్యలను కలెక్టర్ రాహుల్ రాజ్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. భూ భారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందన్నారు. రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించిన రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి నిపుణుల కమిటీతో వివిధ రాష్ట్రాల్లో అధ్యయనం చేసి, పటిష్టమైన చట్టాన్ని రూపొందించి, అమల్లోకి తెచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని, ఇప్పుడు ఈ భూ భారతి చట్టం ద్వారా అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. భూ సమస్యలపై రైతులు మీ-సేవాలో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ధరణిలో అప్పీల్ చేయడానికి అవకాశం లేదని, సివిల్ కోర్టుకు వెళ్లాలని, ఈ భూ భారతి చట్టంలో తహసీల్దార్ నుంచి ఆర్డీఓ, ఆర్డీఓ నుంచి కలెక్టర్, కలెక్టర్ నుంచి ల్యాండ్ ట్రిబ్యునల్ కు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారన్నారు. ఈ చట్టం ద్వారా రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని పేర్కొన్నా రు. ఈ నెల 29వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా భూ భారతి అవగాహన సదస్సులను పూర్తిచేసుకుంటామని, మే 1న జిల్లాలోని ఒక మండలంలో పైలట్ ప్రాజెక్టు కింద ప్రారంభించుకుంటామని, జూన్ మొదటి వారంలో ఈ భూ భారతి చట్టం జిల్లా మొత్తం అమల్లోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామ సభలు నిర్వహించి, రైతుల నుంచి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సదస్సులో ఇతర సంబంధిత అధికారులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, అధిక సంఖ్యలో రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

**వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**

యాసంగి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు రాకుండా ధాన్యాన్ని కొనుగోలు ప్రక్రియ చేపట్టాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే చెల్లింపులు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 184 కొనుగోలు కేంద్రాలకు గాను 179 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 22 వేల 624 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరుతో కోతలు లేకుండా కొనుగోలు చేయు విధంగా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు నీడ కొరకు షామియానా, తాగునీరు, ప్యాడి క్లీనర్, మాయిశ్చర్స్, తూకపు యంత్రాలు, టార్పాలిన్లు, వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. సన్నరకం, దొడ్డు రకం ధాన్యం విడి విడిగా కొనుగోలు చేసేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలన్నారు. మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, డిసిఎస్ఓ కిష్టయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు 80 కంపెనీల ప్రతినిధులు

**15వేల పైబడి నిరుద్యోగులు వచ్చే అవకాశం**

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఈ నెల 27న నిర్వహించే జాబ్ మేళాను సక్సెస్ చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ ప్రాంగణంలో గురువారం వివిధ శాఖల అధికారులతో జాబ్ మేళా నిర్వహణపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి సుమారు పదిహేను వేల మంది నిరుద్యోగ యువత జాబ్ మేళాకు హాజరయ్యే అవకాశాలు ఉన్నాయని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వివిధ శాఖల జిల్లా అధికారులకు ఈ సందర్భంగా కీలక సూచనలు చేశారు. ఇప్పటి వరకు ఆన్లైన్ ద్వారా 7,624 మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామాల నుండి జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి రవాణా సౌకర్యం ఏర్పాటుతో పాటు మంచి నీరు, మజ్జిగ, అల్పాహారం తదితర ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. జాబ్ మేళా నిర్వహించే ప్రాంగణంలో మంచినీరు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని సింగరేణి జీఎంకు సూచించారు. ఎందరో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు తమ సొంత కార్యక్రమంగా భావించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉపాధి లభించక చదువుకున్న యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి బానిసలుగా మారుతున్నారని, వారిని సన్మార్గంలో నడిపించాల్సిన భాధ్యత మనందరిపై ఉందని, యువత ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం అవుతారని సూచించారు. వేసవి దృష్ట్యా అత్యవసర మందులు,
ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ప్రధాన ఆసుపత్రిలో అత్యవసర బెడ్లు అందుబాటులో ఉంచాలని వైద్యాధికారులకి సూచించారు. కొంతమంది ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారి కోసం అదే రోజు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. అందుకు కంపెనీల వారీగా ఖాళీలను తెలిపే
విధంగా పెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. టాస్క్ కంపెనీ ప్రతినిధులు ఒకరోజు ముందుగానే హైదరాబాద్ నుండి భూపాలపల్లికి వచ్చే అవకాశం ఉన్నందున సింగరేణి, జెన్కో అధికారులు వారికి వసతితో పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు.

# పహాల్గం ఘటనకు నిరసనగా ముస్లింల ర్యాలీ



**ఖానాపూర్ (జనం సాక్షి) :**

ఇటీవల జమ్మూకాశ్మీర్ లోని పహాల్గం లో పర్యాటకులపై జరిగిన నరమేధానికి నిరసనగా పట్టణంలోని ముస్లింల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. గురువారం సాయంత్రం ఏడున్నర గంటల ప్రాంతంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుండి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం నశించాలి, భారత్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ తెలంగాణ తల్లి చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు ముస్లిం నాయకులు మాట్లాడారు. పర్యాటకులపై ఉగ్రదాడి అవమానకరమైన చర్య అని కారకులను ఉపేక్షించే ప్రసక్తే లేదని ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజీద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఖలీల్ లతోపాటు నాయకులు షేక్ హైమద్, షబ్బీర్ పాషా, డాక్టర్ కేహెచ్ ఖాన్, నసీర్, సలీం, మెహరాజ్, వాహబ్ లతోపాటు పలువురు ముస్లింలు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాల పనుల్లో జాప్యం జరగొద్దు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**



సరస్వతి పుష్కరాల పనుల్లో ఎలాంటి జాప్యం జరగొద్దని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం సరస్వతి పుష్కర పనుల ప్రత్యేక పర్యవేక్షణ అధికారులు, తహశీల్దార్, ఎంపిడిఓ లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కర పనులకు చాలా ప్రాధాన్యత ఇవ్వాలని పర్యవేక్షణ చేయలేక పోతే జిల్లా విడిచి వెళ్లాలని, జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటామని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రతి పనులు పర్యవేక్షణకు ఒక్కో జిల్లా అధికారికి పర్యవేక్షణ అధికారులుగా నియమించామని, ప్రతి రోజు పనులు పర్యవేక్షణ చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయు విధంగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ రహిత పుష్కరాలు చేయడం మన లక్ష్యమని పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల న్నారు. అవగాహనకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యర్థాల నిర్వహ ణకు ఇన్సినినేటర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల దోపిడీని నిరసిస్తూ రాస్తారోకో

## నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో చీనూర్ గ్రామ రైతుల ఆందోళన



**నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం తూకంలో తరుగు పేరిట రైస్ మిల్లర్లు దోపిడీకి పాల్పడుతున్నారని, రైస్ మిల్లర్ల దోపిడీని నిరసిస్తూ కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని చీనూర్ గ్రామ రైతులు గురువారం ఉదయం మండల కేంద్రంలోని రాం ప్రతాప్ థియేటర్ సమీపంలో బోధన్–హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యం దిగుబడిరాక రైతులు తీవ్రంగా నష్టపోతుంటే వరి ధాన్యం తూకంలో అధిక తరుగును తీస్తూ, ఒక్కో లారీ లోడులో 8 నుండి 11 క్వింటాళ్ల వరకు ధాన్యం తరుగు కింద తీసి వేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఏ గ్రామంలో కూడా ఇలా తరుగు పేరిట మోసం చేయడంలేదని కేవలం చీనూరు గ్రామంలోనే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పాలకవర్గం, అధికారులు, రైస్ మిల్లర్లు కుమ్మక్కై వరి ధాన్యం తూకంలో మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ రాస్తారోకో చేపట్టారు. ఘటన స్థలానికి ఎల్లారెడ్డి సిఐ సతీష్ కుమార్, నాగిరెడ్డిపేట ఎస్సై మల్లారెడ్డిలు చేరుకొని రైతులను సముదాయించి రాస్తారోకోను విరమింపజేసే ప్రయత్నం చేశారు. అనంతరం మాల్తుమ్మెద సొసైటీ చైర్మన్ దుందిగళ్ళ నర్సింలు, రెవెన్యూ అధికారులు చేరుకొని రైతులను సముదాయించి ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి లోపాలు లేకుండా, సమస్యను జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ కార్యక్రమంలో చీనూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో చేపట్టాలి

**మంథని (జనంసాక్షి) :**



వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణ పనులను సకాలంలో చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు.
గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో జాతీయ రహదారి నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. వరంగల్ మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణం పనులు సకాలంలో చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు పూర్తి చేశామని, పెండింగ్ చెలింపులు ఎక్కడైనా ఉంటే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం మంథనిలో నూతనంగా 50 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ఎంపిక చేసిన స్థలంలో ఉన్న పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయము, ఇతర కార్యాలయాలు, అనువైన చోటికి తరలించే పనులను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణానికి భూమి త్వరగా అందించాలని అధికారులకు తెలిపారు. పాత డీఈ ఇరిగేషన్ కార్యాలయాన్ని మరో చోటుకి తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి



**చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి**

**మొయినాబాద్ల జనంసాక్షి ఏప్రిల్ 24 :**

విద్యాపట్టాలు అందరూ పొందగలుగుతారు విద్యా పట్టాలతో పాటు సమాజ సేవలో పాలుపంచుకున్నప్పుడే వారికి గుర్తింపు లభిస్తుందని చైతన్య డిమ్ టూబీ యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. హిమాయత్నగర్ పరిధిలోని చైతన్య డిమ్డ్ టూబీ యూనివర్సిటీ ఫార్మసి విభాగంలో సాయిలక్ష్మీ పల్లా వీహెచ్ఎ పట్టా పొందారు. ఈ సందర్భంగా పిహెచ్ఎలో డిజైన్ సిందాసిస్ అండ్ పాసిబుల్ బయాలజికల్ ఎవల్యూషన్ ఆఫ్ నోవెల్ 1.4 బెంజోకన్జంక్షన్ అనే అంశంపై సమర్పించిన పరిశోధన పత్రానికి సాయిలక్ష్మీ పల్లాకు వీహెచ్ఎ లభించింది. ప్రొఫెసర్ పులిగుల్ల శంకరయ్య పర్యవేక్షణలో సాయిలక్ష్మీ పల్లా పరిశోధన చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ పురుషోత్తంరెడ్డి చేతుల మీదుగా ఆమెకు బుధవారం విహెచ్ పట్టా కార్యక్రమాన్ని నిర్వహించి అందజేశారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ ఫార్మసి విభాగంలో దేశానికి సేవ చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పట్టాలు పొందడం ఎంతో అవసరం ఉన్నా సమాజ సేవ కోసం కృషి చేయడం అంతే అవసరమన్నారు. దేశానికి పరిశోధనలు ఎంతో కీలకమైనవని మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీతో పరిశోధనలు నిర్వహించి సమాజానికి ఉపయోగపడేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్ డైరెక్టర్ సువర్ణదేవి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సాత్వికరెడ్డి,
వైస్ ఛాన్సలర్ శంకర్ లింగం, రిజిస్టార్ రవీందర్, రిసర్చ్ డీన్ ఆచార్య కిష్టఫర్, రాజేందర్రెడ్డి, జగదీష్కుమార్, శంకరయ్య, కుమారస్వామి, పబ్లిక్ రిలేషన్ అధికారి గాదె రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలకు మే నెల సెలవులు ఇవ్వాలి



సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట అంగన్వాడిల ఆందోళన

**మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

అంగన్వాడీ టీచర్స్ , హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడి ఉద్యోగులకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు .మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సూపరిండెంట్, ఐసిడిఎస్ పిడి కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ కు వేర్వేరుగా వినతిపత్రలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ (సిఐటియు) అధ్యక్షురాలు భానుమతి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠాశాల కు వేసవి సెలవులు ప్రకటించింది. కానీ అంగన్వాడి కేంద్రాలకు మాత్రం వేసవి సెలవులు ఇంకా ప్రకటించలేదు. మరి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు ఐదు సంవత్సరాలు లోపు ఉన్నవాళ్లు. ఇప్పటికే జిల్లాలో రాష్ట్రంలో ఎండ తీవ్రతను తట్టుకోలేక చాలామంది చనిపోతున్నారు.
ఇంత ఎండలో అంగన్వాడి కేంద్రాలకు పిల్లలను వారి తల్లిదండ్రులు ఎండలకు భయపడి సరిగ్గా పంపించడం లేదు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్వాడీ కేంద్రాలకు ఏప్రిల్ 15 నుంచి మే 15 వరకు వేసవి సెలవులు కూడా ఇచ్చింది. కాబట్టి అంగన్వాడి కేంద్రాల పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి సెలవులు మంజూరు చేయాలి. లేకుంటే ఆందోళనలు చేస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో దాసరి రాజేశ్వరి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు, సవిత విరోనిక అనురాధ పద్మ ప్రవీణ శారద సువర్ణ సుగుణ ,చిందం వెంకన్న, పళ్ళికొండ శేఖర్ జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పొంగులేటి పీఏ పేరుతో మోసం

**హైదరాబాద్‌లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు**

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీఏ అని చెప్పుకుంటూ ఇద్దరు వ్యక్తులు మోసాలకు తెగబడ్డారు. రాష్ట్రంలోని వివిధ ఆఫీసులు, పోలీసు అధికారులకు కాల్ చేసి తమకు అనుకూలంగా పనిచేయాలని ఒత్తిడి తీసుకొచ్చారు. అయితే వీరి తీరుపై అనుమానం వచ్చి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డీపీవో పేరాల నరేశ్‌ను అధికారులు సంప్రదించడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ క్రమంలో పేరాల నరేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను హైదరాబాద్ నాగోల్ పోలీసులు అరెస్టుచేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన మాచ సురేశ్ (30) హైదరాబాద్‌లోని నాగోల్ వెంకటరెడ్డి నగర్ కాలనీలో నివాసం ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా 9030931213 మొబైల్ నంబర్ నుంచి పలువురు అధికారులకు కాల్ చేసి తనను తాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీఏనని పరిచయం చేసుకున్నాడు. తనకు కొన్ని పనులు చేసి పెట్టాలని కోరాడు. గత నెల 29న చౌటుప్పల్ సీఐకి ఫోన్ చేసి అనుమానాస్పదంగా మృతి చెందిన ఓ మహిళ పోస్టుమార్టం రిపోర్టు కావాలని కోరారు. నార్సింగి సీఐకి ఫోన్ చేసి సివిల్ కేసులో తమ వారికి అనుకూలంగా పనిచేయాలని అడిగాడు. సికింద్రాబాద్ రీజియన్ జేబీఎస్ పర్సనల్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి ఓ డ్రైవర్ ట్రాన్స్‌ఫర్ విషయాన్ని డీల్ చేశాడు. అలాగే ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐకి ఫోన్ చేసి గంజాయి కేసులో పట్టుబడిన వాహనాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ సీటు విషయంలో జాహ్నవి డిగ్రీ కాలేజీ యాజమాన్యానికి, యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు ఫోన్‌చేసి 10 లక్షల పర్సనల్ లోన్ మంజూరు చేయాలన్నాడు.

# ప్రజాపాలనలో ప్రజలు మెచ్చే విధంగా భూ భారతి చట్టం

**• దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి**



**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ప్రజా పాలనలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజలకు నచ్చే భూ భారతి ఆర్. ఒ.ఆర్ చట్టం తీసుకురావడం జరిగిందని దేవరకద్ర శాసన సభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మండలంలోని బి.పి.ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్, మదనపూర్ మండలంలోని రైతు వేదికలో భూ భారతి కొత్త ఆర్.ఒ.ఆర్ చట్టం 2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ధరణి అంటేనే దరిద్రమనీ అలాంటి మహమ్మారిని కోట్ల మంది రైతులపై రుద్ది ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ధరణి వల్ల రైతులకు మేలు జరగకపోగా అనేక సమస్యలకు గురిచేశారని తెలిపారు. ధరణి చట్టం ఒక్క కల్వకుంట్ల కుటుంబానికి మాత్రమే ఉపయోగపడ్డదనీ, రైతుకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి అధికారులు చేతుల్లో ఏమి లేకుండేదని తెలిపారు. అందుకే గతంలో ఏ అధికారి రైతులకు న్యాయం చేయలేకపోయాడన్నారు. హైదరాబాద్ సిసిఎల్‌లో ఎన్నో లక్షల ఎకరాల భూ సమస్యలకు పరిష్కారం దొరకలేదు. ఏదైనా చట్టాన్ని తీసుకురావాలంటే మేధావుల సలహాలు సూచనలు తీసుకోవాల్సి ఉంటుందని అందుకే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో పడేసి రైతులు, కలెక్టర్లు, మేధావులతో సలహాలు సూచనలు తీసుకొని భూ భారతి ఆర్. ఒ.ఆర్ చట్టాన్ని తీసుకువచ్చినట్లు తెలియజేశారు. చట్టాలు అమలు కావాలంటే వాటికి నియమనిబంధనలు అవసరమని, ధరణి చట్టానికి నియమ నిబంధనలు రూపొందించలేదన్నారు. టెనెన్సి యాక్ట్‌కు సంబంధించి ధరణి చట్టంలో ఎక్కడ రాయబడలేదన్నారు. చాలామంది అమాయక రైతుల భూములను నిషేధిత జాబితాలో పెట్టి వారి కన్నీటికి కారణమయ్యారనీ గత ప్రభుత్వాన్ని విమర్శించారు. జూన్ నెల నుండి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని, ధరణి వల్ల వచ్చిన సమస్యలను అక్కడే పరిష్కరిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో మరో వందేళ ఎలాంటి ఇబ్బంది కలగకుండా భూభారతి చట్టాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. భూ భారతి చట్టం గురించి అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం ప్రజలకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. కొత్తకోట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మదనపూర్ తహసీల్దార్ అబ్రహాం లింకన్, కొత్తకోట మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

# కుమ్మరికుంట చెరువును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా...

**• రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ ప్రశాంత్ హిల్స్ కాలనీ పరిధి కుమ్మరి కుంట చెరువు సుందరీకరణను సమగ్రంగా చేపట్టి ఆదర్శవంతమైన చెరువుగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు చెరువు పరిరక్షణకై ప్రశాంతి హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన నూతన గేటును గురువారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఇందులో భాగంగా ఓ మొక్కను నాటారు. అనంతరం మాట్లాడుతూ ప్రశాంత్ హిల్స్ కాలనీవాసుల కృషి స్ఫూర్తిదాయకమని, చెరువుల సంరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణకై వీరి ఆరాటం అభినందనీయమన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలో భూగర్భ జలాల సమృద్ధికి దోహదపడే 64 చెరువుల పరిరక్షణకు తాను కృతనిశ్చయంతో ఉన్నానని, అన్ని రంగాలలో సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న కుమ్మరికుంట చెరువును శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అరికెపూడి గాంధీ స్పష్టం చేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధి ప్రశాంత్ హిల్స్ కాలనీ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేలా... పచ్చదనం ఉట్టిపడేలా, పూదోటలతో ఎంతో సుందర రమణీయంగా కుమ్మరికుంట చెరువును తీర్చిదిద్దడమే తన ముందున్న లక్ష్యమని అరికెపూడి గాంధీ అన్నారు. కుమ్మరికుంట చెరువు సుందరీకరణ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయనున్నట్లు ఆయన వివరించారు. చెరువు సుందరీకరణ పనులు పూర్తయితే చెరువు దశ దిశ మారనుందని, చెరువు భూమి అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించే బాధ్యతను ఎటు ప్రశాంత్ హిల్స్ కాలనీ ప్రజలతో కలిసి తాను స్వయంగా తీసుకోవడం జరిగిందన్నారు. కుమ్మరికుంట చెరువు సుందరీకరణ పనులను చేపట్టడానికి సహకరించటం ద్వారా తిరిగి పూర్వవైభవాన్ని సంతరింపజేసుకునేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. సామాజిక సేవలో కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంఘాలు ముందుకు వస్తే శేరిలింగంపల్లిని మరింతగా ప్రగతి పథంవైపు మళ్ళిస్తానని అరికపూడి ధీమాను వ్యక్తం చేశారు. చెరువు సుందరీ కరణ క్రమంలో చెరువు కట్టలు మరింత దృఢంగా నిర్మించడానికి నేటిపారుదల శాఖ అధికారులు పకడ్బందీ వ్యూహంతో వ్యవహరించాలని, కుమ్మరికుంట చెరువులోకి మురుగునీటిని రాకుండా నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. చెరువు చుట్టూ భూగర్భ డ్రైనేజీ మురుగునీటి కాలువను నిర్మించాల్సిన అవసరం ఉందని, ఓవైపు మురుగునీరు, అనారోగ్య సమస్య సమసిపోయి ఆహ్లాదకరమైన చెరువుతోపాటు మార్నింగ్ వాక్ ట్రాక్, ఇతర ఆరోగ్య ప్రదాత కార్యక్రమాలు అందుబాటులోకి వస్తాయని అరికెపూడి భరోసాను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగదీష్, శేఖర్ రెడ్డి, ప్రభాకర్, రాజు, పద్మ, అమర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌ను కలిసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఝాన్సీ రెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజను గురువారం హైదరాబాద్ లో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీరెడ్డి తో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్నట్లు మీనాక్షి నటరాజన్ కు వివరించారు. పార్టీ నిర్మాణం కోసం, నియోజవర్గంలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి కూడా నటరాజన్ కు ప్రస్తావించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను గెలుచుకునే విధంగా పని చేయాలని మీనాక్షి నటరాజ్ వారికి సూచించారు, ఇద్దరం కష్టపడి అన్ని స్థానాలను గెలిపించుకుంటామని వివరించారు.


# మామిడి పండ్ల మార్కెట్‌ను వినియోగించుకోవాలి

**• జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ఖమ్మం, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** గురువారం ఖమ్మం నగరం రోటరీ నగర్ లో గల వీధి వ్యాపారుల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మామిడి పండ్ల మార్కెట్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం నగరం రోటరీ నగర్ లోని వీధి వ్యాపారుల ప్రాంగణంలో 30 పైగా స్టాళ్లతో మామిడి పండ్ల మార్కెట్ ను నూతనంగా ఏర్పాటు చేసుకున్నామని, మొదటి రోజున మూడు స్టాల్ లలో రైతులు పండ్ల అమ్మకం చేపట్టారని, విస్తృత ప్రచారం కల్పించి రైతులు ఎక్కువ సంఖ్యలో విచ్చేసి మొత్తం స్టాల్‌లు నిండుగా పండ్ల వ్యాపారం జరిగేలా చూడాలని తెలిపారు. ఖమ్మం పరిసర మండలాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి మామిడి రైతులు ఇక్కడికి విచ్చేసి పండ్లు విక్రయిస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడే విధంగా మార్కెట్ అందుబాటులోకి వచ్చిందని, దళారులు లేకపోవడంతో రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని, వినియోగదారులకు సహజ సిద్ధంగా పండించిన కార్బైడ్ రహిత మామిడి పండ్లు అందేలా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. మామిడి పండ్ల మార్కెట్ మాత్రమే కాకుండా మామిడి సీజన్ ముగిసిన తర్వాత వివిధ సీజన్లలో వచ్చే ప్రత్యేకమైన పండ్లు జామ, సీతాఫలం, బొప్పాయి వంటివి రైతులు నేరుగా వచ్చి ఇక్కడ విక్రయించేలా చూడాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వ్యాపారులకు పండ్ల కవర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఎ అలీమ్, స్థానిక కార్పొరేటర్ నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ ఆలయ ఉప ప్రధాన అర్చకుడు సస్పెన్షన్



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** అల్లంపూర్ జోగులాంబ దేవి 5వ శక్తి పీఠంలో బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయ ఉప ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మ తన విధులలో నిర్లక్ష్యం,పలు అక్రమాలకు పాల్పడినట్లు వాటిపై విచారణ చేపట్టి దేవాదాయ శాఖ అతనినీ సస్పెన్షన్ చేస్తున్నట్లు ఈ సస్పెన్షన్ తక్షణం అమల్లోకి వస్తుందని క్రమశిక్షణ చర్యలు ఆరోపణలు నిర్ధారణ అయ్యాయని ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. ఆనంద్ శర్మ జిల్లాను వదిలి వెళ్లకూడదని ఆంక్షలు విధించారు దేవాలయానికి సంబంధించిన ఆభరణాలు,వస్తువులు ఆలయానికి అప్పగించాలని ఆదేశించారు. మిగిలిన ఆరోపణలపై విచారణ కొనసాగుతుందని దేవాదాయ ప్రకటన ఆలయ ప్రతిష్టకు భంగం కలిగించేలా,అక్రమాలకు ఆనంద్ శర్మ పాల్పడ్డారని ఈ నేపద్యంలో సస్పెండ్ చేసినట్టు తెలియజేశారు.

# అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు

**• ఏసీపీ శ్రీనివాస్**



**ఖైరతాబాద్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఏసిపి శ్రీనివాస్ అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన అక్రమభవనాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. గురువారం జిహెచ్ఎంసి ఖైరతాబాద్ జోన్ సర్కిల్–18 పరిధిలోని బంజారహిల్స్ రోడ్ నెంబర్ 11లో దీపక్ గుప్తా అనే భవన నిర్మాణదారుడు అనుమతులకు విరు ద్ధంగా నిర్మించిన అదనపు అంతస్థులను తొలిగించారు. జిహెచ్ఎంసి నుంచి సిల్ట్ ప్లస్ రెండు అంతస్తుల అనుమతులని తీసుకోని మరో నాలుగు అంతస్థులను నిర్మించాడు. అక్రమంగా భవనాన్ని నిర్మించాడని స్థానిక వ్యక్తి జిహెచ్ఎంసి అధికారులకు పిర్యాదు చెయ్యడంతో అధికారులు ఇంటి యాజమానికి మూడు సార్లు నోటీసులు ఇచ్చారు. ఇవేమి పట్టించుకొంటా నిర్మాణదారుడు ఏదేచ్ఛగా అదనపు అంతస్థులను నిర్మించాడు. దింతో టౌన్ ప్లానింగ్ అధికారులు కోర్ట్ అనుమతితో సర్కిల్–18 ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూల్చి వేశారు. ఈ కూల్చివేతల్లో సెక్షన్ ఆఫిసర్ సుధాకర్, సిబ్బంది తదితరులు ఉన్నారు. నిర్మాణల పై పలు పిర్యాదలు వచ్చాయని, పలువురికి నోటీసులు జరిచేశామని చెప్పారు. త్వరలో మరిన్ని అక్రమ నిర్మాణలను కూల్చి వేస్తామని తెలిపారు.

## బ్లాక్‌మెయిల్, దోపిడిలకు పాల్పడుతున్న యూట్యూబ్ జర్నలిస్టు అరెస్ట్



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** బ్లాక్ మెయిల్, దోపిడీలకు పాల్పడుతున్న యూట్యూబ్ జర్నలిస్టును రాజేంద్రనగర్ పోలీసుల అరెస్టు చేశారు. రాజేంద్రనగర్ డిసిపి చింతమనేని శ్రీనివాస్ తెలిపిన ప్రకారం 22-04-2025న, ప్రజా వాయిస్' న్యూస్ ఛానెల్ కు చెందిన యూట్యూబ్ జర్నలిస్టుగా చెప్పుకునే మేనం శ్యామ్ సుందర్ బ్లాక్ మెయిల్ చేసి దోపిడీకి పాల్పడుతున్నారని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో తనపై పరువు నష్టం కలిగించే కంటెంట్‌ను విడుదల చేస్తానని బెదిరించి శ్యామ్ రూ. 5 కోట్లు డిమాండ్ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారని, శ్యామ్, నిరుపా అనిల్ కుమార్ దాదానియాతో కలిసి కుట్ర పన్ని, ఎమ్మెల్యేపై కల్పిత ఆరోపణలు చేసి డబ్బు వసూలు చేసేందుకు ప్రయత్నించాడు. ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేందుకు రికార్డు చేసిన మహిళా ఇంటర్వ్యూను బయటపెడతానని నిందితులు బెదిరించారు. 23-04-2025న, నేరం ఒప్పుకోవడంతో శ్యామ్‌ని అరెస్టు చేశారు. నేరానికి ఉపయోగించిన ల్యాప్‌టాప్‌లు, డెస్క్‌టాప్‌లు, మొబైల్ ఫోన్, వాహనం వంటి పరికరాలను స్వాధీనం చేసుకుని,పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# చెక్‌బౌన్స్ కేసులను రాజీ పద్ధతుల్లో పరిష్కరించుకోవాలి

**• జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి**



**నిర్మల్ రూరల్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** చెక్ బౌన్స్ కేసులను రాజీ పద్ధతులలో పరిష్కరించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీవాణి తెలిపారు. గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి బ్యాంకు అధికారులతో చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకులు చిట్ ఫండ్స్ లలో నమోదై,పెండింగ్ లో ఉన్న చెక్ బౌన్స్ కేసులను పరస్పర రాజీ మార్గాన పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్,జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్,బ్యాంకు అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం ఇన్‌స్పెక్టర్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** సమగ్ర శిక్ష విద్యాశాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రతి సంవత్సరం మూడు రోజులు టర్మినేషన్ చేసి యధావిధిగా విధులు చేర్చుకోవడం జరుగుతుంది. అయితే సందర్బంగా జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఈ వ్యవస్థ లో పాఠశాల స్థాయిలో పనిచేస్తున్న పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ కి రెండు నెలల వేతనం లేకుండా తిరిగి జూన్ మాసంలో విధుల్లో చేర్చుకుంటారు. కేవలం 10 నెలల జీతాలు ఇస్తున్నారు వీరికి అందరిలాగా 12 నెలలు జీతాలు ఇవ్వాలని సమ్మె ఒప్పందం లో ప్రభుత్వం హామీ ఇచ్చిన ఈ రోజు విద్యా శాఖ అధికారులు పి టి ఐ లని రి ఎంగేజ్ చెయ్యకపోవడం తో వారి కుటుంబం పరిస్థితి ఏంటి అని ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని డిమాండ్ చేశారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు వ్యాయమ విద్యా, కళ విద్యా, పని విద్య అందిస్తూ కనీస వేతనం లేకుండా పని చేస్తున్నారు, వెట్టి చాకిరి చేయిస్తున్న ప్రభుత్వం వెంటనే వీరిని కూడా విధుల్లో కి తీసుకోవాలి. ప్రజా పాలన లో చిరు ఉద్యోగుకు న్యాయం చెయ్యాలి. నాలుగు క్రితం సమగ్ర శిక్ష లో పనిచేస్తున్న అందరూ ఉద్యోగులు ఈ టర్మినేషన్ విధానాన్ని ఎత్తివేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని పే స్కేల్ అమలు చేస్తూ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం చర్చలు జరిపి ఇప్పటికి కూడా తమ సమస్యలు అలాగే వున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.

# భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే భూభారతి చట్టం



**తుంగతుర్తి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పటిష్టంగా రూపొందించిన భూభారతి చట్టంతో రైతుల యొక్క భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై కలెక్టర్ తో కలిసి ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. గతంలో రైతుల భూ సమస్యల కోసం ఏర్పాటుచేసిన ధరణి పూర్తిగా అవకతవకలతో కూడుకొని ఉందని భూభారతి చట్టంతో ధరణి దరిద్రం పోయిందన్నారు ధరణిలో పరిష్కరించలేని సమస్యలు ఉన్నాయని అట్టి సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ లేదా కోర్టుల ద్వారా పరిష్కరించే విధంగా ఉండేదని అన్నారు. ఇప్పుడు భూభారతి చట్టంతో అధికార వికేంద్రీకరణ జరిగి తద్వారా సమస్యను బట్టి తాసిల్దార్ ఆర్డీవో కలెక్టర్ స్థాయిలో పరిష్కారం కానున్నట్లు తెలిపారు. 2014 ముందు సాదా కాగితం వైట్ పేపర్ పై భూమి కొనుగోలు చేసి 12 సంవత్సరాలుగా సాగు చేస్తున్నవారు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పట్టాదార్ పాస్ పుస్తకం లో అప్డేట్ చేస్తామన్నారు. భూభారతితో ధరణి దరిద్రం పోయిందని,రైతు సమస్యల శాశ్వత పరిష్కారం కోసమే ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా గతంలో ఉన్న భూ సమస్యలకు ఒక శాశ్వత పరిష్కార మార్గం ఏర్పడుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం సరైన ప్రణాళికతో భూ భారతి చట్టాన్ని తీసువచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వేణుమాధవ్ మండల వ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ,ఎంపీడీవో శేషు కుమార్,తాసిల్దార్ దయానందం,డిప్యూటీ తాసిల్దార్ కంట్లమయ్య గౌడ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,రవీందర్ రెడ్డి ఏ ఈ ఓ లు సాయి శ్రీజన,మహిత,జ్యోత్స్న మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ పట్టణ అధ్యక్షులు రాంబాబు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**• జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి**



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** డ్రగ్స్ పోరు యాత్రలో భాగంగా 4వ రోజు కొప్పూరు విశ్వనాథ కాలనీ,భీమదేవరపల్లి, ముత్తారం, కొత్తపెల్లి, గ్రామాలలో పెద్ద ఎత్తున మహిళల చైతన్య ర్యాలీలు నిర్వహించారు. ఈ యాత్రలో హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఇంటి మనుగడకు మహిళల పాత్ర ఎంత ముఖ్యమో గ్రామాల సమగ్ర అభివృద్ధికి పాటుపడవలసినదిగా మహిళా సంఘాలు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఇల్లు అభివృద్ధికి గ్రామాభివృద్ధికి మద్యం, బెల్ట్ షాపులు అపశకనాలుగా అడ్డుపడుతుంటే వాటికి తోడు డ్రగ్స్ మహమ్మారి గ్రామాల్లోకి విస్తరించి చదువుకునే విద్యార్థులతో మొదలుకొని ఉద్యోగాలు చేసుకొనేటువంటి యువత వరకు విస్తరించి బానిసలుగా మార్చి తల్లిదండ్రులకు ఇటు సమాజానికి విధ్వంసకర శక్తులుగా తయారుచేస్తున్నది అన్నారు. కడుపునిండా కనిపెంచిన తల్లిదండ్రులు,పిల్లలకు జ్ఞాన బుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు నిత్యం వారిని పరిశీలిస్తూ జీవితంలో ఉన్నత పౌరులుగా ఎదిగే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసినారు. పోలీసులతో పాటు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి డ్రగ్స్ మహమ్మారి అంతం చేసి ఆరోగ్యవంతమైన జ్ఞాన సమాజాన్ని తీర్చిదిద్దాలని కోరినారు. ఇట్టి కార్యక్రమంలో ఏపీఎం దేవానందం, కవ్వా లక్ష్మారెడ్డి,ద్యాగల సారయ్య,జేఏసీ హుస్నాబాద్ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, చెప్యాల అంబేద్కర్ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్ జేఏసీ నాయకులు ఎమ్మార్పీస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి,మాట్ల వెంకటస్వామి, ఏదులాపురం తిరుపతి, ఎస్ ఆర్ టి కాలేజ్ ప్రిన్సిపాల్ ఎదులాపురం మొగిలి మాజీ సర్పంచ్ గద్ద రాజమణి, కొత్త కొండ రాజ మొగిలి, గద్ద కుమారస్వామి శ్రీదేవి, గాండ్ల పద్మ,ఉప్పుల కుమారస్వామి,రేణుక, జయ,ఆశీర్వాదం, వేముల జగదీష్, కుమ్మల రవి,గట్టు ప్రభాకర్,సీఏ కొమ్ముల స్వరూప,సీసీ బాలచందర్, సిఎలు సరళ,శ్రీలత,అరుణ,జి స్వరూప,సంధ్య, సాతుర్ రాణి,పూలు, కవిత ,మీకల సోనీ, కొత్త పెల్లి సప్న, తదితరలు పాల్గొన్నారు.

# విపణి

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.05 | ₹ 4.07 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 90,050 (22 క్యారెట్లు) | ₹ 98,240 (24 క్యారెట్లు) |
|---|---|

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,10,900

# వరుస లాభాలకు బ్రేక్..

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్ సూచీలు

దేశీయ స్టాక్‌మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. మార్కెట్లు ముగిసే సమయానికి నిఫ్టీ 82 పాయింట్లు నష్టపోయి 24,246 వద్దకు చేరింది. సెన్సెక్స్ 315 పాయింట్లు దిగజారి 79,801 వద్దకు చేరింది. ఇటీవల వరుసగా పెరిగిన మార్కెట్ సూచీలు ఈరోజు నష్టాల్లోకి చేరుకున్నాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, సన్‌ఫార్మా, టైటాన్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్ స్టాక్‌లు లాభాల్లో ముగిశాయి. హెచ్‌యూఎల్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, జొమాటో, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎం అండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్, ఇన్ఫోసిస్, నెస్లే, టీసీఎస్ స్టాక్‌లు నష్టపోయాయి. ఈ ఒడిదొడుకులకుగల కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఇన్వెస్టర్లు ఇటీవలి లాభాలను స్వీకరించేం దుకు పూనుకున్నారు. ఇది అమ్మకాల ఒత్తిడికి దారితీసింది.

**ప్రతినెలా స్థిరమైన జీతం ఉన్న వ్యక్తులతో పోలిస్తే స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు క్రమం తప్పకుండా ఆదాయం సంపాదించడానికి, పొదుపు చేయడానికి కొన్ని ఇబ్బందులుంటాయి. ఇలాంటి వారు స్వల్ప, దీర్ఘకాల వ్యవధికి ఈపీఎఫ్ వంటి అధిక భద్రతనిచ్చే పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి అవకాశముండదు. వృద్ధాప్యంలో రోజువారీ ఖర్చులకు ఇబ్బందులు పడే ఇలాంటివారు చాలామంది ఉంటారు. కాబట్టి, వీరు పనిచేసే వయసులో ఉన్నప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి తగిన పెట్టుబడులను ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, కొన్నిసార్లు ఊహించని ఆర్థిక సంక్షోభాలు ఏర్పడుతుంటాయి. వీటిని ఎదుర్కోవడానికి అత్యవసర నిధి కూడా అవసరమే. మీరు స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తి అయితే ఈ పెట్టుబడి ఆప్షన్లను పరిగణించొచ్చు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పొదుపు పథకం. ఇది సురక్షితమైన స్థిర-ఆదాయ పెట్టుబడులలో ఒకటి. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ హామీ కూడా ఉంది.**



# స్వయం ఉపాధీమా'

సంప్రదాయ పథకాలను ఇష్టపడే స్వయం ఉపాధి పొందుతున్నవారు.. బ్యాంక్ ఎఫ్‌డీలు, ఇతర స్థిర-ఆదాయ పెట్టుబడుల కంటే ఎక్కువ రాబడిని పొందడానికి పెట్టుబడిని పరిగణించవచ్చు. ప్రస్తుతం 7.1% వడ్డీ రేటును అందిస్తోంది. దీనికి 15 సంవత్సరాల లాక్-ఇన్ ఉంది. పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు ఇది తగిన ఎంపిక. ఏడాదికి కనిష్ఠంగా రూ.500 నుంచి, గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు మీ ఖాతాను తెరిచిన తర్వాత మూడో సంవత్సరం నుంచి ఆరో సంవత్సరం వరకు కొన్ని షరతులకు లోబడి బ్యాలెన్స్‌పై రుణం పొందవచ్చు. ఇది ఆర్థిక సంక్షోభ సమయంలో మీకు సహాయపడుతుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80 కింద సంవత్సరానికి గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందడానికి మీకు అర్హత ఉంటుంది. అంతేకాకుండా, సంపాదించిన వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయంపై పూర్తి పన్ను మినహాయింపు ఉంటుంది. స్వయం ఉపాధి పొందే వ్యక్తులు తమ ఆదాయం నుంచి ప్రతి ఏడాది పీపీఎఫ్‌లో గరిష్ఠంగా రూ.1.5 లక్షలు డిపాజిట్ చేయడం ద్వారా 15 ఏళ్ల తర్వాత రూ.40.68 లక్షల మొత్తాన్ని అందుకోవచ్చు. దీన్ని పదవీ విరమణ తర్వాత నెలవారీ ఖర్చులకు ఉపయోగించుకోవచ్చు. మీరు భారతదేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా స్థిర-ఆదాయ పెట్టుబడి అయిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ప్రభుత్వ హామీతో కూడిన రాబడిని అందించే ప్రసిద్ధ పొదుపు పథకం. 'ఎన్ఎస్‌సీ' అనేది వన్-టైమ్ ఇన్వెస్ట్‌మెంట్. దీనికి ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి ఉంటుంది. 5 ఏళ్ల వ్యవధిలో తమ పెట్టుబడులపై పన్ను ఆదా చేయాలనుకునే వారికి, 5 సంవత్సరాల పన్ను ఆదా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, 'ఎన్ఎస్‌సీ'లు కూడా పన్ను ఆదా ప్రయోజనాన్ని అందిస్తాయి. అయితే 'ఎన్ఎస్‌సీ' పన్ను ఆదా చేసే 5 సంవత్సరాల బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. ఎన్ఎస్‌సీ వడ్డీ రేటు ప్రస్తుతం 7.7 శాతంగా ఉంది. ఈ వడ్డీ ప్రముఖ బ్యాంకుల ఎఫ్‌డీల వడ్డీ రేట్లతో పోలిస్తే ఎక్కువే అని చెప్పొచ్చు. ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో మీరు %చీూజ%పై రుణం కూడా పొందే అవకాశముంది. అంతేకాకుండా, ఇది సెక్షన్ 80%జ% కింద ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. పెట్టుబడిదారులకు నెలవారీ లేదా వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లింపు ఉండదు. పెట్టుబడి పెట్టిన అసలుతో పాటు మెచ్యూరిటీ సమయంలో మాత్రమే చెల్లిస్తారు. ఎన్ఎస్‌సీలో కనీస పెట్టుబడి రూ. 1,000. ఇది 5 సంవత్సరాల తర్వాత రూ. 1459 అవుతుంది. ఇందులో పెట్టుబడి పెట్టడానికి గరిష్ట పరిమితి లేదు. కానీ సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనం ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. హామీతో కూడిన మెరుగైన రాబడిని కోరుకునే స్వయం ఉపాధి పొందే వ్యక్తులులో పెట్టుబడిని పరిశీలించొచ్చు .ఎలాంటి ఉపాధి పొందేవారైనా బ్యాంక్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది మీ మూలధనాన్ని రక్షించే సురక్షితమైన పెట్టుబడి. ఒక నిర్దిష్ట కాలానికి బ్యాంకు హామీ ఉన్న వడ్డీ రేటును అందిస్తుంది. మీ పెట్టుబడి మొత్తం నిర్దిష్ట వడ్డీ రేటు వద్ద లాక్ అయి ఉంటుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. మీరు వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల ద్వారా పొందే రుణాల కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంక్ హామీగా ఉంచి రుణం కూడా తీసుకోవచ్చు. పన్ను ఆదా చేసే లో మీ పెట్టుబడిపై ప్రతి ఆర్థిక సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును కూడా పొందుతారు. అయితే, పన్ను ఆదా చేసే %ఖీణ%కి ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంటాయి. కొన్ని ప్రభుత్వ బ్యాంకులు 3 ఏళ్ల కాలవ్యవధికి 6 నుంచి 7.40 శాతం వార్షిక వడ్డీ ఇస్తుండగా, ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు 6.50% నుంచి 7.50 శాతం వరకు వార్షిక వడ్డీ ఇస్తున్నాయి. మ్యూచువల్ ఫండ్లు గడిచిన 6 నెలలు మినహాయిస్తే, గత కొన్ని సంవత్సరాల నుంచి ఎక్కువ మంది పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నవి మ్యూచువల్ ఫండ్లు అని చెప్పవచ్చు. గత కొన్నేళ్ల నుంచి అన్ని తరగతు లకు చెందిన అన్ని వయసుల వారు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్నారు. స్వయం ఉపాధి పొందేవారు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులను ఆశ్రయిం చొచ్చు. వీరు ఈ ఫండ్లలో సిప్ విధానం ద్వారానే కాకుం డా ఏక మొత్తం విధానంలో కూడా పెట్టుబడి పెట్టడానికి అవకాశముంది. రిస్క్ తీసుకోవడానికి ఆసక్తి చూపేవారు దీర్ఘకాలానికి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ఫండ్‌కు సంబంధించిన పెట్టుబడి లక్ష్యాల ప్రకారం ఈక్విటీ, డెట్, స్టాక్స్, బంగారం, రియల్ ఎస్టేట్‌లో మీ మదుపును పెట్టుబడి పెడుతుంది. మీకు వివిధ రకాల మ్యూచువల్ ఫండ్లు ఉన్నాయి. వీటిలో మీ పెట్టుబడి అవసరాలు, రిస్క్ ప్రొఫైల్‌కు సరిపోయేలా తగిన పెట్టుబడిని ఎంచుకోవచ్చు. ఉదాహరణకు, మీరు అధిక రాబడిని ఆశిస్తూ రిస్క్ చేయడా నికి సిద్ధంగా ఉంటే స్మాల్, మిడ్-క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇంకా మీరు ఈక్విటీ, డెట్ సాధనాల మిశ్రమంలో పెట్టుబడి పెట్టే హైబ్రిడ్ ఫండ్‌లను కూడా ఎంచుకోవచ్చు. ఇది ప్రతికూల స్టాక్ మార్కెట్ కదలికలకు వ్యతిరేకంగా పనిచేసి, మీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించిన మొత్తం రాబడిని పెంచుతుంది. సెక్షన్ 80%జ% పన్ను మినహాయింపుకు అర్హత సాధించడానికి మీరు పన్ను ఆదా చేసే మ్యూచువల్ ఫండ్ రకం పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించవచ్చు. సెక్షన్ కింద ఇతర పన్ను ఆదా పెట్టుబడులతో పోలిస్తే ఇవి కేవలం మూడు సంవత్సరాల అతి తక్కువ లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంటాయి. మ్యూచువల్ ఫండ్లలో 8-10 ఏళ్ల దీర్ఘకాల పెట్టుబడులపై 12% వరకు రాబడిని ఆశించొచ్చు. స్వయం ఉపాధి పొందే వారు ఇలా వచ్చిన మెచ్యూరిటీ మొత్తాన్ని ఏదైనా బ్యాంకులో ఎఫ్‌డీ చేసి, దీని ద్వారా లభించే వడ్డీని తమ విశ్రాంత జీవితంలో ప్రతి నెలా ఉపయోగించుకోవచ్చు. నేషనల్ పెన్షన్ స్కీమ్ అనేది ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేసేవారే కాక స్వయం ఉపాధి పొందే లేదా అసంఘటిత రంగంలో పనిచేసే భారతీయ పౌరులందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ సామాజిక భద్రతా పథకం. ఎన్‌పీఎస్‌ను సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ లేదా రికరింగ్ డిపాజిట్‌తో పోలుస్తారు. ఎందుకంటే, ఇందులో పెట్టుబడి లక్ష్యాలను చేరుకునే వరకు లేదా పదవీ విరమణ వయసు వచ్చే వరకు ప్రతి నెలా నిర్ణీత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టొచ్చు. 18-70 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తి టైర్-1 ఖాతాను తెరవవచ్చు. పదవీ విరమణ తర్వాత, పెట్టుబడిదారులు నిధిలో కొంత భాగాన్ని ఉపసంహరించుకునే అవకాశముంటుంది. మిగిలినది

# కాలం చెల్లిన వాహనాలకు ఇక చెక్

### జులై 1, బంకుల్లో పెట్రోల్, డీజిల్ పోయమన్నా పోయరు!

వాతావరణంలోని గాలి నాణ్యతను మెరుగుపరిచేందుకు ఢిల్లీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జులై 1, 2025 నుంచి 'ఎండ్-ఆఫ్-లైఫ్(ఈఓఎల్-నిబంధనల ప్రకారం వాడకూడని వాహనాలు)' వాహనాలకు ఇంధనం నింపడాన్ని నిషేధించాలని నిర్ణయించింది. దేశ రాజధానిలో వాయు కాలుష్యానికి ప్రధాన కారమవుతున్న వాహనాల ఉద్గారాలను నియంత్రించడమే లక్ష్యంగా 15 ఏళ్లు పైబడిన పెట్రోల్ వాహనాలు, 10 ఏళ్లకు పైబడిన డీజిల్ వాహనాలను లక్ష్యంగా చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. ఈ చర్యలను అమలు చేయడానికి ఢిల్లీలోని అన్ని ఇంధన స్టేషన్లలో జూన్ 30, 2025 నాటికి ఆటోమేటెడ్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్‌పీఆర్) కెమెరాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ అధునాతన వ్యవస్థ ఈఓఎల్ వాహనాలను గుర్తించి, వాటిలో ఇంధనం నింపకుండా నిరోధించేందుకు సాయం చేస్తుంది. ఈ ఆంక్షలు ఒక్క ఢిల్లీకే పరిమితం కావని కొందరు అధికారులు తెలుపుతున్నారు. నవంబర్ 1, 2025 నుంచి నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్‌సీఆర్) పరిధిలోని ఐదు జిల్లాల్లో ఈ నిషేధాజ్ఞలు ఉండబోతున్నాయి. ఇందులో గురుగ్రామ్, ఫరీదాబాద్, ఘజియాబాద్, గౌతమ్ బుద్ధ నగర్, సోనిపట్‌లు ఉన్నాయి. ఏప్రిల్ 1, 2026 నాటికి ఈ విధానం మొత్తం ఎన్‌సీఆర్‌ను పరిధిలో విస్తరించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు 2025 నవంబర్ 1 నుంచి బీఎస్-6 కాని రవాణా, వాణిజ్య గూడ్స్ వాహనాలను ఢిల్లీలోకి ప్రవేశించడాన్ని కమిషన్ ఫర్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ నిషేధించింది. ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాలలో వాహన కాలుష్యం క్లిష్టమైన సమస్యగా ఉన్నందున ఈ విధానాలు స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడానికి, ప్రజారోగ్యాన్ని రక్షించడానికి ఎంతో తోడ్పడుతాయని అధికారులు తెలిపారు.



# డోజ్ నుంచి మస్క్ వెనక్కి



ప్రపంచ కుబేరుడు, దిగ్గజ వ్యాపారవేత్త ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో చేపట్టిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ(డోజ్)లో తన ప్రమేయాన్ని గణనీయంగా తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. డోజ్‌కు కేటాయిస్తున్న సమయాన్ని వచ్చే నెల నుంచి తగ్గించబోతున్నట్లు చెప్పారు. టెస్లాపై దృష్టి సారించాలనే ఉద్దేశంతో వారానికి ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే డోజ్‌కు సమయం కేటాయిస్తానని మస్క్ పేర్కొన్నారు. టెస్లాపై దృష్టి సారిస్తూ అధిక సమయం దానికే కేటాయించబోతున్నట్లు మస్క్ తీసుకున్న నిర్ణయంపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఎలాన్ మస్క్ డోజ్ బాధ్యతలకు అధిక సమయం కేటాయించనప్పటికీ ట్రంప్ మస్క్‌పై ప్రశంసలు కురిపించారు. ఈమేరకు అమెరికాలోని ఓవల్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన సందర్భంగా మస్క్ తెలివితేటలు, దేశభక్తిని కొనియాడారు. ఫెడరల్ సంస్కరణల్లో ఆయన చేసిన కృషిని సమర్థించారు. మస్క్ తన ప్రభుత్వ పాత్ర కంటే టెస్లా వ్యాపారానికే అధిక ప్రాధాన్యత ఇస్తారని అందరికీ తెలుసునని ట్రంప్ అన్నారు. డోజ్‌లో మస్క్ పాత్ర వివాదాన్ని రేకెత్తించినప్పటికీ టెక్నాలజీలో తాను ఎంతో కృషి చేశారని చెప్పారు. రాజకీయ విభేదాల వల్ల తన ఆవిష్కరణల ప్రాధాన్యతను తగ్గించకూడదన్నారు. తాను నిజమైన దేశభక్తుడన్నారు. స్పేస్‌ఎక్స్‌తో మస్క్ ఏరోస్పేస్ విభాగంలో చేసిన ఆవిష్కరణలను గుర్తు చేసుకున్నారు. స్పేస్‌ఎక్స్ రాకెట్లు నింగిలో దూసుకెళ్లి, తిరిగి క్షేమంగా ల్యాండ్ అవ్వడం ఒక అద్భుతం అన్నారు. ఇది కేవలం మస్క్‌తోనే సాధ్యమైందని చెప్పారు. తిరిగి తాను త్వరలోనే డోజ్‌కు అధిక సమయం కేటాయించాలని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. 2025 మొదటి త్రైమాసికంలో టెస్లా లాభాలు 71% క్షీణించాయి. మస్క్ సంపద తగ్గడానికి తాన వ్యాపారాల్లో పెరుగుతున్న రాజకీయ ప్రమేయమే కారణమని తెలుస్తోంది. ట్రంప్ ఎన్నికల ప్రచారానికి మస్క్ భారీగా ఖర్చు చేశారు. దీంతో అమెరికా కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత.. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ అధిపతిగా బాధ్యతలు స్వీకరించారు.

# 7.39 లక్షల మందికి కొత్తగా ఈపీఎఫ్


ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఈపీఎఫ్‌వో) సామాజిక భద్రతా పథకం కిందకు ఫిబ్రవరి నెలలో నికరంగా రూ.16.10 లక్షల మంది సభ్యులు చేరారు. 2024 ఫిబ్రవరి నెలలో సభ్యుల నికర చేరికతో పోల్చితే 4 శాతం ఎక్కువ మందికి ఉపాధి లభించినట్లు ఈపీఎఫ్‌వో పేరోల్ గణంకాలు తెలియజేస్తున్నాయి. ఇందులో 7.39 లక్షల మంది కొత్తగా చేరారు. పెరుగుతున్న ఉపాధి అవకాశాలు, ఉద్యోగుల ప్రయోజనాలపై విస్తృతమవుతున్న అవగాహన, ఈపీఎఫ్‌వో అవగాహన కార్యక్రమాలు కొత్త సభ్యుల చేరిక పెరిగేందుకు కారణమని కార్మిక శాఖ తన ప్రకటనలో పేర్కొంది. కొత్త సభ్యుల్లో 4.27 లక్షల మంది 18-25 ఏళ్ల వయసు నుంచి ఉన్నారు. మొత్తం కొత్త సభ్యుల్లో వీరి వాటాయే 58 శాతంగా ఉంది. అంటే సంఘటిత రంగంలో వీరు మొదటిసారి ఉపాధి పొందినట్టు తెలుస్తోంది.




# జాతీయం అంతర్జాతీయం

## బీమా ప్రీమియం రేట్ల నోటిఫికేషన్‌లో జాప్యం

మోటార్ థర్డ్ పార్టీ (టీపీ) ప్రీమియం రేట్ల నోటిఫికేషన్ విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతోంది. 2025-26 సంవత్సరానికి సవరించిన మోటార్ థర్డ్ పార్టీ (టీపీ) ప్రీమియం రేట్ల వివరాలు ఇంకా విడుదల కాకపోవడంతో జనరల్ ఇన్సూరెన్స్ సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డీఏఐ), రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ మధ్య సంప్రదింపుల తర్వాత సాధారణంగా ఈ రేట్లను ప్రకటిస్తారు. ప్రస్తుతానికి అయితే బీమా సంస్థలు గత ఏడాది రేట్ల ఆధారంగానే ప్రీమియంలను వసూలు చేస్తున్నాయి. త్వరలో వెలువడే సవరించిన రేట్లు ప్రస్తుతం కంటే ఎక్కువగా ఉంటే బీమా సంస్థలు నష్టపోయే ప్రమాదం ఉంది. అదే రేట్లు తక్కువగా ఉంటే వినియోగదారులు నష్టపోయే అవకాశం ఉంది. ఈ అనిశ్చితి మోటార్ ఇన్సూరెన్స్ రంగంలో ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోందని కొందరు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇన్సూరెన్స్ రెగ్యులేటర్ ఇప్పటికే తన సిఫార్సులను పూర్తి చేసిందని, తదుపరి రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకోవాలని ఐఆర్‌డీఏఐ సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. తొలుత ఈ రేట్లను 2025 మార్చి 31 లోపు విడుదల చేయాలని అధికారులు భావించారు. వాటిని ఏప్రిల్ 1 నుంచి అమలు చేయాల్సి ఉంది. కానీ రేట్ల విడుదలలో జాప్యం జరుగుతోంది. అయితే ఈసారి కొన్ని వాహన కేటగిరీలకు 10-15% ఇన్సూరెన్స్ ప్రీమియం పెంపు ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. గత ఐదేళ్లలో థర్డ్ పార్టీ ప్రీమియం రేట్లు 2-4% వరకు స్వల్పంగా పెరిగాయి. కానీ బీమా సంస్థలు ఈ ఏడాది గణనీయంగా రేట్లను సవరించనున్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. పెరుగుతున్న క్లెయిమ్ ఖర్చులు కంపెనీల నష్టాలకు దారితీస్తున్నాయనే అభిప్రాయాలున్నాయి. ఇదిలాఉండగా, రోడ్డు ప్రమాద కేసులు పెరుగుతున్న నేపథ్యంలో బీమా సంస్థలు ఆర్థిక స్థిరత్వాన్ని నిర్ధారించడం, బాధితుల సామాజిక భద్రతను రక్షించేందుకు కట్టుబడి ఉండాలి. కానీ రేట్ల నిర్ధారణలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో బీమా సంస్థల వైఖరిపట్ల కొంత అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.






# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్..

ఆధారంగా ఉదమ్‌పుర్‌లోని బసంత్‌గఢ్‌లో సైన్యం, జమ్మూకశ్మీర్ పోలీసులు కలిసి ఆపరేషన్‌లో పాల్గొన్నారు. ఈక్రమంలో బలగాలు, ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. తూటాలు తగిలి ఓ సైనికుడు గాయపడ్డాడని, మెరుగైన వైద్యం అందినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని ఆర్మీ వెల్లడించింది. ప్రస్తుతం ఈ ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది.

# ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో సేవలు నిలిపివేత..

ముంబయిలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం (సీఎస్ఎంఐఏ) పునర్నిర్మాణ ప్రణాళికలో భాగంగా ఆగస్టు 16, 2025 నుంచి సరుకు రవాణా కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. రన్‌వే 14/32 కోసం కొత్త ట్యాక్సీవేల నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో సర్వీసులను రద్దు చేస్తున్నట్లు తెలిపింది. ఈ మౌలిక సదుపాయాల ఏర్పాటు వల్ల భవిష్యత్తులో ఎయిర్‌పోర్ట్ సామర్థ్యం మెరుగవుతుందని అధికారులు తెలిపారు. తిరిగి తదుపరి నోటీసులు అందేవరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయిని చెప్పారు. ముంబయిలో ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి సరఫరా కావాల్సిన సరుకు రవాణా నవీ ముంబై విమానాశ్రయం నుంచి జరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ మార్పు ఆచరణాత్మక పరిష్కారాన్ని అందిస్తున్నప్పటికీ ఫార్మాస్యూటికల్స్, పాడైపోయే వస్తువులు వంటి ప్రత్యేక సరుకు రవాణా నిర్వహణపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ రెండు ఎయిర్‌పోర్ట్‌ల మధ్య దూరం, ముంబయి భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా సరుకు రవాణా ఆలస్యం కావచ్చని కొందరు భావిస్తున్నారు. సీఎస్ఎంఐఏకు పెరుగుతున్న ప్యాసింజర్, కార్గో రద్దీ ?కారణంగా ఎయిర్‌క్రాఫ్ట్‌ల రవాణా ఆలస్యం అవుతుంది. దాంతో మరిన్ని మెరుగైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఎయిర్‌పోర్ట్ వర్గాలు ఈ చర్యలకు



పూనుకున్నాయి. ఎయిర్ ట్రాఫిక్‌కు గ్లోబల్ హబ్‌గా ముంబయి స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ సదుపాయాలు ఎంతో కీలకం కానున్నాయని తెలిపాయి.

**మౌలిక సదుపాయాల నవీకరణ ఇలా..**

రన్ వే 14/32 కోసం కొత్త టాక్సీవేలు టెర్మినల్ 1లో ఏటా రెండు కోట్ల మంది ప్రయాణీకులకు వసతి కల్పించడానికి ఏర్పాటు చేస్తున్నారు. మల్టీ మోడల్ ట్రాన్సిట్ హబ్ (ఎంఎంటీహెచ్)లో భాగంగా ఎయిర్‌పోర్ట్‌కు డైరెక్ట్ మెట్రో యాక్సెస్, అండర్ గ్రౌండ్ బస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నారు. అత్యాధునిక ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్లు, బ్యాగేజ్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారు. ఈగేట్స్, ఫాస్టాగ్ ఎనేబుల్డ్ పార్కింగ్, ఉచిత ఇంటర్ టెర్మినల్ కోచ్ ట్రాన్స్‌ఫర్ సర్వీసులను అందించేలా చర్యలు చేపడుతున్నారు.



# సిమ్లా ట్రీటీకి పాక్ టాటా?

### సింధు జలాల ఒప్పందంపై భారత్ చర్యకు దాయాది దేశం ప్రతిచర్య?
### అప్పుడిక తృతీయ పక్ష జోక్యానికి ఛాన్స్
### ఒప్పందంపై 1972లో ఇందిర, భుట్టో సంతకాలు

**న్యూఢిల్లీ:** కశ్మీర్‌లోని పహల్గాంలో 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు ఊచకోత కోసిన దరిమిలా సింధు జలాల ఒప్పందం అమలును భారత్ నిలిపివేసిన సంగతి తెలిసిందే. దీనికి ప్రతిచర్యగా చారిత్రక సిమ్లా ఒప్పందం నుంచి వైదొలిగే అంశం ప్రస్తుతం పాకిస్థాన్ పరిశీలనలో ఉంది. 1971లో భారత్-పాక్ యుద్ధం అనంతరం 1972 జులై 2న ఇరు దేశాల మధ్య సిమ్లా ఒప్పందం కుదిరింది. నియంత్రణ రేఖను ఏకపక్షంగా మార్చకుండా... సమస్యాత్మక అంశా ల్ని ఉభయ దేశాలు శాంతియుతంగా పరిష్కరించు కోవాలనేది ఆ సంధి సారాంశం. నాటి భారత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ పాక్ అధ్యక్షుడు జుల్ఫికర్ అలీ భుట్టో ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. సమ స్యల పరిష్కారంలో రెండు దేశాల మధ్య మూడో దేశం లేదంటే అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోవడానికి వీలు లేకుండా సిమ్లా ఒప్పందం ఇండియాకు ఇన్నాళ్లూ ఓ కవచంలా ఉపయోగపడింది. ఇప్పుడు ఈ ఒప్పందానికి కట్టుబడకుండా పాక్ తప్పుకుంటే.. కశ్మీర్ సహా ఇతర వివాదాంశాల పరిష్కారంలో తృతీయ పక్షం జోక్యానికి తలుపులు తెరచినట్టవుతుంది. 1999 అనం తరం ఇరు దేశాల మధ్య పూర్తిస్థాయి యుద్ధం జరగ కుండా నిరోధించిన ద్వైపాక్షిక యంత్రాంగం కుప్పకూలి నట్టవుతుంది. వ్యవసాయం, ఇంధన అవసరాల కోసం సీమాంతర నదులపై ఆధారపడిన రెండు దేశాలు ప్రాంతీయ నీటి లభ్యత విషయంలో అనిశ్చితిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఒకవేళ సిమ్లా ఒప్పందం నుంచి 'స్వీయ ఉపసంహరణ' మార్గాన్ని పాక్ ఎంచుకునే పక్షంలో ఆ చర్య ఆ దేశానికే నష్టం కలిగిస్తుందని నిపుణుల అభిప్రాయం. ఎందుకంటే అప్పుడిక ద్వైపాక్షిక ఒప్పందం అమల్లో ఉండదు కనుక ఏదైనా చర్చల ప్రతిపాదన వచ్చినా భారత్ తోసిపుచ్చవచ్చు.

# సంక్షేమం కోసం పోలీస్ శాఖ కట్టుబడి ఉంది

**రాష్టంలో మొదటి సారిగా జిల్లాలో పోలీస్ అధికారులకు, సిబ్బందికి మానసిక ఆరోగ్య అవగాహన సదస్సు**





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

శాంతి భద్రతల పరిరక్షణకు ఎప్పుడూ ముందుండే పోలీస్ సిబ్బంది,అధికారులకు మానసిక స్థితి ఎంతో కీలకం వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ బృందంతో మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిదిగా జిల్లా ఎస్పీ హాజరైనారు. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ అశోక్ కుమార్ వారి బృందం మాట్లాడుతూ పోలీసు అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడులపై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలి ఎలా పరిష్కరించుకోవలెనే మార్గాల, ఒత్తిడి నిర్వహణ,మానసిక స్థైర్యం,ఆత్మవిశ్వాసం పెంపు, కుటుంబ వ్యక్తిగత జీవితానికి సమతుల్యత,ఫైన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాలపై పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో సివిల్ ,ఆర్మడ్ పోలీస్ సిబ్బంది పాత్ర కీలకమన్నా రు.సిబ్బంది సంక్షేమానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు. సిబ్బంది, అధికారుల మానసిక స్థితి, ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఆదేశాల మేరకు జిల్లా పొలిస్ అధికారులకు,సిబ్బందికి మానసిక ఆవగహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. వ్యక్తిగత సమస్యలకు గురై ఒంటరిగా ఉన్నామనే భావన నుండి బయటకు రావాలని మీ భద్రత,ఆరోగ్యం మాకు ముఖ్యమైనవని సిబ్బందికి భరోసా కల్పిం చారు. ప్రతి ఒక్కరు మానసిక పరిపక్వత కలిగి ఉండాలని ఆయా పోలీస్ స్టేషన్ అధికారులు ప్రతి నెల సిబ్బందితో సవేశాలు నిర్వహించి వారి సమస్యలు, ఇబ్బందులు అడిగి తెలుసుకోవలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం ప్రాణాలను, కుటుంబ సభ్యులను ప్రమాదంలో పెట్టవద్దని అధికారులు, సిబ్బంది విరామ సమయంలో కుటుంబలతో గడపాలన్నారు. మహిళ సిబ్బందికి సంక్షేమం కోసం అన్ని రకాల చర్యలు చేపట్టడం జరుగుతుందని, మహిళ సిబ్బందికి అన్ని రకాల అండగా ఉంటామని ఎస్పి తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ జిల్లా సిబ్బంది సంక్షేమం కోసం అధికారులకు, సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఉచిత ఆరోగ్య శిబిరాలు,యోగ తరగతులు, క్రీడలు చేపడుతు సిబ్బందిలో నూతనోత్సాహం నింపడం జరుగుతుందన్నారు. నిత్యం యోగ, వ్యాయామం లాంటివి అలవాటు చేసు కోవడం ద్వారా మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటూ ఎలాంటి కఠిన పరిస్థితు లనైనా ఎదురుకోవచ్చని అధికారులకి, సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆత్మహత్యలు నివారణ సంస్థ చైర్మన్ డాక్టర్ అశోక్,సభ్యులు రామకృష్ణ ,సైకాలజిస్ట్ లు శైలజ, రామోజిరావు,బోడ అరుణ,సిఐ మొగిలి, మధుకర్,ఆర్ఐలు రమేష్ ,మధుకర్, యాదగిరి, ఎస్ఐలు రమాకాంత్, రామ్మోహన్, ప్రశాంత్ రెడ్డి, శ్రీకాంత్, ఆర్ఎస్ఐలు శ్రవణ్,సాయి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పహాల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య

**కరీంనగర్ జిల్లా టిడిపి పార్టీ అడహక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాసరెడ్డి.**

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**

: కాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిని తెలుగుదేశం పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని ఉగ్రదాడుల్లో జమ్మూ కాశ్మీర్ పర్యాటకుల మరణం పట్ల కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం తరపున సంతాపం ప్రకటించడ జరిగిందని 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని టిడిపి కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. వారు ఈ సందర్భంగా తీవ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ఖండిం చాల్సిన అవసరం ఉందని మరణించిన వారి కుటుంబాలను కేంద్ర ప్రభుత్వం ఆదుకొని అండగా నిలవాలని, క్షతగాత్రులకు సరియైన వైద్యం అందించాలని తెలుగుదేశం పార్టీ తరపున కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. హిందూ అయితేనే కాల్చి చంపడం దేనికి సంకేతం అని మోడీ ఆలోచించాలని నా భర్తను చంపారు నన్ను చంపండి అని నూతనంగా పెళ్లయిన ఒక జంట వేడుకుంటే మోడీకి చెప్పుకోండి అని అనడం ఎంత దుర్మార్గం అని హిందువుల మరణానికి మోడీ బాధ్యులైన ప్పుడు సరైన చర్యలు తీసుకోక చూస్తూ ఊరుకోవ డం దేనికి? అట్లాంటి ఉగ్ర మూకుల పట్ల మోదీ సర్కార్ ఎందుకు కాలయాపన చేస్తుందని ఉగ్ర మూకలను ఎదుర్కోవడానికి భారత సైనిక బలం సరిపోవడం లేదా? ఇది కేంద్ర ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అని ప్రజలు భయభ్రాంతు లకు గురవుతున్నారని, భారత ప్రజలు ముష్కరణల దాడుల పట్ల భయం భయంగా ఎందుకు బ్రతకాల్సి వస్తుంది. మనదేశంలో మనకు



రక్షణ లేకపోతే భారతదేశంలో హిందువులు బ్రతకడం దేనికి? పశ్చిమ బెంగాల్లో హిందువులపై దాడిని కేంద్రం ఎందుకు చూస్తూ ఊరకుంటుంది. కేంద్రం పశ్చిమ బెంగాల్లో హిందువు లపై దాడులు జరిగినప్పుడు సరైన చర్యలు తీసుకుంటే నేడు పహల్గంలో ఈ దాడి జరిగేదనా? అందుకు నిరసన తెలియజేస్తూ. .తీవ్రవాదుల దాడిలో మృతిచెందిన వారికి అశ్రు నివాళులు అర్పిస్తూ.. శోకంలో ఉన్నవారి కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.

# రూ. 6.07 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో పునరాభివృద్ధి

**కర్నూల్ సిటీ, హైదరాబాద్ సెక్షన్ ను తనిఖీ చేసిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్.**

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 24 (జనంసాక్షి)**



దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ గురువారం హైదరాబాద్ డివిజన్‌లోని కర్నూల్ సిటీ- సికింద్రాబాద్ సెక్షన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ప్రధాన కార్యాలయం డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. అరుణ్ కుమార్ జైన్ బాల బ్రహ్మేశ్వర జోగుళాంబ హాల్ట్ స్టేషన్ నుండి తనిఖీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణీకుల సౌకర్యాలు, స్టేషన్ ఆస్తులు, స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం లో భాగంగా రూ. 6.07 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు పురోగతిలోనున్నపుడు పాటిస్తున్న భద్రతా విధానాలు, మార్గదర్శకాలను ఆయన పరిశీలించారు. అలాగే నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు .తదుపరి జనరల్ మేనేజర్ కర్నూల లో నిర్మిస్తున్న కోచ్ మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ వర్క్‌షాప్ కి నూతన లైన్ అనుసంధానాన్నికి సంబంధించిన నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్త లైన్, వర్క్‌షాప్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు జనరల్ మేనేజర్‌కు వివరించారు. జనరల్ మేనేజర్ కర్నూలులో సి.ఎమ్.ఎల్.ఆర్ వర్క్ షాప్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. సి.ఎమ్.ఎల్.ఆర్ వర్క్‌షాప్ నిర్మాణ పనులకై 2013–14 సంవత్సరంలో ప్రాథమికంగా 283 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడి తరువాత దానిని రూ. 562 కోట్లకు సవరించబడిందనీ ,ఈ వర్క్‌షాప్ పూర్తయిన తర్వాత, నెలకు 50 కోచ్‌లను మరమ్మతు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందనీ ,వర్క్‌షాప్‌లో అవసరమైన యంత్రాలు కూడా అమర్చబడతాయని ,తద్వారా కోచ్‌ల కాలానుగుణ ఓవర్ హాలింగ్ ఇక్కడ చేయవచ్చునాని ,మొదటి దశలో నాన్-ఏసీ కోచ్‌ల మరమ్మత్తు చేపట్టే పని పూర్తవుతుందనీ ,తరువాత ఏసీ కోచ్‌ల నిర్వహణను చేపట్టడానికి వర్క్‌షాప్‌ను పెంచుతారనీ కర్నూలు ఎంపీ నాగరాజు బస్తీపతి జనరల్ మేనేజర్‌ను కలిసి తన అధికార పరిధికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. ఆ తరువాత జనరల్ మేనేజర్ కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్ తనిఖీచేసి ప్రయాణీకుల సౌకర్యాలు, వసతులు, స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కర్నూల్ సిటీ రైల్వే స్టేషన్‌లో రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆయన ప్రారంభించారు. స్టేడియంలో అందుబాటు లో ఉన్న సౌకర్యాలు, ఓపెన్ జిమ్ , పిల్లల ఆట స్థలం మొదలైన వాటిని సమీక్షించారు. పచ్చని వాతావరణం కోసం ఒక మొక్కను నాటారు. రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆధునిక క్రీడా పరికరాలను ఉపయోగించడం ద్వారా వారి క్రీడా నైపుణ్యాలు, వ్యక్తిత్వ ఫిట్‌నెస్‌ను పెంపొందించుకోవడానికి ఈ స్టేడియం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. తరువాత, జనరల్ మేనేజర్ కర్నూలు నుండి సికింద్రాబాద్ సెక్షన్ వరకు రియర్ విండో తనిఖీని నిర్వహించారు. ఈ తనిఖీలో వంపులు, వాలుతలం , వంతెనలు, సిగ్నల్స్, ట్రాక్‌ల నిర్వహణ మొదలైన అనేక భద్రతా అంశాలను సమీక్షించారు.

## రాజన్న ఆలయ అభివృద్ధికి సిమెంటు లోడు వితరణ.


**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులకు గాను బిర్లా-ఎ1 సిమెంట్ సంస్థ గురువారము సిమెంటు లారీ లోడును అందజేశారు. అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ లో భాగమైన సందర్భంగా సుమారు రెండు లక్షల విలువగల సిమెంట్ బస్తాలను ఆ సంస్థ కు చెందిన అధికారులు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి కె.వినోద్ రెడ్డి,ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఈఈ,డిఈ, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## వడ్ల రవాణాలో జాప్యంపై రైతుల ధర్నా

**గంభీరావుపేట, ఏప్రిల్ 24 (జనంసాక్షి):**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలో, వడ్ల కొనుగోలు సెంటర్లో వారం రోజుల నుండి, వడ్లు కాంటాయి, బస్తాలు అక్కడే ఉండడంవల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారంటూ, ధర్నాకు దిగారు. సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి అయినటువంటి రోడ్డుపైన వడ్ల బస్తాలు వేసుకొని రైతులు ఆందోళన చేపట్టారు. ఆరుకాలం పండించిన పంట కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చిన వారం రోజులు గడుస్తున్న, బస్తాలు మాత్రం అక్కడే ఉన్నాయని, దానికి మీరే బాధ్యులు అని అధికారులు చెప్పారని, ఒకవేళ వర్షం వస్తే పరిస్థితి, దొంగలు ఎత్తుకపోతే ఎలా ఉంటుందని, ఎవరు నష్టపోతారని ప్రశ్నించారు. స్థానిక ఎస్సై ప్రేమానందం చేరుకొని అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని చెప్పడంతో ధర్నా విరమింపచేశారు. తర్వాత సాయంత్రంలోపు లారీ ద్వారా ధాన్యం రవాణా చేపట్టారు. దీనికిగాను రైతులు అధికారులకు, పోలీసువారికి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాంది దేవేందర్, చిలుక నరసింహులు, అంజయ్య, చిలక నందన్, ముత్యాల రాజిరెడ్డి, నాగరాజు రైతులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్ల కళ నెరవేరనుందా?




**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**

చెన్నూరు నియోజకవర్గం లోని క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల డబుల్ బెడ్రూం ఇండ్ల కళ సాకారం నెరవేరనుందా, అంటే అవుననే సమాచారం తెలుస్తుంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చాలా నియోజకవర్గాల్లో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనే పథకాన్ని ప్రారంభించింది. దానిలో భాగంగానే ఈ నియోజకవర్గంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో గతంలో ఎమ్మెల్యేగా ఉన్న బాల్క సుమన్ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులను తీసుకొచ్చి 286 ఇండ్లకు శ్రీకారం చుట్టారు. దాదాపుగా బాల్క సుమన్ హయాంలోనే నిర్మాణం చివరి దశకు చేరుకుంది. ఆ తర్వాత ఎన్నికలు రావడం గత అసెంబ్లీ ఎన్నికల్లో బాల్క సుమన్ పై కాంగ్రెస్ అభ్యర్థి అయిన గడ్డం వివేక్ వెంకటస్వామి గెలిచిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లకు ఈ ప్రాంతం నుండి అర్హులైన నిరుపేదలు దరఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు, స్థలంలేని వారికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చింది. ఇది ఇలా ఉండగా, ఈ ప్రాంతంలో పూర్తయినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిరుపేదలకు పంపిణీ చేయడానికి రెవిన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. డబుల్ బెడ్రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను సంబంధిత అధికారులు పరిశీలన చేస్తున్నట్లు సమాచారం. పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేసి ఇండ్లను పంపిణీ చేయడానికి రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చింది. అయితే ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రత్యేక పరిశీలన చేసి ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేస్తారు కాబట్టి ప్రజలు గమనించి ప్రభుత్వ అధికారులకు సహకరించాలి.

**త్వరలోనే డబుల్ బెడ్రూం ఇండ్లు పంపిణీ : తహసిల్దార్ పనకంటి సతీష్ కుమార్**

త్వరలోనే అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేస్తాం. మొత్తం 286 ఇండ్లలో కేటగిరి పరంగా ఎస్సి 17%, ఎస్టి 6%, మైనార్టీ 12% ఇతరులకు 65% గా విభజించి ఇస్తాం. పారదర్శకంగా పరిశీలన చేసి లక్కీ డ్రా ద్వారా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రజల సాకారం నెరవేరుస్తాం. అర్హులైన లబ్ధిదారులు మధ్యవర్తిత్వాన్ని నమ్మకూడదు.

# పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులకు పరిష్కారం



**ధరణి వ్యవస్థ తో ఇబ్బందిపడ్డ అధికారులు,రైతులు**
**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**శంకరపట్నం, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :**

నూతన ఆర్వోఆర్ చట్టం భూ భారతితో పెండింగ్ సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి పెర్కొన్నారు. గురువారం శంకరపట్నం మండలం కేశవపట్నంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాటలాడుతూ.. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా దారకాస్తుల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని పెర్కొన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని తేలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని పెర్కొన్నారు. భూ సమస్యలపై భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చుని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యం తరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండే దని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదా రులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని సుచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్ బాబు, తహశీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు కే.బాలకిషన్, ప్రత్యూష పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**గంభీరావుపేట ఏప్రిల్ 24( జనం సాక్షి ):**



గంభీరావుపేట మండలం ముస్తాఫా నగర్, దేశాయిపేట గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తనిఖీ చేశారు. ప్రతీ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలింపు నిమిత్తం రెండు వాహనాలు కేటాయించామని తెలిపారు. జిల్లాలో ధాన్యం తరలించడానికి వాహనాల కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని స్పష్టం చేశారు.రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు తూకం వేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించాలని ఆదేశించారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో హమాలీలు పని చేయాలని పేర్కొన్నారు.

# ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదు

**కరీంనగర్, ఏప్రిల్ 23 (జనంసాక్షి)**


పహెల్గాం ఉగ్రదాడిని ఖండించిన ఎంఐఎం జిల్లా ఇంచార్జి గులాం అహ్మాద్ హుస్సేన్

ఉగ్రవాదులకు, ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదని ఉగ్రముకలను సర్జికల్ స్ట్రైక్స్ చేసి అంతం చేసి వారికి దీటైనా జవాబు ఇవ్వాలని ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్, నగర పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, భారత ప్రభుత్వానికి, గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. జమ్మూ కాశ్మీర్ లో పహిల్గంలో దేశ, విదేశీ పర్యాటకులపై జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాద దాడి హిందువులపైనో లేక ముస్లిములపైనో జరిగిన దాడి కాదని, యావత్తు భారత జాతిపై జరిగిన దాడి జరిగిందన్నారు. నిజానికి ఏమతానికి చెందిన వ్యక్తులు ఉగ్రవాదానికి పాల్పడినా వారిలో ఉగ్రవాదం చెయ్యటానికి పురిగొల్పేది వారి మతం కాదు, వారిలో ఉరకలేసే ఉన్మాద భావజాలం మాత్రమేనన్నారు. ఎందుకంటే ప్రతీ మతంలోనూ మహాత్ములు, మహనీయులు, మంచివారు కూడా ఉంటారన్నారు. అందుకే ఏమతమూ ఉగ్రవాదాన్ని ప్రేరేపించదని, ఉగ్రవాదులు మతాన్ని బట్టి ఉగ్రవాదం చెయ్యరని. .. వారిలో ఉండే ఉన్మాద, రాక్షస, ఛాందస భావజాలాలే వారితో ఉగ్రవాదం చేసేలా ప్రేరేపిస్తా యన్నారు. కనుక ఉగ్రవాదులను ఉగ్రవాదులుగానే చూడాలి తప్ప వారికి మతాన్ని అంటగట్టకూడద న్నారు . కాశ్మీర్ లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాద ఘటనను హిందూ, ముస్లిములని తేడాలేకుం డా యావత్తు భారత జాతి ఖండించాల్సిం దేనన్నారు. ఒక మూరు?ణ్ణి బట్టి మొత్తం జాతిని విమర్శించే వాళ్లు కాస్త ఆలోచించాలన్నారు. ఇకనైనా ఈ ఉగ్రవాద భూతాన్ని పూర్తిగా అంతం చేసేలా ప్రభుత్వాలు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన అమరులకు నివాళు లర్పిస్తున్నామని, మృత వీరుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దాడిలో గాయపడ్డ వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# గ్రామగ్రామాన అంబేద్కర్ జీవిత చరిత్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనం సాక్షి)**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి గ్రామగ్రామాన సమావేశాలు పెట్టి వివరించాలని ప్రతి ఒక్కరు తెలుసుకోవలసిన చరిత్ర ఆమహనీయునిదని, కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో అంబేద్కర్ ని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, కనీసం భారత రత్న ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ పార్టీకి మనసు రాలేదని పార్లమెంట్ భవనంలో ఆ మహనీయుని విగ్రహం పెట్టిన చరిత్ర బీజేపీదని ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ, నరేంద్ర మోదీతో సాధ్యం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ దని అన్నారు. ఆ మహనీయుని జీవిత చరిత్ర పై జిల్లా కేంద్రంలోని రోటరీ క్లబ్ భవనంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. మొదట మొన్న కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన వారికి సంతాపం తెలియజేస్తూ మౌనం పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర గురించి గ్రామ గ్రామాన, వాడ వాడ లో సమావేశాలు పెట్టి వివరించాలనీ అన్నారు. ప్రతి ఒక్కరు తెలుసుకో వలసిన చరిత్ర ఆ మహనీయునిదని ప్రతి బీజేపీ కార్యకర్త ఈ విషయంలో ముందుకు రావాలని అన్నారు. బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్రం అనంతరం లోకసభ ఎన్నికల్లో అంబేద్కర్ గారిని ఓడించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదిని, తమ కుటుంబ సభ్యులకు భారత రత్న లు ఇప్పించుకున్న చరిత్ర కలిగిన నెహ్రూ కుటుంబ సభ్యులులకు అంబేద్కర్ కి భారత రత్న ఇవ్వడానికి కూడా మనసు రాలేదనీ అన్నారు. బీజేపీ సంకీర్ణం లోని ప్రభుత్వం వారికి భారత రత్న ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏర్పాటు అయ్యే వరకు కూడాపార్లమెంట్ భవనంలో ఆ మహనీయుని విగ్రహం లేదని,ఆయన విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించిన చరిత్ర బీజేపిదని గుర్తు చేశారు.

ఆ మహనీయుని ఆశయాల సాధన బీజేపీ, నరేంద్ర మోదీ తో సాధ్యంని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అరుణ తార, మాజీ మంత్రి నేరేళ్ళ ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, రాము, రవీందర్ రావు, కార్యక్రమ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం
25 ఏప్రిల్ 2025
తెలంగాణ
జనంసాక్షి
www.janamsakshi.org



# 2020 మాయాజాలం మళ్లీ రిపీట్?

## అదే రిపీటైతే.. ఆరోసారి ఛాంపియన్ ముంబయే!





ఐపీఎల్ 2025లో ముంబయి ఇండియన్స్ (ఎంఐ) మరోసారి తమ ఛాంపియన్ సత్తా చాటుతోంది. సీజన్ ఆరంభంలో తడబడిన హార్దిక్ పాండ్య సేన, సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 7 వికెట్ల భారీ విజయంతో ప్లేఆఫ్ రేసును ఉత్తేజపరిచింది. 9 మ్యాచ్‌లలో 5 విజయాలతో 10 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచిన ఎంఐ, 2020లో తమ ఐదో టైటిల్ గెలిచిన గొప్ప ఫీట్‌ను గుర్తుచేస్తూ, ఆరో టైటిల్ కోసం దూసుకెళ్తోంది.

**తొలి తడబాటు నుంచి టైటిల్ ఆశల వరకు**

2020లో రోహిత్ శర్మ నాయకత్వంలో ఎంఐ తొలి మూడు మ్యాచ్‌లలో ఒక్కటే గెలిచి, తర్వాత వరుసగా ఐదు విజయాలతో లీగ్‌లో అగ్రస్థానం దక్కించుకొని టైటిల్ కొట్టింది. ఈ సీజన్‌లో కూడా తొలి 5 మ్యాచ్‌లలో ఒక్క విజయం సాధించిన ఎంఐ, గత 4 మ్యాచ్‌లలో అన్నింటిలో గెలిచి 2020 తర్వాత మొదటిసారి 4o వరుస విజయాలు నమోదు చేసింది. మిగిలిన 5 మ్యాచ్‌లలో 3 గెలిస్తే టాప్-4లో స్థానం ఖాయం. ఈ ఊపుతో ఎంఐని ఆపడం ఏ జట్టుకూ సులభం కాదని అభిమానులు ఆశిస్తున్నారు.

స్టార్ ఆటగాళ్ల సమష్టి ప్రదర్శన

**రోహిత్ శర్మ (228 పరుగులు):** సీజన్ ఆరంభంలో 6 మ్యాచ్‌లలో 82 పరుగులతో నీరసించిన రోహిత్, గత రెండు మ్యాచ్‌లలో 76లి మరియు 70తో ఫామ్‌లోకి వచ్చాడు. చెన్నై సూపర్ కింగ్స్‌పై 177 పరుగుల లక్ష్యాన్ని నాటౌట్‌గా చేధించి జట్టును గెలిపించాడు. ఆరంభంలో స్థిరంగా ఆడి మ్యాచ్‌ను చేతుల్లోకి తీసుకోవడం ఎంఐకి కలిసొచ్చింది.

**సూర్యకుమార్ యాదవ (373 పరుగులు):** 9 మ్యాచ్‌లలో 25o స్కోర్‌తో టాప్-3 బ్యాటర్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో రాబిన్ ఉతప్ప తర్వాత ఈ రికార్డు సాధించిన రెండో ఆటగాడు. మిగిలిన 5 మ్యాచ్‌లలో ఈ ఘనతను అధిగమించే అవకాశం ఉంది. రోహిత్ ఆరంభిస్తే, సూర్య ఇన్నింగ్స్‌ను ముగిస్తున్నాడు.

**హార్దిక్ పాండ్య (12 వికెట్లు):** కెప్టెన్‌గా ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టుకు వెన్నెముకగా నిలిచాడు. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీసి పరుగులను కట్టడి చేస్తున్నాడు.

**జస్ప్రీత్ బుమ్రా (5 వికెట్లు):** జట్టులోకి రాగానే బౌలింగ్ యూనిట్‌ను బలోపేతం చేశాడు. 5 మ్యాచ్‌లలో 7.90 ఎకానమీతో 5 వికెట్లు తీసి, ఇతర బౌలర్లకు స్వేచ్ఛను అందించాడు.

**బౌలింగ్ బలం**

తొలి 5 మ్యాచ్‌లలో ట్రెంట్ బౌల్ట్ (10 వికెట్లు), దీపక్ చాహర్ (8 వికెట్లు), మరియు హార్దిక్‌పై ఆధారపడిన ఎంఐ, బుమ్రా రాకతో సమతూకం సాధించింది. బౌల్ట్ పవర్‌ప్లేలో, హార్దిక్ మిడిల్ ఓవర్లలో కట్టడి చేస్తుండగా, యువ బౌలర్లు అశ్విని కుమార్ (6) మరియు విగ్నేశ్ పుతూర్ (6) సత్తా చాటారు. స్పిన్‌లో మిచెల్ శాంట్నర్ మరియు విల్ జాక్స్ మద్దతిచ్చారు. పేస్ బౌలింగ్ ఎంఐ బలంగా మారడం అభిమానులను ఉత్సాహపరిచింది.

పాయింట్ల పట్టికలో ఎదుగుదల


గుజరాత్ టైటాన్స్ మరియు దిల్లీ క్యాపిటల్స్ 8 మ్యాచ్‌లలో 12 పాయింట్లతో టాప్-2లో ఉన్నాయి. ఎంఐ 10 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, మరియు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఫామ్ కోల్పోవడంతో ఎంఐ ప్లేఆఫ్ అవకాశాలు స్పష్టమయ్యాయి.

ఆరో టైటిల్ ఆశలు

మిగిలిన 5 మ్యాచ్‌లలో రోహిత్, సూర్య, మరియు హార్దిక్ ఫామ్ కొనసాగిస్తే, బుమ్రా నేతృత్వంలో బౌలింగ్ యూనిట్ సమతూకం ప్రదర్శిస్తే, ఎంఐ టాప్-4లో స్థానం సునాయాసం. 2020లో లాగే, ఆరంభ తడబాటు నుంచి పుంజుకున్న ఎంఐ, ఆరో టైటిల్‌ను సొంతం చేసుకునే సామర్థ్యం ఉందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ పునరాగమనం ఎంఐని మళ్లీ ఛాంపియన్‌గా చూడాలనే అభిమానుల కలలను రెట్టింపు చేస్తోంది.

## అర్జున్ టెండూల్కర్‌ను మరో క్రిస్ గేల్‌గా మార్చవచ్చు

### యోగ్రాజ్ సింగ్



సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్, భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ వద్ద శిక్షణ తీసుకుంటే మరో క్రిస్ గేల్‌గా రాణిస్తాడని యువరాజ్ తండ్రి, మాజీ క్రికెటర్ యోగ్రాజ్ సింగ్ అభిప్రాయపడ్డారు. 25 ఏళ్ల అర్జున్ ప్రస్తుతం ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ జట్టులో ఫాస్ట్ బౌలర్‌గా ఉన్నాడు. 2021లో రూ.30 లక్షల కు ముంబయి జట్టు అతడిని మెగా వేలంలో కొనుగోలు చేసింది. 2022లో యోగ్రాజ్ వద్ద కొన్ని రోజులు శిక్షణ పొందిన అర్జున్‌కు బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాలని యోగ్రాజ్ సూచించారు.

యోగ్రాజ్ సింగ్ తాజాగా మాట్లాడుతూ, అర్జున్‌ను యువ రాజ్ సింగ్ వద్ద మూడు నెలలు శిక్షణకు పంపితే అతడు క్రిస్ గేల్‌లా బ్యాటర్‌గా మారతాడని పేర్కొన్నారు. "అర్జున్ బౌలింగ్‌పై తక్కువ దృష్టి పెట్టి, బ్యాటింగ్‌పై ఎక్కువగా ఫోకస్ చేయాలని నేను చెప్పాను. ఫాస్ట్ బౌలర్‌గా ఒత్తిడిలో సమర్థవంతంగా రాణించడం కష్టం. సచిన్ తన కుమారుడి భవిష్యత్తు గురించి యువరాజ్‌తో చర్చించి, అర్జున్‌ను అతడి శిక్షణలో ఉంచితే, అతను తప్పకుండా మరో క్రిస్ గేల్ అవుతాడని నేను గట్టిగా నమ్ముతున్నాను," అని యోగ్రాజ్ అన్నారు. అర్జున్ ఇటీవల దేశవాళీ క్రికెట్‌లో ఆశాజనకంగా కనిపించలేదు. విజయ్ హజారే ట్రోఫీ 2024-25లో రెండు ఇన్నింగ్స్‌లో 40 పరుగులు చేశాడు, మూడు మ్యాచ్‌లలో నాలుగు వికెట్లు పడగొట్టాడు. రంజీ ట్రోఫీలో మూడు ఇన్నింగ్స్‌లో 51 రన్స్ సాధించగా, బౌలింగ్‌లో నాలుగు మ్యాచ్‌లలో 18.18 యావరేజ్‌తో 16 వికెట్లు తీశాడు. ఐపీఎల్‌లో 2023లో ముంబయి తరపున అరంగేట్రం చేసిన అర్జున్, ఇప్పటివరకు ఐదు మ్యాచ్‌లు ఆడాడు. ఈ సీజన్‌లో అతడికి తుది జట్టులో చోటు దక్కలేదు.

## పాక్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడము: బీసీసీఐ



పహల్గాం ఉగ్రదాడి తర్వాత బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్తాన్‌తో ఇకపై ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్‌లు ఆడబోమని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టం చేశారు. 2012-13 నుంచి భారత్-పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగలేదు. చివరిసారిగా 2008లో భారత జట్టు పాకిస్తాన్‌లో పర్యటించింది. ప్రస్తుతం ఐసీసీ మరియు ఏసీసీ టోర్నమెంట్‌లలో మాత్రమే ఇరు జట్లు తలపడుతున్నాయి. 2023 వన్డే ప్రపంచకప్ కోసం పాకిస్తాన్ భారత్‌ను సందర్శించింది. అయితే, 2025 చాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్తాన్‌కు వెళ్లేందుకు భారత్ నిరాకరించింది, ఫలితంగా ఆ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరిగాయి. ఓ క్రీడా సంస్థతో మాట్లాడిన రాజీవ్ శుక్లా, పహల్గాం ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. "ప్రభుత్వ వైఖరి ప్రకారం పాకిస్తాన్‌తో ద్వైపాక్షిక సిరీస్‌లు ఆడటం లేదు. భవిష్యత్తులోనూ ఇవి జరగవు. ఐసీసీ ఈవెంట్‌లలో మాత్రమే ఆడతాము. ఐసీసీ సహకరిస్తుందని ఆశిస్తున్నాము," అని అన్నారు. బీసీసీఐ కార్యదర్శి దేవ్‌జిత్ సైకియా ఉగ్రదాడిపై విచారం వ్యక్తం చేశారు. "ఈ దారుణమైన ఉగ్రదాడిలో అమాయకులు మరణించడం బాధాకరం. ఈ పిరికి చర్యను బీసీసీఐ తీవ్రంగా ఖండిస్తుంది. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము," అని పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు ముంబయి ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో బీసీసీఐ ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించింది. మ్యాచ్ ప్రారంభానికి ముందు 60 సెకన్ల మౌనం పాటించారు. టాస్ సమయంలో ఇరు జట్ల కెప్టెన్లు సంతాపం ప్రకటించి, ఈ చర్యను ఖండించారు. ఆటగాళ్లు, అధికారులు, కామెంటేటర్లు, సిబ్బంది నల్ల బ్యాండ్‌లు ధరించారు. మ్యాచ్‌ను ఆర్భాటం లేకుండా నిర్వహించారు, చీర్‌లీడర్స్, ఫైర్‌క్రాకర్స్, సంగీతం, డీజేలను నివారించారు.

## బుమ్రా ప్రవర్తనపై నెట్టింట విమర్శలు, ట్రోలింగ్

ఐపీఎల్ 2025లో ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఇండియన్స్ (ఎంఐ) సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్)పై 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అయితే, ఎంఐ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వ్యవహరించిన తీరు సోషల్ మీడియాలో విమర్శలు, ట్రోలింగ్‌కు దారితీసింది.

13వ ఓవర్‌లో ఎస్ఆర్‌హెచ్ బ్యాటర్ అభినవ్ మనోహర్ బుమ్రా బంతిపై సిక్స్ కొట్టాడు. తర్వాతి బంతిని బుమ్రా ఫుల్‌టాస్‌గా వేయగా, అది అభినవ్ పొట్టపై తాకి, అతడు నొప్పితో కిందపడ్డాడు. అయినప్పటికీ, అభినవ్ తేరుకొని బ్యాటింగ్‌కు సిద్ధమయ్యాడు. కానీ, బుమ్రా అతడి పరిస్థితిని పట్టించుకోకుండా నేరుగా తిరిగి బౌలింగ్ మార్క్‌కు వెళ్లాడు. ఈ చర్య నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలను రాబట్టింది. సోషల్ మీడియాలో బుమ్రాపై కామెంట్ల వర్షం కురిసింది. "బుమ్రా స్పోర్ట్స్‌మన్‌షిప్ చూపలేదు. ఎవరైనా తన బంతిపై సిక్స్ కొడితే కోపం తెచ్చుకుంటాడు. గతంలో కరుణ్ నాయర్‌తో ఇలాగే వ్యవహరించాడు, ఇప్పుడు అభినవ్‌తోనూ అంతే," అని ఓ నెటిజన్ రాశాడు. "అభినవ్‌ను పరిశీలించి ఉంటే బాగుండేది. అందరు బౌలర్లు ఇలానే ఉంటారా, బుమ్రా ఒక్కడేనా?" అని మరొకరు ప్రశ్నించారు. "మనిషిగా కనీస ధర్మం పాటించకపోతే ఎలా? దెబ్బ తగిలిన ఆటగాడిని పరామర్శిస్తే ఏమవుతుంది? ఇది గొప్ప వ్యక్తిత్వం కాదు," అని ఇంకొకరు విమర్శించారు.

కొందరు మాత్రం అభినవ్ ధైర్యాన్ని ప్రశంసించారు. "బుమ్రా బంతి బలంగా తాకినా, అభినవ్ ధైర్యంగా బ్యాటింగ్‌కు సిద్ధమయ్యాడు. ధైర్యం ఉంటే అదృష్టం కూడా కలిసొస్తుంది," అని ఓ నెటిజన్ ట్వీట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో బుమ్రా 4 ఓవర్లలో 1/39 విసిరి, హెన్రిచ్ క్లాసెన్ వికెట్ తీసాడు, తద్వారా టీ20ల్లో 300 వికెట్ల మైలురాయిని అందుకున్నాడు. అలాగే, ముంబయి ఇండియన్స్‌కు లసిత్ మలింగాతో సమానంగా 170 వికెట్లతో జాయింట్ టాప్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. ఎస్ఆర్‌హెచ్‌ను 143/8కి పరిమితం చేసిన ఎంఐ, ట్రెంట్ బౌల్ట్ (4/26) మరియు దీపక్ చాహర్ (2 వికెట్లు) సహకారంతో విజయం సాధించింది. బుమ్రా గతంలో దెబ్బ తగిలిన బ్యాటర్లను పరామర్శించకపోవడం ఇదే మొదటిసారి కాదు. డిసెంబర్ 2024లో డిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో కరుణ్ నాయర్‌తో ఘర్షణ తర్వాత వివాదాస్పద వ్యవహారం చోటుచేసుకుంది. ఈ ఘటనలు బుమ్రా వ్యక్తిత్వంపై సోషల్ మీడియాలో చర్చను రేకెత్తించాయి, అతడి స్పోర్ట్స్‌మన్‌షిప్‌ను ప్రశ్నిస్తూ ట్రోలింగ్‌కు దారితీశాయి.

## పహల్గాం దాడిపై షాబాజ్ షరీఫ్‌ను నిలదీసిన డానిష్ కనేరియా



పహల్గాం ఉగ్రదాడిలో ఇద్దరు విదేశీయులతో సహా 26 మంది మరణించిన ఘటనపై పాకిస్తాన్ మాజీ లెగ్-స్పిన్నర్ డానిష్ కనేరియా తీవ్రంగా స్పందించారు. పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్‌ను నిలదీస్తూ, "దాడిలో పాకిస్తాన్ పాత్ర లేకపోతే, షాబాజ్ ఇంతవరకు ఎందుకు ఖండించలేదు? సైన్యం అకస్మాత్తుగా అప్రమత్తంగా ఎందుకు ఉంది? నీవు నిజం తెలుసుకొని కూడా ఉగ్రవాదులను పోషిస్తున్నావు. సిగ్గుపడు!" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఓ నెటిజన్, బలూచిస్తాన్‌లో భారత్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించగా, కనేరియా ఘాటుగా స్పందించారు. "బలూచ్ ప్రజల బాధలకు కారణమైన వారిని సమర్థించడం సిగ్గుచేటు. భారత్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం అవమానకరం. ఉగ్రవాదాన్ని సమర్థించే వారు సమాజ విలువలకు ప్రాతినిధ్యం వహించరు," అని పేర్కొన్నారు.

మరో ట్వీట్‌లో, పాక్-ప్రేరిత ఉగ్రవాదులు స్థానిక కశ్మీరీలను కాకుండా హిందువులను ఎందుకు లక్ష్యంగా చేస్తారని ప్రశ్నించారు. "ఉగ్రవాదం ఒకే భావజాలాన్ని అనుసరిస్తు ంది, దీని మూల్యాన్ని ప్రపంచం చెల్లించుకుంటోంది," అని హెచ్చరించారు.

కొందరు భారతీయ ముస్లింలు తన ట్వీట్‌లకు ఎందుకు బాధపడతారని కనేరియా నిలదీశారు, భారత ప్రధాని నరేంద్ర మోదీ మరియు సెనేటర్ బిల్ హాగెర్టీ ట్వీట్‌లను రీట్వీట్ చేశారు. పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారని ఓ నెటిజన్ విమర్శించగా, కనేరియా స్పష్టీకరించారు. "నేను పాక్ ప్రజలకు వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఉగ్రవాదంతో పాక్ ప్రజలు కూడా బాధపడ్డారు. వారు శాంతి కోసం నిలబడే నాయకత్వానికి అర్హులు, మౌనంగా ఉండే వారికి కాదు. నేను పాక్ జెర్సీ గర్వంగా ధరించాను, కానీ హిందువనని నన్ను పహల్గాం బాధితుల్లా లక్ష్యంగా చేశారు. నేను సత్యం, మానవత్వం కోసం నిలబడతాను," అని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ తరపున ఆడిన రెండో హిందూ క్రికెటర్ కనేరియా. 2000-2010 మధ్య 61 టెస్టుల్లో 261 వికెట్లు, 18 వన్డేల్లో 15 వికెట్లు తీశారు. హిందువన్న కారణంగా పాక్ క్రికెట్‌లో అవమానాలు ఎదుర్కొన్నారని, జట్టులో తన ఉనికి చాలా మందికి ఇష్టం లేదని మాజీ పేసర్ షోయబ్ అక్తర్ వెల్లడించారు. స్పాట్ ఫిక్సింగ్ కేసులో జీవితకాల నిషేధం ఎదుర్కొన్న కనేరియా, ప్రస్తుతం పాక్ క్రికెట్ బోర్డుతో విభేదాల నేపథ్యంలో యూకేలో నివసిస్తున్నారు.

## ఉగ్రవాదుల దాడి పిరికిపంద చర్య

- ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాలి
- ఉగ్రవాద సంస్థలపై, పాకిస్తాన్ దుశ్చర్యలపై ఎలాంటి చర్యలు తీసుకున్నా కేంద్రానికి తమ సంపూర్ణ మద్దతు
- సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర



శేరిలింగంపల్లి, ఏప్రిల్ 24( జనంసాక్షి): దేశ సరిహద్దు జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్ లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నర మేధం సృష్టించిన పాకిస్తాన్‌తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. ప్యాంట్లు విడిపించి మరీ హిందువులను గుర్తించి చంపడం అనేది ఈ దేశంలో ఉన్న హిందువులందరూ కూడా గ్రహించి ఇప్పటికైనా జాగృతం కావలసిన అవసరం ఉందని తెలియజేశారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. పాకిస్తాన్ ఉగ్రవాదుల పై చేపట్టే ఎలాంటి కఠినమైన చర్యలకైన తమ సమాజం కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. అంజయ్య నగర్ సగర సంఘం అధ్యక్షులు చెన్నయ్య సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్ రాములు సగర, కోశాధికారి దిండి రామస్వామి సగర, గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రం శెట్టి సీతారాం సగర, సగర సంఘం అంజయ్య నగర్ ప్రధాన కార్యదర్శి గడ్డపార రవీందర్ సగర, కోశాధికారి రవికుమార్ సగర, రాష్ట్ర మహిళా సంఘం కార్యనిర్వాక కార్యదర్శి చంద్రకళ సగర, అంజయ్య నగర్ మహిళా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ రాధా సగర, సంఘం సీనియర్ నాయకులు గౌని మన్యంకొండ సగర, అంజయ్య నగర్ యువజన సంఘం అధ్యక్షులు కెపి వెంకటేష్ సగర, ప్రధాన కార్యదర్శి గౌని సత్యం సగర పాల్గొన్నారు.



## భూ భారతి చట్టం రైతుల ఆత్మీయ చుట్టం

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**మొయినాబాద్ , ఏప్రిల్ 23. (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం తెలంగాన ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం భూ సమస్యల పరిష్కారానికి కీలకమైందని, రైతులు దీనిపై ఏర్పర్చుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి గురువారం తెలిపారు. మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని స్టార్ కన్వెన్షన్ లో భూ భారతి చట్టం-2025 అవగాహన సదస్సులో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎవరు భూ భారతి చట్టంపై సందేశం, రైతులకు వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ...భూ సమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం భూ భారతి చట్టం రూపొందిం చిందన్నారు. ఈ చట్టం రైతులకు అత్మీయ చుట్టం అన్నారు. పారదర్శకత జవాబుదారితనం ఈ చట్టం లక్ష్యమన్నారు. భూ సమస్యలను శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఈ చట్టాన్ని రూపొందించిందనీ అన్నారు. రైతులకు ఉచిత న్యాయ సేవలు న్యాయ సలహాలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. సాదా బై నామాలు పరిష్క రించబడతాయన్నారు. భూ భారతిలో సులభమైన మాడ్యూల్స్ మాత్రమే ఉండి సులభంగా దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉంటుందని వివరించారు. భూ భారతి చట్టంలో తహసిల్దార్ స్థాయి నుండి సీసీఎల్ స్థాయి వరకు సమస్యలను పరిష్కరించే అప్పీల్ వ్యవస్థను వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. ఈ చట్టం ద్వారా భూముల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం కల్పించబడిందని, భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం, మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. వార సత్వంగా వస్తున్న యజమానులకు పేరు మార్పులు చేయవచ్చని తెలిపారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా ముటేషన్ జరుగుతుందని అన్నారు.మనిషికి ఆధార్‌కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు చేస్తారని, దీని ద్వారా భూ ఆక్రమణలకు అవకాశం ఉండదని అన్నారు. గ్రామ స్థాయిలో సదస్సులు నిర్వహించి భూ సమస్యలు త్వరగా పరిష్కరించడానికి అవకాశం కల్పిస్తామన్నారు. భూమి హక్కుల రక్షణకు భూ భారతి చట్టం ఉపయోగకరమైందని, రైతులు దీన్ని అర్థం చేసుకొని ఉపయో గించుకోవాలని సూచించారు. తహసిల్దార్ గౌతమ్ కుమార్, ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ఆర్డీవో చంద్రకళ, మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయినుదిన్ , షాబాద్ దర్శన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

**చిన్నస్వామి స్టేడియంలో గెలవాలి: జితేశ్ శర్మ**

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజ ర్స్ బెంగళూరు (ఆర్సీబీ) 8 మ్యాచ్‌లలో 5 విజయాలతో 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో ఉంది. అయితే, హోం గ్రౌండ్ అయిన చిన్నస్వామి స్టేడి యంలో ఆడిన మూడు మ్యాచ్‌లలోనూ ఓటమి పాలవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషయంపై ఆర్సీబీ వికెట్ కీపర్-బ్యాటర్ జితేశ్ శర్మ మాట్లాడారు. "మా కెప్టెన్ రజత్ పటీదార్ విజయ రహస్యం అతడి సరళత.



## పురుగుల మందు తాగిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు

**బషీరాబాద్, ఏప్రిల్ 24 (జనం సాక్షి) :** బషీరాబాద్ మండల పరిధిలో మైల్వార్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో విభేధాలు అవమానంతో పురుగుల మందు తాగిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు వివరాల్లోకి వెళితే పార్టీ సమావేశంలో మాట్లాడనివ్వలేదని మనస్థాపంతో పురుగుల మందు తాగిన నాయకుడు,అధికార పార్టీలోని కొందరి నేతల వల్ల మనస్థాపనతో పురుగుల మందు సేవించినట్లు బాధిత కుటుంభీకులు తెలిపారు.

మండలంలో ఎమ్మెల్యే పర్యటనలో ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. మైల్వార్ గ్రామానికి చెందిన బిచ్చిరెడ్డి గతంలో బీఆర్ఎస్ పార్టీలో ఉండి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యేతో పాటు పార్టీ నేతలతో సత్సంబంధా లు కలిగి, గ్రామానికి చెందిన వ్యక్తితో పాటు మండలంలో కీలక నేతగా ఉన్న మరొకరు తన ఎదుగుదలకు అడ్డం పడుతున్నట్లు బిచ్చిరెడ్డి విమర్శించారు. ఎమ్మెల్యే సమక్షంలో మాట్లాడు తుండగా ఓ నేత అడ్డం చెబుతూ తానే మైకులో మాట్లాడడం ప్రారంభించారు.దీంతో బెచ్చిరెడ్డి మనస్థాపం చెందారు.సమావేశం తరువాత ఇంటికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు ఆరోపించారు.ఈ సంఘటన మండలంలో కలకలం రేపింది. గమ నించిన కుటుంభీకులు తాండూరులోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి నుం చి మెరుగైన వైద్యం కోసం వికారాబాద్ ఆసు పత్రికి తరలించినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

## విద్యార్థులందరికీ శుభాకాంక్షలు : వీఎన్ఆర్

### పాఠశాల విద్యాశాఖ కరీంనగర్, అల్ఫోర్స్ సంయుక్తంగా ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులు




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** పాఠశాల విద్యాశాఖ కరీంనగర్, అల్ఫోర్స్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ తరగతులో భాగంగా హాజరై స్టడీ మెటీరియల్, పుస్తకాలను పంపిణీ చేసిన నిర్వాహకులు "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి, కరీంనగర్ జిల్లా పరిపాలన అధికారి పమేల సత్పతి, ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఒలంపియాడ్ ఫౌండేషన్ కోచింగ్‌లో భాగంగా రామడుగు మండలం వెదిరలోని అల్ఫోర్స్ హైస్కూల్ ని సందర్శించి ప్రభుత్వ పాఠశాల 8వ తరగతి, 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ , పుస్తకాలను అల్ఫోర్స్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేసిన నిర్వాకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి. నరేందర్ రెడ్డి విద్యార్థులకు 21 రోజులపాటు ఉచిత భోజన వసతితో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే చక్కటి ప్రణాళికలతో కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలుపుతూ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మొదటి దశలో 350 మంది విద్యార్థులో 80 మంది విద్యార్థులు ఎంపికైనరని ఆ ఎంపికైన వారికి రెండో దశలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం వ్యాయామం, యోగా సాయంత్రం డ్యాన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. విద్యార్థులకు సేవనందించే అవకాశం కల్పించిన కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి, జిల్లా విద్యాశాఖ అధికారికి సిహెచ్ వీఎస్ జనార్ధన్ రావుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చాంద్రాయణ గుట్టలో ఐదేళ్ల బాలిక కిడ్నాప్ కేసులో ఐదుగురి అరెస్ట్

**చాంద్రాయణగుట్ట :** ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి విక్రయించిన ఐదుగురు సభ్యుల ముఠాను చాంద్రాయణ గుట్ట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి బాలికను కాపాడి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు కేసు వివరాలను గురువారం చాంద్రాయణగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆగ్నేయ మండల డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్, ఏసీపీ మనోజ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ గురునాథ్ లతో కలిసి వివరాలను వెల్లడించారు.

## ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో అంతమొందించాలి

- ఉగ్రవాదులకు మతం, కులం, మానవత్వం ఉండదు
- అమాయక భారతీయులను చంపడం హేయమైన చర్య
- పహేల్గాం ఉగ్ర దాడిని ఖండించిన ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్



**కరీంనగర్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** జమ్మూ, కాశ్మీర్లోని పహేల్గంలో, దేశ, విదేశీ పర్యాటకులపై దాడులు చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని, జమియతుల్ ఉలేమా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు, మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఒక ప్రకటనలో గురువారం అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని పహేల్గంలో జరిగిన ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదానికి కులం, మతం, మానవత్వం ఉండదన్నారు. వారిలోని ఉన్మాదమే ఉగ్రవాదానికి మూలమై అమాయకుల ప్రాణాలు తీస్తుందన్నారు. దేశంలో ఎలాంటి ఉగ్రవాదాన్నైనా కూకటి వేళ్లతో అంతమొందించాల్సిన అవసరం ఉందని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గాయపడ్డ క్షతగాత్రులందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇది యావత్తు భారత జాతిపై జరిగిన దాడిగా అభివర్ణించారు. అమాయక భారతీయులను, విదేశీ పర్యాటకులను చంపడం ఉగ్రవాదులకు అలవాటై పోయిందని, ఇలాంటి హేయమైన చర్యలను దేశ ప్రజలు ఎప్పటికీ సమర్ధించబోరని చెప్పారు.

## చిట్టచివరి గమ్యస్థానం వరకు

# మెట్రోలో సురక్షిత ప్రయాణం

- మహిళల భద్రత ప్రాధాన్యతతో రూపుదిద్దుకుంటున్న 'ట్యూటెమ్' యాప్
- మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడి




హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 24(జనంసాక్షి): హైదరాబాద్ లో ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు సురక్షితమైన రవాణా వ్యవస్థ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని హైదరాబాద్ మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ మెట్రో రైల్, హైదరాబాద్ పోలీస్ సహకారంతో బిట్స్ పిలానీ–హైదరాబాద్ క్యాంపస్, ఐఐటీ ఖరగ్ పూర్, ఐఐటీ బొంబాయి సంయుక్తంగా ఏడీబీ ఆర్థిక సహాయంతో ట్యూటెమ్ (టెక్నాలజీస్ ఫర్ అర్బన్ ట్రాన్సిట్ టు ఎన్హాన్స్ మొబిలిటీ అండ్ సేఫ్ యాక్సెసిబిలిటీ – టియుటిఈఎం) అనే ఒక కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసారు. యాప్ రూపంలో ఇది త్వరలో హైదరాబాద్ ప్రజలకు అందుబాటులోకి రాబోతుంది. ఈ సందర్భంగా బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో గురువారం జరిగిన యూజర్ వర్క్ షాప్ లో మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రోజురోజుకు జటిలమవుతున్న ట్రాఫిక్ సమస్యకు ప్రజా రవాణా వ్యవస్థ మాత్రమే పరిష్కారమని అన్నారు. మెట్రోలో ప్రయాణించే వారు ముఖ్యంగా మహిళలు తమ చిట్టచివరి గమ్యస్థానానికి భద్రంగా చేరడానికి ట్యూటెమ్ యాప్ ఎంతో ఉపయోగపడుతుందని వెల్లడించారు. తమ ఇళ్ల నుండి గమ్యస్థానాల వరకు రాకపోకలు సాగించే ప్రక్రియలో ప్రయాణపరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనేక సౌకర్యాలు ఈ కొత్త సాంకేతిక పరిజ్ఞానంలో పొందుపరిచామని ఆయన తెలిపారు. ఈ యాప్ లో డ్రైవర్ యాప్ మరియు యూజర్ యాప్ అని రెండు భాగాలు ఉంటాయని, దీనిలో ప్రయాణీకులను, ముఖ్యంగా మహిళా ప్రయాణీకులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చే అన్ని జాగ్రత్తలు పొందుపరచబడ్డాయని వివరించారు. ప్రయాణంలో సింహభాగం మెట్రో రైల్ ద్వారా జరిగితే మెట్రో రైల్ ప్రయాణానికి ముందు, తర్వాత ఇంటి వద్ద నుండి చివరి గమ్యస్థానం వరకు కాలినడకన, ద్విచక్ర వాహనంపై కానీ కారు లేదా బస్సు లేదా ఆటో ద్వారా జరిగే ప్రయాణాన్ని కూడా కవర్ చేస్తూ ఈ యాప్ రూపొందించబడిందని ఆయన చెప్పారు. ఒకవేళ దారిలో ఎక్కడైనా మహిళా ప్రయాణీకులకు అభద్రతా భావం ఏర్పడితే వారు వెంటనే పోలీస్ కంట్రోల్ సెంటర్ ని, వారి ఇంటి వారిని, బంధువులను అప్రమత్తం చేసేలా సౌకర్యం ఉందన్నారు. సామాజిక ఆర్థిక సమస్యలకు ఇంజనీరింగ్, సాంకేతికతలు పరిష్కారం చూపాలన్నది తమ అభిమతమని, అందుకు తగ్గట్టుగా కొత్త ఆవిష్కరణలకు తాము ఎప్పుడు ముందుంటామని తెలిపారు. రోజూ దాదాపు అయిదు లక్షల మందిని తమ గమ్యస్థానాలకు చేరుస్తున్న మెట్రో గడచిన ఏడేళ్లుగా నగరానికి పర్యావరణహితమైన ప్రయాణ సౌకర్యాలను అందిస్తోందని, ప్రయాణీకులు ఆఫీస్ లు, విద్యాసంస్థలు, తమ ఇళ్లకు సురక్షితంగా చేర్చేలా ఇప్పటికే వివిధ సంస్థలతో సంయుక్తంగా పలు సేవలు అందిస్తున్నామని, ఇప్పుడు 'ట్యూటెమ్' మరింత కొత్త అనుభవాన్ని అందించడానికి త్వరలో అందుబాటులోకి రాబోతోందని మెట్రో ఎండీ వెల్లడించారు. బిట్స్ పిలానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రామ్ గోపాల్ రావు మాట్లాడుతూ అర్ధరాత్రి సమయాల్లో కూడా మహిళలు సురక్షితంగా తమ గమ్యాలకు చేరడానికి ఈ 'ట్యూటెమ్' యాప్ లో పలు సౌకర్యాలు పొందుపరిచామని అన్నారు. ఇది రాబోయే రోజుల్లో హైదరాబాద్ తో పాటు దేశంలో ఇతర నగరాలకు కూడా విస్తరించేలా తమ సంస్థ సాంకేతిక నిపుణులు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఏడీబీ ప్రతినిధి కుమారి జోసెఫిన్ ఎక్వినో, బిట్స్ పిలానీ క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సౌమ్యో ముఖర్జీ, ఐఐటీ బొంబాయి కి చెందిన ప్రొఫెసర్ అవిజిత్ మాజీ, బిట్స్ పిలానీ ప్రొఫెసర్ ప్రశాంత్ సాహు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శభాష్ పోలీస్

- తెలంగాణ పోలీస్ శాఖను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ (జనంసాక్షి) : తెలంగాణ పోలీసుశాఖను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఇండియా జస్టిస్ రిపోర్ట్ – 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచిన నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డెప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పోలీసు అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి కలిసి ఇండియా జస్టిస్ రిపోర్ట్‌లోని అంశాలను వివరించారు.

## బాలిక కిడ్నాప్ కేసులో ఐదుగురి అరెస్ట్

హైదరాబాద్ (జనంసాక్షి) : ఐదేళ్ల బాలికను కిడ్నాప్ చేసి విక్రయించిన ఐదుగురు సభ్యుల ముఠాను చాంద్రాయణ గుట్ట పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి బాలికను కాపాడి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ మేరకు కేసు వివరాలను గురువారం చాంద్రాయ ణగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఆగ్నేయ మండల డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్, ఏసీపీ మనోజ్ కుమార్, ఇన్‌స్పెక్టర్ గురునాథ్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. పాతబస్తీ సలీంనగర్‌లో నివసించే సయ్యద్ జావిద్ పాషా (51), శాయిస్త పర్వీన్ (40) భార్యభర్తలు. వీరిద్దరూ కలిసి ఈ నెల 20వ తేదీన చాంద్రాయణగుట్టలో ఐదేళ్ల బాలికను ఎత్తుకెళ్లారు. ఆ తర్వాత బాలికను ఉప్పల్‌లో నివసించే పర్వీన్‌కు 1.30 లక్షలకు విక్రయించారు. అయితే బాలిక కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన చాంద్రాయణగుట్ట పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించారు. సుజాత, రాజేంద్ర ప్రసాద్ సహాయంతో పాపను కిడ్నాప్ చేసి, ఉప్పల్‌లో విక్రయించినట్లు నిందితులు వెల్లడించారు. సుజాత, రాజేంద్రప్రసాద్‌లో ముంబైలో కూడా ఇలాగే చిన్న పిల్లల విక్రయం కేసులో జైలుకెళ్లి వచ్చినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో మొత్తం ఐదుగుర్ని అరెస్టు చేశారు. బాలికను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.

## నేటి నుంచి పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలు

హైదరాబాద్ (జనంసాక్షి) : ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని ఫ్యాకల్టీల్లో పీహెచ్‌డీ ప్రవేశాలకు సంబంధించిన పరీక్షను శుక్రవారం నుంచి నిర్వహించనున్నట్లు ఓయూ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాండు రంగారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలను మూడు రోజుల పాటు మూడు సెషన్లలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షల కోసం మొత్తం 9,747 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. కంప్యూటర్ బేస్డ్‌గా నిర్వహిస్తున్న ఈ పరీక్షకు కేంద్రాలను హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు చేశామని వివరించారు. అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రానికి పరీక్ష ప్రారంభమయ్యే 90 నిమిషాల ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు తమ వెబ్‌సైట్‌లో చూసుకోవాలని స్పష్టం చేశారు.

**6వ తేదీ నుంచి బీసీఏ పరీక్షలు**


ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్లాగ్ పరీక్షలను వచ్చే నెల ఆరవ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

**ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్షా తేదీల ఖరారు**

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ (ఇంటలెక్చువల్ డిసేబిలిటీ) పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 2వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఎంఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫీజును వచ్చే నెల 2వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ. 200 అపరాధ రుసుముతో 5వ తేదీ వరకు చెల్లించవచ్చున్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# వనజీవి రామయ్య పర్యావరణ సేవలు ఆదర్శనీయం

- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



ఖమ్మం (జనంసాక్షి) : ఇటీవల మరణించిన ప్రముఖ పర్యావరణవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత, వనజీవి రామయ్య కుటుంబాన్ని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్‌తో కలిసి సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ గురువారం పరామర్శించారు. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలోని రామయ్య ఇంటికి వెళ్లిన లక్ష్మీనారాయణ తొలుత రామయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రామయ్య సతీమణి జానకమ్మకు రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందన్నారు. ఆయన జీవితం ప్రకృతి పట్ల ప్రేమ, పట్టుదల, త్యాగానికి చిరునామా అన్నారు. వనజీవి రామయ్య మహోన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అని పేర్కొన్నారు.

## కూకట్‌పల్లిలోని 9 చెరువులను అభివృద్ధి చేయాలి

- ఎమ్మెల్యే కృష్ణారావు

హైదరాబాద్ (జనంసాక్షి) : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని 9 చెరువులను అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకోవాలని, చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోనీ భూ యజమానులకు నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. గురువారం కూకట్‌పల్లిలో హైడ్రా అధికా రులతో ఎమ్మెల్యే చెరువులను పరిశీలించి అభివృద్ధిపై చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడు తూ.. హైడ్రా ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని నల్లచె రువు, సున్నం చెరువులను, హెచ్‌ఎండీఏ ఆధ్వర్యంలో కాముని చెరువును అభివృద్ధి చేసే పనులు మొదలు పెట్టారని తెలిపారు.

## మంత్రి పొంగులేటి పీఏ పేరుతో మోసం..

- హైదరాబాద్‌లో ఇద్దరు వ్యక్తులు అరెస్టు

హైదరాబాద్ (జనంసాక్షి) : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీఏ అని చెప్పుకుంటూ ఇద్దరు వ్యక్తులు మోసాలకు తెగబడ్డారు. రాష్ట్రంలోని వివిధ ఆఫీసులు, పోలీసు అధికారులకు కాల్ చేసి తమకు అనుకూలంగా పనిచేయాలని ఒత్తిడి తీసుకొచ్చారు. అయితే వీరి తీరుపై అనుమానం వచ్చి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి డీపీవో పేరాల నరేశ్‌ను అధికారులు సంప్రదించడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ క్రమంలో పేరాల నరేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను హైదరాబాద్ నాగోల్ పోలీసులు అరెస్టుచేశారు. పోలీసుల కథనం ప్రకారం.. వరంగల్ జిల్లా చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన మాచ సురేశ్ (30) హైదరాబాద్‌లోని నాగోల్ వెంకటరెడ్డి నగర్ కాలనీలో నివాసం ఉంటూ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా 9030931213 మొబైల్ నంబర్ నుంచి పలువురు అధికారులకు కాల్ చేసి తనను తాను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీఏనని పరిచయం చేసుకున్నాడు. తనకు కొన్ని పనులు చేసి పెట్టాలని కోరాడు. గత నెల 29న చౌటుప్పల్ సీఐకి ఫోన్ చేసి అనుమానాస్పదంగా మృతి చెందిన ఓ మహిళ పోస్టుమార్టం రిపోర్టు కావాలని కోరారు. నార్సింగి సీఐకి ఫోన్ చేసి సివిల్ కేసులో తమ వారికి అనుకూలంగా పనిచేయాలని అడిగాడు. సికింద్రాబాద్ రీజియన్ జేబీఎస్ పర్సనల్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి ఓ డ్రైవర్ ట్రాన్స్‌ఫర్ విషయాన్ని డీల్ చేశాడు. అలాగే ఘట్‌కేసర్ ఎక్సైజ్ సీఐకి ఫోన్ చేసి గంజాయి కేసులో పట్టుబడిన వాహనాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాలేజీ సీటు విషయంలో జాహ్నవి డిగ్రీ కాలేజీ యాజమాన్యానికి, యూనియన్ బ్యాంక్ మేనేజర్‌కు ఫోన్‌చేసి 10 లక్షల పర్సనల్ లోన్ మంజూరు చేయాలన్నాడు. అయితే సురేశ్ ప్రవర్తనపై అనుమానం వచ్చిన సంబంధిత అధికారులు అతని వివరాలు సేకరించగా అసలు బాగోతం బయటపడింది. సురేశ్ అని ఎవరూ పొంగులేటి దగ్గర పీఏగా పనిచేయడం లేదని తేలింది. భూపాలపల్లి జిల్లా చిట్యాలకు చెందిన బుస వెంకట్ రెడ్డి (30) హైదరాబాద్ నాగోల్‌లోని మమతా నగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. అతను కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీఏనని చెప్పి పలు మోసాలకు పాల్పడ్డాడు. గోపాలపురం ఎస్సై, గోపాలపురం ట్రాఫిక్ సీఐ, భూపాలపల్లి సీఐ, ఉప్పల్ సీఐ, టపాచపుత్ర సీఐ, నాచారం సీఐ, పెద్దకొత్తపల్లి సీఐ, నాగోల్ సీఐ, ఘట్కేసర్ సీఐ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పీఏకి ఫోన్ చేసి పలు విషయాల్లో తమకు అనుకూలంగా వ్యవహరించాలని కోరాడు. అయితే బుస వెంకటరెడ్డిపై అనుమానం కలిగిన సంబంధిత అధికారులు.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దగ్గర డీపీఓ (డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్)గా పనిచేస్తున్న పేరాల నరేశ్‌కు సమాచారం అందించారు. ఈ క్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పీఏలుగా చెప్పుకుంటూ మోసం చేస్తున్న మాచ సురేశ్, బుస వెంకట్ రెడ్డిపై నాగోలు పోలీసులకు డీపీవో పేరాల నరేశ్ ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.








## 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు జరపాలి

- లేదంటే యుద్ధమే.. ఆర్.కృష్ణయ్య వార్నింగ్



హైదరాబాద్ (జనంసాక్షి) : బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్‌చేశారు. లేకపోతే యుద్ధం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజీలను బలిచేస్తుందని ఆరోపించారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల కోసమే 12 నెలల క్రితం జరగాల్సిన ఎన్నికలు వాయిదా పడుతూ వచ్చాయని తెలిపారు. అలాంటిది బీసీ రిజర్వేషన్ల అంశం పూర్తిగా పరిష్కారం కాకముందే, తొందరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రి సీతక్క ప్రకటించడం దారుణమని అన్నారు. బీసీలను మరోసారి మోసం చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని మండిపడ్డారు. రిజర్వేషన్లను పెంచకుండానే ఎన్నికలకు వెళ్తే రాష్ట్రంలో యుద్ధం తప్పదని హెచ్చరించారు. దీనిపై వెయ్యి మందితో కలిసి ఆమరణ నిరాహార దీక్ష చేపడతానని అన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలను గ్రామాల్లో తిరగనివ్వమని అన్నారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చట్టం చేసి, ఇంతవరకు జీవో ఎందుకు జారీ చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసెంబ్లీలో చట్టం చేశాక కేంద్రానికి పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయే తప్ప ఇంతవరకు దానిపై అతీగతి లేదని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉందని అన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసిన సీఎం రేవంత్ రెడ్డి, దాన్ని కేంద్రంపై నెట్టివేయడం బీసీలను దగా చేయడం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా మీనమేషాలు లెక్కించడం మానుకొని బీసీలకు రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై బీసీల తిరుగుబాటు తప్పదని వార్నింగ్ ఇచ్చారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370